ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం 06.03.2025 | సంపుటి : 11 సంచిక : 234 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



## భూమి పైకి రాకపై స్పష్టత లేదు

### సునీతా విలియమ్స్

న్యూయార్క్(జనంసాక్షి):మూడోసారి రోదసిలోకి వెళ్లిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ దాదాపు తొమ్మిది నెలలుగా అంతరిక్ష కేంద్రంలోనే చిక్కుకుపోయారు. ఆమెతో పాటు వెళ్లిన బచ్ విల్మోర్ కూడా అక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. అలాగే వారిని

మిగతా 2లో..

జై సౌత్ ఇండియా..

## డీలిమిటేషన్‌పై ఏకమైన తమిళపార్టీలు



- ఇది తమిళ రాజకీయాలపై ప్రత్యక్ష దాడే
- ఈ చర్య దక్షిణాది రాష్ట్రాల గొంతును నొక్కేస్తుంది: ముఖ్యమంత్రి స్టాలిన్
- ఇండియాను 'హిందీయా'గా మార్చే ప్రయత్నం జరుగుతోంది
- కేంద్రంపై కమల్ హాసన్ విమర్శలు
- నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాదికి అన్యాయం: విజయ్

చెన్నై(జనంసాక్షి): డీలిమిటేషన్, త్రిభాషా విధానంపై తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే, కేంద్రంలోని భాజపా మధ్య తీవ్ర వివాదం నడుస్తోంది. దీనిపై తాజాగా మక్కల్ నీది మయ్యం పార్టీ అధినేత, ప్రముఖ నటుడు కమల్ హాసన్ స్పందించారు. ఇండియాను 'హిందీయా'గా మార్చే ప్రయత్నం జరుగుతోందని కేంద్రంపై విమర్శలు చేశారు."అన్ని రాష్ట్రాలు హిందీలో మాట్లాడేలా చేసి, ఎన్నికల్లో మెజార్టీ సాధించాలని కేంద్రం ప్రయత్నిస్తోంది. మనం ఇండియా గురించి ఆలోచిస్తుంటే.. వారు మాత్రం హిందీయా కలలుకంటున్నారు" అని కమల్ హాసన్ వ్యాఖ్యలు చేశారు. డీలిమిటేషన్, భాష అంశాలపై బుధవారం తమిళపార్టీలు సమావేశమయ్యాయి. అలాగే ఆ పార్టీలు ఆమోదించిన తీర్మానాన్ని కేంద్రానికి పంపాయి. 1971 జనాభా లెక్కల ఆధారంగానే విభజన ప్రక్రియ చేపట్టాలని ప్రధాని మోదీని స్టాలిన్ అభ్యర్థించా రు. ఆ సమావేశంలోనే కమల్ హాసన్ మాట్లాడారు. అలాగే 2019లో ప్రస్తుత తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకేస్టాలిన్ వాడిన హిందీయా పదాన్ని ప్రస్తావించారు. అంతర్జాతీయంగా భారత్ అంటే గుర్తొచ్చే భాష హిందీనే అని ఆ ఏడాది హిందీ దివస్ రోజున అమిత్ షా పోస్టు పెట్టారు.

మిగతా 2లో..

# మళ్లీ ఢిల్లీకి సీఎం రేవంత్

- తాజా రాజకీయ పరిస్థితులపై అధిష్టానానికి వివరణ
- రెండు రోజులపాటు అక్కడే మకాం..
- ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపైనా చర్చించే అవకాశం

హైదరాబాద్(జనంసాక్షి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం మరోసారి ఢిల్లీ వెళ్లనున్నారు. ప్రధానంగా ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై కొనసాగుతున్న కసరత్తులో భాగంగా తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతున్న సీఎం రేవంత్ రెడ్డి రెండు రోజులు పాటు అక్కడే ఉండే అవకాశం ఉందని పీసీసీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే రేవంత్ రెడ్డి వద్ద సమావేశమైన కోర్ కమిటీ అభ్యర్థుల ఎంపిక కోసం అనుసరించాల్సిన విధి విధానాలపై దాదాపు గంట పాటు చర్చ కొనసాగింది. మరొకసారి సమావేశమై విధివిధానాలతో పాటు ఎమ్మెల్సీ పదవులను ఆశిస్తున్న నాయకుల జాబితాపై కూడా పరిశీలించనున్నారు. విధి విధానాలకు లోబడి ఉన్న ఆశావహుల

మిగతా 2లో..



ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల

## ఎంపికపై ముమ్మర కసరత్తు

విధివిధానాలపై సీఎం రేవంత్‌తో కోర్ కమిటీ భేటీ

మరోసారి సమావేశం కావాలని పీసీసీ నిర్ణయం

హైదరాబాద్(జనంసాక్షి):ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కోర్ కమిటీ భేటీ అయింది. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగిన ఈ సమావేశంలో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పాల్గొన్నారు. గంటకుపైగా కొనసాగిన ఈ సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థుల

మిగతా 2లో..



## గ్రూప్ -1 పోస్టులపై తప్పుడు ప్రచారం

### పోలీసులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఫిర్యాదు


హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో గ్రూప్- 1 ఉద్యోగాలపై తప్పుడు వార్తలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఖండించింది. సోషల్ మీడియాలో జరుగుతోన్న అసత్య ప్రచారంపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. అతి త్వరలోనే గ్రూప్-1 ఫలితాలు వెల్లడి స్తామని తెలిపింది. మార్కుల జాబితాను వెబ్‌సైట్‌లో పెడతామని.. అభ్యర్థుల లాగిన్‌లో పేపర్ల వారీగా మార్కులు ఉంచుతామని పేర్కొంది. గ్రూప్ -1 నియా మక ప్రక్రియ పారదర్శకంగానే జరుగుతోందని తెలిపిం ది. ఎలాంటి తప్పులు జరగకుండా చర్యలు తీసుకున్నా మనీ.. అభ్యర్థులు తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని విజ్ఞప్తి చేసింది.

## అమెరికాలో కాల్పులు

### తెలంగాణ విద్యార్థి ప్రవీణ్ మృతి

రంగారెడ్డి(జనంసాక్షి):ఉన్నత చదువుల కోసం అగ్ర రాజ్యం అమెరికా వెళ్లిన మరో తెలుగు విద్యార్థి బలయ్యాడు. దుండగుడు జరిపిన కాల్పుల్లో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల కేంద్రానికి చెందిన గంప రాఘవులు-రమాదేవి దంపతులకు కొడుకు ప్రవీణ్(27), కుమార్తె ఉన్నారు. కుమారుడు ప్రవీణ్ కొంత కాలం కిందట ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు. అక్కడ విస్కాన్సిన్ మిల్వాంకిలో నివాసం ఉంటున్నాడు. అక్కడే

మిగతా 2లో..



### హసీనా అప్పగింతపై

## భారత్‌ను సంప్రదించాం



### కానీ వారి నుంచి స్పందన రాలేదు: యూనస్

ఢాకా(జనంసాక్షి):మాజీ ప్రధాని షేక్ హసీనా అప్పగింతపై భారత్‌ను అధికారికంగా సంప్రదించినట్లు బంగ్లాదేశ్ తాత్కాలిక సారథి మహమ్మద్ యూనస్ వెల్లడించారు.కానీ, భారత్ నుంచి ఇప్పటివరకు

మిగతా 2లో..

ఏప్రిల్ 2 నుంచి భారత్‌పై పన్నుల బాదుడుకు

# అమెరికా సిద్ధం

- కాంగ్రెస్ సంయుక్త సమావేశంలో అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన
- వాళ్లు ఎంత విధిస్తే మేమూ అంతేస్థాయిలో వసూలు చేస్తాం
- దీంతో అమెరికా మరింత సంపన్నంగా మారుతుందని వెల్లడి



వాషింగ్టన్(జనంసాక్షి): అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి కాంగ్రెస్ సంయుక్త సెషన్‌లో ప్రసంగించారు డొనాల్డ్ ట్రంప్. ఈ సందర్భంగా పదవి చేపట్టిన ఆరు వారాల్లో తాను చేసిన పనులు, సాధించిన విజయాలను గురించి ఆయన చెప్పారు. నాలుగేళ్లు, ఎనిమిదేళ్లలో సాధించిన దాని కంటే ఎక్కువగా తాను ఈ 43 రోజుల్లోనే సాధించినట్లు తెలిపారు. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని అన్నారు. ఈ సందర్భంగా పలు దేశాలపై విధిస్తున్న సుంకాల అంశాన్నీ ట్రంప్ ప్రస్తావించారు. భారత్, చైనా సహా పలు దేశాలపై ఏప్రిల్ 2 నుంచి ప్రతీకార సుంకాలు అమలు చేస్తామని వెల్లడించారు. "కొన్ని దేశాలు దశాబ్దాల


మిగతా 2లో..

**జెలెన్‌స్కీ నుంచి ముఖ్యమైన సందేశం అందింది: ట్రంప్**

2లో

**కెనడా ఆర్థిక వ్యవస్థను కూల్చడమే ట్రంప్ లక్ష్యం: ట్రూడో**

## అమెరికాతో సమరానికి సై



### అమెరికాపై ఏ రకమైన యుద్ధానికైనా చివరివరకు పోరాడడానికి మేము సిద్ధంగా ఉన్నాం

### ట్రంప్ సుంకాలపై ధీటుగా స్పందించిన చైనా

బీజింగ్(జనంసాక్షి): చైనా దిగుమతులపై 20 శాతం సుంకాలు విధిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న చర్యలపై చైనా స్పందించింది.అమెరికా మొదలుపెట్టిన వాణిజ్య యుద్ధంలో చివరివరకు పోరాడటానికి తాము సిద్ధమేనని చైనా పేర్కొంది. "అగ్రరాజ్యం మాతో యుద్ధం చేయడానికి నిశ్చయించుకుంటే.. అది సుంకాల యుద్ధమైనా, వాణిజ్య యుద్ధమైనా మరే రకమైన యుద్ధమైనా చివరివరకు పోరా డడానికి మేము సిద్ధంగా ఉన్నాము" అని అమెరికాలోని చైనా రాయబార కార్యాలయం ప్రకటించింది. తమపై విధిస్తున్న టారిఫ్‌లకు ప్రతిగా అమెరికా ఉత్పత్తులపై తాము 10-15 శాతం సుంకాలు విధిస్తామని తెలిపింది. ఫెంటనిల్ డ్రగ్స్ అక్రమరవాణాను అడ్డుకోవడంలో బీజింగ్ విఫలమవడం వల్లే టారిఫ్‌లను రెట్టింపు చేస్తున్నట్లు ట్రంప్ పేర్కొంటున్నప్పటికీ ఫెంటనిల్ సంక్షోభం దాని సొంత పనే అని డ్రాగన్ ఆరోపించింది. "ఈ మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకోవడానికి మేము చేస్తున్న ప్రయత్నాలను గుర్తించకుండా యూఎస్ తిరిగి మమ్మల్నే నిందిస్తోంది. సుంకాల పేరుతో ఒత్తిడి చేసి.. బ్లాక్‌మెయిల్ చేయడానికి ప్రయత్నిస్తోంది.

మిగతా 2లో..

## ఆంధ్రా జలదోపిడీ

- పంటలు ఎండుతున్నయ్..పట్టించుకోండి
- బీఆర్ఎస్‌పై కక్షను రైతులను మీద చూపించొద్దు
- మేం చేసిన మంచి పనులు కప్పిపుచ్చే ప్రయత్నం
- కృష్ణా జలాలను కాపాడుకోలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం
- కాళేశ్వరం తెలంగాణకు వరప్రదయిని : హరీశ్‌రావు

సిద్దిపేట(జనంసాక్షి): బీఆర్ఎస్ చేసిన మంచిపనులను కాంగ్రెస్ పార్టీ కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తుందని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీమంత్రి హరీశ్‌రావు అన్నారు. గతంలో కేసీఆర్ చేసిన అభివృద్ధిని కూడా చెరపేసే ప్రయత్నాలు సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్నారని దుయ్యబట్టారు. చిన్న కోడూరు మండలం, చంద్లపూర్‌లోని రంగనాయక సాగర్ ప్రాజెక్ట్‌ను హరీష్ రావు బుధవారం సందర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సిద్దిపేట నియోజక వర్గంలో 50వేల ఎకరాల్లో పంట సాగు అవుతుందని, తన కోరిక మేరకు ఒక్క టీఎంసీ నీటిని ఉత్తమ్ కుమార్ రెడ్డి విడుదల చేశారన్నారు. గత ప్రభుత్వం (బీఆర్ఎస్) చేసిన మంచి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం తుడిచి పెట్టాలని చూస్తోందని, ఎస్ఆర్ఎస్పీ నీరు

మిగతా 2లో..





### కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి

## అంజిరెడ్డి విజయం

కరీంనగర్-నిజామాబాద్-మెదక్-ఆదిలాబాద్ జిల్లాల పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజ పా అభ్యర్థి అంజిరెడ్డి గెలు పొం దారు. దాదాపు మూడు రోజు లుగా జరిగిన ఓట్ల లెక్కింపులో భాజపా, కాంగ్రెస్ అభ్యర్థుల మధ్య నువ్వా నేనా అన్నట్లుగా సాగిన పోరులో చివరకు ఆయ నే పైచేయి సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి 73, 644 ఓట్లు, బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ 63,404 ఓట్లు సాధించారు.

## నిలకడగా గాయని కల్పన ఆరోగ్యం

**నేను ఆత్మహత్యాయత్నం చేసుకోలేదు**

**అధికమొత్తంలో నిద్రమాత్రలు తీసుకోవడం వల్లే ఇలా జరిగింది**

**పోలీసులకు వాంఙ్మూలం ఇచ్చిన గాయని కల్పన**

హైదరాబాద్(జనంసాక్షి): ప్రముఖ నేపథ్య గాయని కల్పన ఆరోగ్యం నిలకడగా ఉందని కూకట్‌పల్లి హోలిస్టిక్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆమె ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. గాయని కల్పన నిద్రమాత్రలు మింగిందని, ఊపిరితిత్తుల్లో నీరు చేరడంతో వెంటిలేటర్‌పై చికిత్స

మిగతా 2లో..

## కొందరు నేతలు బీజేపీ, బీఆర్ఎస్ గొంతుకై మాట్లాడుతున్నారు

### కార్యకర్తల శ్రమతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

### ఏఐసీసీ అధినేతతో పోల్చుకునే స్థాయి మల్లన్నకు లేదు

### సమయం ఇచ్చినా స్పందించలేదు : మంత్రి సీతక్క

హైదరాబాద్(జనంసాక్షి):ఏఐసీసీ అదినేత రాహుల్‌గాంధీతో తీన్మార్ మల్లన్న పోల్చుకునే స్థాయి అతనికి లేదని మంత్రి సీతక్క అన్నారు. మల్లన్న వ్యాఖ్యలపై ఆమె బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యకర్తల శ్రమతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. కొందరు నేతలు బీజేపీ, బీఆర్ఎస్ గొంతుకలై మాట్లాడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ చేయలేనిది తాము చేశామని.. అభినందించాల్సింది పోయి విమర్శలు చేస్తారా అని ప్రశ్నించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీతో పొల్చుకునే స్థాయి మల్లన్నది కాదని చెప్పారు. కులగణనపై అభ్యంతరాలు ఉంటే శాసనసమండలిలో మాట్లాడాలని అన్నారు. కులగణనకు 50 రోజుల సమయం ఇచ్చామని.. అది సరిపోదా అని మంత్రి సీతక్క



నిలదీశారు. కాగా.. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో మంత్రి సీతక్క, షబ్బీర్ అలీ, జానారెడ్డి, జీవన్ రెడ్డి, వీహెచ్ తదితరులు విడివిడిగా గాంధీభవన్‌లో సమావేశమయ్యారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలపై తమ అభిప్రాయాలను

మిగతా 2లో..

## కార్పోరేట్ కాలేజీలకు దీటుగా జూనియర్ కాలేజీలు

### టన్నెల్ ప్రమాదం దురదృష్టకరం: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నల్లగొండ(జనంసాక్షి): నల్లగొండ వరప్రదాయిని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలడం చాలా దురదృష్ట కరమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్ పూర్తి అయితే నల్గొండ నియోజకవర్గం పూర్తిగా సస్యశ్యామలమవుతుందన్నారు. టన్నెల్ వద్ద సహాయక పనులు చురుకుగా సాగుతున్నాయని, బిఆర్ఎస్ అర్థం లేని విమర్శలను పట్టించుకోబోమని అన్నారు. కార్పొరేట్ కాలేజీలకు ధీటుగా రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కనగల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని మంత్రి కోమటిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేంద్ర యూనివర్సిటీ సౌజన్యంతో గ్లూకోమా టెస్టింగ్ మిషన్లను నూతనంగా ఏర్పాటు చేసిన

మిగతా 2లో..



## ఎమ్మెల్యే వేముల వీరేశంకు సైబర్ నేరగాళ్ల బెదిరింపులు

### వెంటనే అప్రమత్తపై పోలీసులకు ఫిర్యాదు



నకిరేకల్(జనంసాక్షి): ఎమ్మెల్యే వేముల వీరేశం సైబర్ మోసం నుంచి త్రుటిలో బయటపడ్డారు. ఇటీవల సైబర్ నేరగాళ్లు ఆయనకు నగ్న వీడి యో కాల్ చేశారు. దాన్ని నిందితులు స్క్రీన్ రికార్డింగ్ చేశారు.అనంతరం ఆ వీడియోను తాజాగా ఎమ్మెల్యే నంబర్‌కు పంపించి బెదిరింపులకు దిగారు. డబ్బులు ఇవ్వకుంటే వీడియోను సోషల్‌మీడియాలో పోస్టు చేస్తామంటూ బెదిరించారు. సైబర్ మోసగాళ్ల పన్నాగాన్ని పసిగట్టిన ఎమ్మెల్యే వీరేశం వెంటనే నకిరేకల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మిగతా 2లో..

## 15 నెలలు.. రూ.1.65 లక్షల కోట్ల అప్పు

### ప్రభుత్వంపై కేటీఆర్ మండిపాటు



హైదరాబాద్(జనంసాక్షి):నాడు బీఆర్ఎస్ చేసిన అప్పులపై ప్రశ్నించిన కాంగ్రెస్ పార్టీ.. నేడు 15 నెలలకాలంలోనే రూ. 1.65 లక్షల కోట్లు అప్పులు చేశారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. నాడు అప్పు చేసి 70 లక్షల అన్నదాతలకు అండగా నిలిచి

మిగతా 2లో..

## భూమి పైకి రాకపై స్పష్టత లేదు

భూమిపైకి తీసుకువచ్చేందుకు బైడెన్ ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయలేదని.. దాంతో వ్యోమగాములు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని గతంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. వీటన్నింటిపైనా ఈ వ్యోమగాములు స్పందించారు."మేము భూమిమీదకు తిరిగి వచ్చే విషయంలో నెలకొన్న అనిశ్చితి చాలా కష్టమైన అంశం" అని అంతరిక్ష కేంద్రం నుంచి సునీత మీడియాతో మాట్లాడారు. సుదీర్ఘంగా తాము అంతరిక్షంలో ఉండిపోవడం వల్ల వ్యక్తమవుతోన్న ఆందోళనలను తోసిపుచ్చినప్పటికీ.. భూమిపై ఉన్న ప్రజలపై ఈ ప్రభావం ఉంటుందని విలియమ్స్, విల్మోర్ అంగీకరించారు.

## కొందరు నేతలు బీజేపీ, బీఆర్ఎస్ గొంతుకై మాట్లాడుతున్నారు

చెప్పాలని పీఏసీ సభ్యులను మీనాక్షి నటరాజన్ కోరారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై ఏఐసీసీ కార్యదర్శి వంశీ చంద్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్లన్న వ్యాఖ్యలను ఖండించారు. తన ఓటమికి సీఎం రేవంత్ రెడ్డి కారణం అంటూ మల్లన్న చేసిన వ్యాఖ్యలు కేవలం తన ఉనికి కోసమే అని చెప్పారు. తాను మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా పోటీ చేయాలన్నది అధిష్ఠానం నిర్ణయమని తెలిపారు. తన గెలుపు కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎంతో శ్రమించారని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాల్లో భాగంగానే మహబూబ్ నగర్‌లో బీజేపీ గెలిచిందని అన్నారు. ఎమ్మెల్సీ కవిత జైల్లో ఉండటంతో ఆమెను బయటకు తీసుకు రావడం కోసం బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి అమ్ముడుపోయిందని ఆరోపించారు. గతంలో కేసీఆర్ లాంటి నేతలు ఎంపీగా పని చేసిన మహబూబ్‌నగర్ సిట్టింగ్ సీట్లో బీఆర్ఎస్ డిపాజిట్ కోల్పోయి బీజేపీకి మద్దతు ఇచ్చిందని అన్నారు. ముఖ్యమంత్రి నుంచి గ్రామ స్థాయి కార్యకర్త వరకు ప్రతి ఒక్కరూ తన గెలుపు కోసం సమష్టిగా కృషి చేశారని వంశీ చంద్ రెడ్డి పేర్కొన్నారు. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై జానారెడ్డి స్పందించారు. కులగణన అంశంలో తన పాత్ర లేదని చెప్పారు. మల్లన్న గాలి మాటలు మాట్లాడితే కుదరదని హెచ్చరించారు. తప్పు చేసిన వాడిని క్షమించే గుణం తనదని అన్నారు. తనను ఎవరూ తిట్టిన తాను పట్టించుకోనని చెప్పారు. తీన్మార్ మల్లన్న సమావేశంతో తనకు ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. ప్రత్యేక్ష రాజకీయాలకు తాను దూరం. సలహాలు అడిగితే ఇస్తానని తెలిపారు. పరిపాలన చేసే వారు సైతం ఆడిగితేనే సలహాలు, సూచనలు ఇస్తానని అన్నారు. తమ నాయకులు తనను విమర్శిస్తే ఖండిస్తాలేరన్నారు. అలాగని సమర్థించడం లేదని చెప్పారు. ఎందుకో వారినే అడిగి తెలుసుకోవాలని జానారెడ్డి అన్నారు. తీన్మార్ మల్లన్న అంశం తనకు సంబంధం లేదని మాజీ ఎంపీ వీ. హనుమంతురావు అన్నారు. పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలని మీనాక్షి నటరాజన్‌కు చెప్పానని అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో వీహెచ్ మీడియాతో మాట్లాడారు. మీనాక్షి నటరాజన్ తనను ఏమి అడగలేదని చెప్పారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని మీనాక్షి నటరాజన్‌కు చెప్పానని హనుమంతురావు అన్నారు.

## నిలకడగా గాయని కల్పన ఆరోగ్యం

అందిస్తున్నామన్నారు. ఆమెకు ఇన్ఫెక్షన్ ఉండటం వల్ల ఆక్సిజన్ అందిస్తున్నామని, ప్రస్తుతం సింగర్ కల్పన ఆరోగ్యం నిలకడగా ఉందని డాక్టర్ చైతన్య తెలిపారు.

**నేను ఆత్మహత్య చేసుకోలేదు:కల్పన**

తాను ఆత్మహత్యాయత్నానికి పాల్పడలేదని, తన కుమార్తె విషయంలో చోటుచేసుకున్న మనస్పర్థల వల్ల నిద్ర పట్టక అధిక మొత్తంలో నిద్ర మాత్రలు వేసుకోవడం వల్ల అపస్మారక స్థితిలోకి వెళ్లినట్టు గాయని కల్పన తెలిపారు. ఈ విషయానికి సంబంధించి కేపీహెచ్‌బీ పోలీసులు ప్రెస్‌నోట్ విడుదల చేశారు. 'కల్పన గత 5 సంవత్సరాల నుంచి భర్తతో కలిసి హైదరాబాద్‌లోని విల్లాలో నివాసం ఉంటున్నారు. వారి కుమార్తె దయ ప్రసాద్‌కి, కల్పనకు మధ్య చదువు విషయంలో ఇటీవల మనస్పర్థలు వచ్చాయి. అనంతరం ఆమె హైదరాబాద్‌కు చేరుకున్నారు. అదే సమయంలో కల్పన భర్త ప్రసాద్.. ఆమెకు పలుమార్లు ఫోన్ చేయగా స్పందన లేదు. దీంతో, ప్రసాద్ కాలనీ వెల్ఫేర్ సభ్యులకు ఫోన్ చేసి చెప్పగా, వారు ఆఎంఒ 100కి ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. కేపీహెచ్‌బీ పోలీసులు, కాలనీ వెల్ఫేర్ మెంబర్స్ ఇంటి తలుపులు తెరిచేందుకు ప్రయత్నించారు. ఫలితం లేకపోవడంతో వెనుక వైపు ఉన్న కిచెన్ డోర్ నుంచి లోపలికి ప్రవేశించి, బెడ్ రూమ్‌లో అపస్మారక స్థితిలో ఉన్న కల్పనను సమీపంలోని ఆస్పత్రికి తరలించాం ' అని పోలీసులు వెల్లడించారు. తాను ఆత్మహత్యాయత్నం చేయలేదని, ఈ ఘటనలో ఎవరి ప్రమేయం లేదని కల్పన చెప్పినట్టు పోలీసులు పేర్కొన్నారు. తనకు, తన కుమార్తెకు జరిగిన విషయంలో నిద్ర పట్టక అధిక మొత్తంలో నిద్ర మాత్రలు వేసుకోవడం వల్ల ఇలా జరిగిందని ఆమె వెల్లడించినట్టు తెలిపారు.

## జెలెన్‌స్కీ నుంచి ముఖ్యమైన సందేశం అందింది: ట్రంప్

న్యూయార్క్(జనంసాక్షి):ఉక్రెయిన్‌కు సైనిక సహాయాన్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన తర్వాత ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ నుంచి తనకు ముఖ్యమైన సందేశం వచ్చిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు.అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన తొలిసారి కాంగ్రెస్ సంయుక్త సెషన్‌లో ప్రసంగిస్తూ ఈ విషయాన్ని ప్రస్తావించారు. ఉక్రెయిన్ శాశ్వత శాంతిని కోరుకుంటోందని, అందుకోసం రష్యాతో జరుగుతున్న యుద్ధాన్ని నివారించడానికి చర్చలకు సిద్ధంగా ఉందని జెలెన్‌స్కీ తెలిపారన్నారు. ఉక్రెయిన్లు కంటే ఎవరూ శాంతిని ఎక్కువగా కోరుకోరని ఆయన అన్నారన్నారు."దేశంలో శాశ్వత శాంతిని నెలకొల్పడానికి యూఎస్ అధ్యక్షుడు ట్రంప్ బలమైన నాయకత్వంలో పనిచేయడానికి నేను, నా బృందం సిద్ధంగా ఉన్నాము. ఉక్రెయిన్ తన సార్వభౌమత్వాన్ని, స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడానికి అమెరికా చేసిన సహాయాన్ని ఎంతో విలువైనదిగా భావిస్తున్నాం. భద్రతా హామీలకు బదులుగా ఖనిజాల ఒప్పందంపై సంతకం చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాము" అని జెలెన్‌స్కీ తన సందేశంలో పేర్కొన్నారని ట్రంప్ తెలిపారు.

## కెనడా ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చడమే ట్రంప్ లక్ష్యం: ట్రూడో

ఒట్టావా(జనంసాక్షి):అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కెనడా, మెక్సికో దేశాలపై విధించిన సుంకాలు మంగళవారం నుంచి అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే.దీనిపై కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో తీవ్రంగా స్పందించారు. కెనడా ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చేందుకు ఇలాంటి చర్యలు తీసుకున్నారని ట్రంప్‌పై విమర్శలు చేశారు. 'కెనడాపై అమెరికా వాణిజ్య యుద్ధాన్ని ప్రారంభించింది. వారి సన్నిహిత భాగస్వాములతో సానుకూలంగా వ్యవహరించేందుకే ట్రంప్ ఈ చర్యలు తీసుకున్నారు. కెనడా ఆర్థికవ్యవస్థ పతనాన్ని ట్రంప్ చూడాలనుకుంటున్నారు. ఎందుకంటే అమెరికాలో కెనడాను 51వ రాష్ట్రంగా చేర్చుకోవాలని కుట్రలో భాగంగానే ఇది వచ్చింది. కానీ, అది ఎప్పటికీ జరగదు. నేను ట్రంప్‌తో నేరుగా మాట్లాడాలనుకుంటున్నాను. ఆయన తెలివైన వ్యక్తి అయినప్పటికీ.. ఇది చాలా మూర్ఖమైన చర్య. ఫెంటనిల్ డ్రగ్‌పై ఆయన చేసే వాదనలు అబద్ధం. ఆయన నిర్ణయం ఇరుదేశాల ప్రజలను బాధపెడుతోంది' అని ట్రూడో పేర్కొన్నారు. అంతకు ముందు ట్రూడోను 'కెనడా గవర్నర్' అంటూ ట్రంప్ వ్యంగ్యంగా పేర్కొన్నారు. 'దయచేసి కెనడా గవర్నర్ ట్రూడోకు వివరించండి. ఆయన అమెరికాపై ప్రతీకార సుంకాన్ని విధిస్తే.. అదేస్థాయిలో మేము విధించే సుంకాలు పెరుగుతాయి' అని ట్రంప్ ట్రూత్ సోషల్‌లో రాసుకొచ్చారు. అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం కెనడా, మెక్సికో (ఓవలీతిఇనీ)లపై 25 శాతం సుంకం విధించే ఆర్డర్లపై డొనాల్డ్ ట్రంప్ సంతకం చేశారు. అంతేకాకుండా వలసలు, డ్రగ్స్ అక్రమ రవాణాను సరిహద్దుల్లోనే కట్టడి చేయడంలో విఫలమైతే అమెరికాలో 51వ రాష్ట్రంగా కెనడా చేరాలని ట్రూడోకు చురకలు అంటించారు.

# మళ్లీ ఢిల్లీకి సీఎం రేవంత్

జాబితాను సిద్ధం చేయనున్నారు. ఆ తర్వాత ఆయా నాయకులు పార్టీ చేసిన సేవలు ఎంత కాలం నుంచి పార్టీలో ఉన్నారు. తదితర అంశాలను పరిశీలిస్తారు. అర్హులైన వారిని సామాజిక వర్గాల వారీగా సమతుల్యత పాటించే విధంగా జాబితాను సిద్ధం చేసి ఏఐసీసీకి నివేదిస్తారు.ముఖ్యమంత్రితో కూడిన కోర్ కమిటీ నివేదించిన జాబితాను ఏఐసీసీ క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత అభ్యర్థుల ఎంపికపై తుది నిర్ణయం తీసుకుంటుంది. మొత్తం ఐదు ఎమ్మెల్సీ స్థానాలలో నాలుగు కాంగ్రెస్ పార్టీకి దక్కనున్నాయి. ఆ నాలుగింటికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను నిలబెడుతుందా లేదా అందులో ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని సీపీఐకి ఇస్తుందా అన్నది ఏఐసీసీ పెద్దలు తేల్చాల్సి ఉంది. వీటన్ని దృష్టిలో పెట్టుకుని ఈ నెల 7, 8 తేదీల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఎంపిక తుది రూపానికి వచ్చే అవకాశం ఉందని పీసీసీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ నెల 7,8 తేదీలలో ముఖ్యమంత్రి ఢిల్లీలోనే ఉంటుండడంతో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మాజీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ఢిల్లీ వెళ్లే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కోర్ కమిటీ అందుబాటులో ఉండడం వల్ల ఏఐసీసీతో చర్చించి అభ్యర్థులు ఎంపికపై తుది నిర్ణయానికి వచ్చేందుకు అవకాశం ఉంటుందని పీసీసీ వర్గాలు భావిస్తున్నాయి.

# డీలిమిటేషన్‌పై ఏకమైన తమిళపార్టీలు

దానిపై స్టాలిన్ తీవ్రంగా స్పందించారు. "ఇది ఇండియా.. హిందీయా కాదు" అని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇదిలా ఉంటే, ఇటీవల కమల్ హాసన్ తన పార్టీ సభ్యులతో మాట్లాడుతూ.. "తమిళ ప్రజలు భాష కోసం ప్రాణాలకు తెగించి పోరాడారు. ఆటలొద్దు" అని హెచ్చరించిన సంగతి తెలిసిందే.లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ద్వారా తక్కువ జనాభా ఉన్న రాష్ట్రాల్లో పార్లమెంట్ స్థానాలు తగ్గుతాయంటూ తమిళనాడు కొంతకాలంగా ఆందోళన వ్యక్తంచేస్తోంది. ఇటీవల ఈ అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడారు. పునర్విభజన ప్రక్రియ ద్వారా దక్షిణాది రాష్ట్రాల్లో పార్లమెంటు స్థానాలు తగ్గవని స్పష్టం చేశారు. తమిళనాడు సీఎం స్టాలిన్ ఈ అంశంపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారంటూ మండిపడ్డారు.ఇక, జాతీయ విద్యావిధానం లో భాగంగా త్రిభాషా సూత్రాన్ని అమలు చేయకపోతే.. నిధులు నిలిపివేస్తామని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఇటీవల హెచ్చరించారు. దాంతో డీఎంకే ప్రభుత్వం తీవ్ర ఆగ్రహానికి గురైంది. కేంద్ర ప్రభుత్వం ఓపెన్ బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతోందని మండిపడింది. జాతీయ విద్యావిధానాన్ని తిరస్కరించినందుకు ప్రతీకారంగా రాష్ట్రానికి రావాల్సిన రూ.వేల కోట్ల నిధులను వేరేవాటికి మళ్లించారంటూ ఆరోపణలు చేసింది. దేశ చరిత్రలో ఏ ప్రభుత్వం కూడా ఒక రాష్ట్రంపై రాజకీయ ప్రతీకారం కోసం విద్యను అడ్డుకునేంత క్రూరంగా వ్యవహరించలేదని దుయ్యబట్టింది.

**నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాదికి అన్యాయం: విజయ్**

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రంలోని భాజపా, ఇతర రాష్ట్రాల్లోని పార్టీల మధ్య మాటల యుద్ధం జరుగుతున్న సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని తగ్గిస్తుందన్నారు. దీన్ని అంగీకరించమని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 'నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రం ఆయా రాష్ట్రాలకు స్పష్టమైన వివరణ ఇవ్వాలి. ఈ విభజన ప్రక్రియ తాజా జనాభా లెక్కల ఆధారంగా ఉంటే పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం గణనీయంగా తగ్గే ప్రమాదం ఉంది. దీన్ని ఏమాత్రం అంగీకరించం. గత 50 ఏళ్లుగా తమిళనాడుతో సహా ఇతర దక్షిణాది రాష్ట్రాలు జనాభా పెరుగుదలను నియంత్రించాయి. ఈక్రమంలో ప్రస్తుత జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాలు విభజించడం సరికాదు. ఒకరి గెలుపు కోసం ఇంకొకరిని శిక్షించడం అన్యాయం. దక్షిణాది రాష్ట్రాల్లోని నియోజకవర్గాల సంఖ్య తగ్గినా.. ఉత్తరప్రదేశ్, బిహార్ వంటి రాష్ట్రాల్లో ఆ సంఖ్య పెరిగినా సహించేది లేదు. అన్ని పార్టీలతో కలిసి దీనిపై పోరాడతాం. ప్రజాప్రతినిధుల కొరత సాధారణ ప్రజలకు సమస్యే కాదు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, నాణ్యమైన విద్య, వైద్యం, రోడ్లు వంటి అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముందు వాటిపై దృష్టి సారించాలి' అని ప్రకటనలో పేర్కొన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ద్వారా తక్కువ జనాభా ఉన్న రాష్ట్రాల్లో పార్లమెంట్ స్థానాలు తగ్గుతాయంటూ తమిళనాడు కొంతకాలంగా చెబుతోంది. ఈ వ్యాఖ్యలను కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కొట్టిపడేశారు. అయినప్పటికీ దీనిపై పలు రాష్ట్రాల తమ ఆందోళనను వ్యక్తంచేస్తున్నాయి. ఇక, ఈ అంశంపై తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ (ఓఐ ాబిజీశ్రీతిని) బుధవారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. అందులో 1971 జనాభాల లెక్కల ఆధారంగానే విభజన చేపట్టాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

**కేంద్ర కార్యాలయాల నుంచి హిందీ పేర్లు తొలగించండి**

**- సిఎం స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు**

**చెన్నై(జనంసాక్షి):** కేంద్రం, తమిళనాడు రాష్ట్రాల మధ్య జాతీయ విద్యా విధానం అమలు విషయంలో నెలకొన్న వివాదం కొనసాగుతూనే ఉంది. త్రిభాషా విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మరోసారి కేంద్రంపై విరుచుకుపడ్డారు. తమిళనాడులోని అన్ని కేంద్ర కార్యాలయాల నుంచి హిందీని తొలగించాలన్నారు. తమిళంపై ప్రేమ ఉంటే.. చేతల్లో చూపించాలన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్టు చేశారు. 'ప్రధాని నరేంద్ర మోదీకి తమిళం అంటే అపారమైన ప్రేమ అని భాజపా చెబుతోంది. అదే నిజమైతే.. దాన్ని ఆయన చేతల్లో ఎందుకు చూపించడం లేదు..?. పార్లమెంటులో సెంగోల్‌ను ఏర్పాటుచేయడం కంటే.. రాష్ట్రంలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల నుంచి హిందీని తొలగిస్తే బాగుంటుంది. హిందీకి బదులుగా తమిళాన్ని అధికార భాషగా చేసి.. మరిన్ని నిధులు కేటాయించండి. కేంద్ర బ్జడెట్‌లో తిరుక్కురల్‌ను ఉటంకిస్తే సరిపోదు. రాష్ట్రానికి ప్రత్యేక పథకాలు, సత్వర విపత్తు సహాయ నిధి, కొత్త రైల్వే ప్రాజెక్టులను అందించాలి. రైళ్లకు అంత్యోదయ, తేజస్, వందేభారత్ వంటి పేర్లు పెట్టడం ఆపండి. దానికి బదులు తమిళ పేర్లను పెట్టండి. తమిళ భాషపై ప్రేమను మాటల్లో కాకుండా.. చేతల్లో చూపించండి' అని పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై ముమ్మర కసరత్తు

ఎంపికకు అనుసరించాల్సిన విధివిధానాలపై చర్చించినట్లు తెలుస్తోంది.ఈనెల 29న ఐదు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ ఏర్పడుతున్నాయి. వాటిని భర్తీ చేసేందుకు ఇప్పటికే ఎన్నికల సంఘం నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. ఈ నెల 10న వరకు నామినేషన్‌లు దాఖలు చేసుకోవడానికి గడువు విధించింది. ప్రధానంగా ఖాళీ ఏర్పడిన 5 ఎమ్మెల్సీ స్థానాల్లో ఒకటి భారాసకు, మిగిలినవి కాంగ్రెస్ పార్టీకి దక్కనున్నాయి. ఈ నాలుగు స్థానాలకు అభ్యర్థులను ఎంపిక చేసేందుకు పీసీసీ కోర్ కమిటీ కసరత్తు మొదలుపెట్టింది. అందులో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశం నిర్వహించారు. మరోసారి సమావేశం కావాలని పీసీసీ నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ పదవులు కోసం పీసీసీకి భారీ సంఖ్యలో దరఖాస్తులు అందినట్లు తెలుస్తోంది.

## అమెరికాలో కాల్పులు

యూనివర్సిటీలో ఎంఎస్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. ఖర్చుల కోసం ఓ స్టార్ హోటల్‌లో పార్ట్‌టైం జాబ్ చేస్తున్నాడు. ఇదిలా ఉంటే ప్రవీణ్ నివాసం ఉండే ఇంటికి సమీపంలోని బీచ్ దగ్గర తాజాగా ఓ దుండగుడు కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో గాయపడ్డ ప్రవీణ్ అక్కడికక్కడే మరణించారు. ప్రవీణ్ మరణవార్తను అతని స్నేహితులు ఇండియాలోని కుటుంబసభ్యులకు తెలియజేశారు. దీంతో అతని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ప్రవీణ్ మృతితో కేశంపేట మండలంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## హసీనా అప్పగింతపై భారత్‌ను సంప్రదించాం

అధికారిక సమాధానమేదీ రాలేదని తెలిపారు. అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో భాగంగా ఈ విషయాన్ని వెల్లడించారు.రిజర్వేషన్ల వ్యతిరేక నిరసనల్లో పెద్దఎత్తున హింస చెలరేగిన నేపథ్యంలో గతేడాది ఆగస్టులో హసీనా దేశం విడిచి పారిపోయిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి భారత్‌లో ఆమె తలదాచుకుంటున్నారు. హసీనాతో పాటు ఆమె హయాంలోని పలువురు మాజీ మంత్రులు, సలహాదారులు, పలువురు అధికారులు మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడ్డారంటూ బంగ్లాదేశ్‌కు చెందిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ (ఎఇ) వారిపై అరెస్టు వారెంట్లు జారీ చేసింది. "హసీనాతో పాటు ఆమెకు సంబంధించిన వ్యక్తులపై విచారణ జరుగుతుంది" అని యూనస్ వెల్లడించారు. అలాగే తమ అప్పగింత అభ్యర్థనపై భారత్ నుంచి ఎలాంటి అధికారిక స్పందన రాలేదని చెప్పారు. షేక్ హసీనాను అప్పగించాలంటూ బంగ్లాదేశ్ లేఖ రాసిన విషయాన్ని భారత్ ఇప్పటికే ధ్రువీకరించింది. "షేక్ హసీనా అప్పగింతకు సంబంధించి బంగ్లాదేశ్ హై కమిషన్ నుంచి లేఖ అందింది. ప్రస్తుత పరిస్థితుల్లో దీనిపై ఎటువంటి వ్యాఖ్య చేయలేము" అని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి పేర్కొన్న సంగతి తెలిసిందే.ఇటీవల అవామీ లీగ్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన ఓ బహిరంగ కార్యక్రమంలో.. హసీనా జూమ్‌కాల్ ద్వారా హాజరయ్యారు.

## కార్పోరేట్ కాలేజీలకు దీటుగా జూనియర్ కాలేజీలు

కనగల్ పీహెచ్సీలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొట్టమొదటగా కనగల్ మండల కేంద్రాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకొని మార్చి 6 నుంచి 300 మందికి గ్లూకోమ టెస్టులు చేయనున్నామని చెప్పారు. 40 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు గ్లూకోమా టెస్టులకు సహకరించాలని కోరారు. మెరుగైన వైద్యం కోసం ప్రతి నియోజకవర్గంలో మోడల్ పీహెచ్‌సీ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని.. తొందరలోనే ప్రతి నియోజకవర్గంలో మోడల్ పీహెచ్?సీ ఏర్పాటు చేస్తామన్నారు.కనగల్ మండల కేంద్రంలోని తిమ్మన్నగూడెం నుండి సాగర్ హైవేకు రూ.15 కోట్లతో నిధులు మంజూరు అయ్యాయని.. అతి త్వరలో రోడ్డు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే.. గ్రామాలలో లింకు రోడ్లను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. కనగల్ మండల కేంద్రంలో జూనియర్ కళాశాల మంజూరు చేశామని.. వచ్చే అకాడమీకి ఇయర్ నాటికి బిల్డింగ్ పూర్తి చేసి కాలేజీ ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే.. జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ హాస్టల్స్?కు నూతన బిల్డింగులను కట్టిస్తామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ సమయంలో కూడా కలెక్టర్ ఇలా త్రిపాఠి నిర్విరామంగా జిల్లా మొత్తం తిరుగుతూ.. ఆయా మండలాలలోని ప్రభుత్వ హాస్పిటల్స్, ప్రభుత్వ హాస్టల్స్?ను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ జిల్లాను సురక్షితంగా చూసుకుంటున్నారని.. ఇలాంటి కలెక్టర్ మన జిల్లాలో పని చేయడం అదృష్టమన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, డీఎంహెచ్ఓ శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్ ఓ కళ్యాణ్ చక్రవర్తి, మండల పీహెచ్సీ డాక్టర్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మండల ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేముల వీరేశంకు సైబర్ నేరగాళ్ల బెదిరింపులు

పోలీసుల సూచనతో ఆ నంబర్‌ను ఎమ్మెల్యే బ్లాక్ చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన అనంతరం వీరేశం మీడియాతో మాట్లాడుతూ.. సైబర్ ఘటనలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇలాంటి ఘటనలు మీ దృష్టికి వస్తే పోలీసుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు.

## 15 నెలలు రూ. 1.65 లక్షల కోట్ల అప్పు

వారికి రైతుబంధు కింద రూ.73 వేల కోట్లు ఖాతాల్లోకి వేసి.. రూ.28 వేల కోట్లు రుణమాఫీ చేసి.. రూ.6 వేల కోట్లతో రైతుబీమా చేసి.. లక్ష 11 వేల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం అందేలా చేసి.. వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు.. పారిశ్రామిక, గృహావసరాలకు 24 కరెంటు అందించి.. కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల, సీతారామసాగర్ కట్టి 45 వేల చెరువులు కుంటలు బాగుచేసి.. 45 లక్షల మందికి పైగా ఆసరా ఫించన్లతో అండగా నిలిచి.. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, కళ్యాణలక్ష్మి, వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు, 30 మెడికల్, నర్సింగ్ కాలేజీలను ఏర్పాటుచేస్తే అప్పులు తప్పని రాద్ధాంతం చేశారని విమర్శించారు.

## ఏప్రిల్ 2 నుంచి భారత్‌పై పన్నుల బాదుడుకు అమెరికా సిద్ధం

పాటుపై మాపై టారిఫ్‌లు విధిస్తున్నాయి. ఇప్పుడు మా సమయం వచ్చింది. సగటున చూస్తే.. ఐరోపా సమాఖ్య, చైనా, బ్రెజిల్, భారత్ వంటి చాలా దేశాలు మా నుంచి అధికంగా వసూలు చేస్తున్నాయి. భారత్ మాపై 100శాతానికి పైగా ఆటో టారిఫ్‌లు విధించింది. ప్రస్తుత వ్యవస్థలపై అమెరికాకు ఎక్కడా న్యాయం జరగలేదు. అందుకే, ఏప్రిల్ 2 నుంచి ఆయా దేశాలపై మేం కూడా ప్రతీకార సుంకాలు విధిస్తాం. వాళ్లు ఎంత విధిస్తే మేమూ అంతే వసూలు చేస్తాం. వీటి వల్ల అమెరికా మరింత సంపన్నంగా మారుతుంది. గొప్ప దేశంగా మళ్లీ అవతరిస్తుంది. వాస్తవానికి ఏప్రిల్ 1 నుంచే అమలు చేయాలని భావించా. కానీ, ఏప్రిల్ ఫూల్ అనే మీమ్స్ బారిన పడలేను" అని ట్రంప్ వెల్లడించారు.అమెరికాలో భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ మళ్లీ తిరిగొచ్చిందని ట్రంప్ అన్నారు. జనవరి 20న బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి గత ఆరు వారాల్లో 100 ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై సంతకాలు చేశానని తెలిపారు. మరో 400 కార్యనిర్వాహక చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. 'ఈ ఎన్నికల్లో నా విజయం తప్పనిసరి అనే పరిస్థితి నెలకొంది. దశాబ్దాల్లో ఎన్నడూ చూడని గెలుపు ఇది. అమెరికాకు పాత రోజులు తిరిగొచ్చాయి. ఇక మేల్కోవాల్సిన అవసరం లేదు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. క్యాపిటల్ హిల్ భవనంలో అధ్యక్షుడి ప్రసంగానికి డోజ్ అధినేత, ప్రపంచ కుబే రుడు ఎలాన్ మస్క్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డోజ్ పనితీరు, మస్క్‌పై ట్రంప్ ప్రశంసలు కురిపిం చారు. "గొప్ప ఉద్దేశంతో డోజ్‌ను సృష్టించాం. దానికి అధినేత అయిన మస్క్ కూడా ఈ రోజు మనతో ఉన్నారు. ఆయన చాలా కష్టపడి పనిచేస్తున్నారు" అని అధ్యక్షుడు అనడంతో రిపబ్లికన్ సభ్యులంతా లేచి నిలబడి చప్పట్లతో అభినందించారు.అటు ప్రథమ మహిళ మెలానియా కూడా హాజరయ్యారు. ఆమెపై ట్రంప్ ప్రశంసలు కురిపించారు. ఆన్‌లైన్‌లో అశ్లీలతను అడ్డుకునేలా బిల్లు తీసుకురావడంతో మెలానియా చాలా కృషి చేశారంటూ ఆమెకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ బిల్లు ఆమోదించిన సెనెట్‌కు ధన్యవాదాలు తెలి పారు. దీంతో సభ్యులంతా ఆమెకు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు.

## అమెరికాతో సమరానికి సై

ఇంతకాలం వారికి సహాయం చేసినందుకు వారు మమ్మల్ని శిక్షిస్తున్నారు" అని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ పేర్కొంది. ప్రపంచ దేశాలపై అమెరికా అనుసరిస్తున్న సుంకాలు, బెదిరింపు వ్యూహాలు తమపై ప్రభావం చూపవని తెలిపింది.అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి అధికారం చేపట్టిన వెంటనే ట్రంప్ ప్రపంచదేశాలపై వాణిజ్య యుద్ధాన్ని ప్రకటించారు. తమతో వ్యాపారం చేస్తున్న దేశాలపై పరస్పర సుంకాలు విధిస్తానని ప్రకటించారు. ఇందులో భాగంగానే కెనడా, మెక్సికో, భారత్, చైనాలపై సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. యూఎస్ సుంకాలపై చైనా ప్రతీకార చర్యలకు దిగింది. అగ్రరాజ్యం నుంచి దిగుమతి అవుతున్న ఎల్ఎన్‌జీపై 15 శాతం సుంకం విధిస్తున్నట్లు చైనా ప్రకటించింది. ముడి చమురు, వ్యవసాయ పరికరాలు, పెద్ద ఇంజిన్ల కార్లపై 10 శాతం సుంకాన్ని వసూలుచేయనున్నట్లు తెలిపింది. బుధవారం జరిగిన అమెరికా కాంగ్రెస్ సంయుక్త సెషన్‌లో ట్రంప్ మాట్లాడుతూ.. భారత్, చైనా సహా పలు దేశాలపై ఏప్రిల్ 2 నుంచి ప్రతీకార సుంకాలు అమలుచేస్తామని వెల్లడించారు.

## ఆంధ్రా జలదోపిడీ

తగ్గినా కూడా కాళేశ్వరం ద్వారా రెండు పంటలకు సాగునీరు విడుదల చేశామని హరీష్ రావు చెప్పారు. మేడిగడ్డలోని ఒక్క బ్లాక్‌లోని ఒక పిల్లర్ మాత్రమే కుంగితే బీఆర్ఎస్ పై బురద జల్లి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఇప్పుడు గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నాయని, కేసీఆర్‌పై కోపంతో తెలంగాణ రైతులకు అన్యాయం చేయవద్దని కోరారు. కల్లులేని కబోదుల్లగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. కాళేశ్వరం తెలంగాణకు వరప్రదయిని అని.. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు కళ్లు తెరవాలని హరీష్ రావు సూచించారు.కాగా ప్రభుత్వ భూముల అమ్మకానికి కాంగ్రెస్ సర్కార్ పన్నాగం వేసిందని మాజీమంత్రి హరీశ్ రావు ఆరోపించారు. భూములు అమ్మే ప్రసక్తే లేదని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే ఇంచు భూమిని కూడా అమ్మబోమని ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేసి.. ఇప్పుడు రూ. వేల కోట్ల విలువైన భూములను వేలం వేసేందుకు సిద్ధమవుతున్నారని ఆరోపించారు. హెచ్‌ఎండీఏ మాస్టర్ ప్లాన్ పేరిట వేలం పాట నిర్వహించేందుకు కన్సల్టెంట్ నియామకానికి గత నెల 28న టెండర్లు పిలవడం సర్కారు దిగజారుడు తనానికి పరాకాష్ఠ అన్నారు. తెలంగాణ దేశానికి రోల్‌మోడల్ అయిందని టెండర్ నోట్‌లో ప్రస్తావించారని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో అద్భుతమైన ప్రగతిని సాధించిన తెలంగాణను కాంగ్రెస్ 14 నెలల పాలనలో తిరోగమనం బాట పట్టించారని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా హరీశ్‌రావు విమర్శించారు. బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. రంగనాయక సాగర్‌లోకి నీటిని విడుదల చేసినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.

**కాంగ్రెస్‌కు చేతకాని తనంతో రైతులకు నీటి కష్టాలు**

కేసీఆర్ కృషి ఫలితం.. సీతారామా ప్రాజెక్టు, నెర్రెలు బాసిన సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తెలిపారు. నాడు సీతారామ ప్రాజెక్టును వ్యతిరేకించిన కాంగ్రెస్.. అప్పట్లో అనుమతులు రాకుండా కోర్టుల్లో కేసులు వేశారని అన్నారు. కానీ నేడు కాంగ్రెస్ మంత్రులు, నాయకులు మాత్రం గోదావరి జలాల వద్ద ఫొటోలకు ఫోజులిస్తున్నారని విమర్శించారు. తిట్టడం తప్ప.. కట్టడం రాని కాంగ్రెస్‌కు, కేసీఆర్ గొప్పతనం ఇప్పటికైనా అర్థం కావాలని అన్నారు. ఈ ప్రాజెక్టుతో ఒక్క ఎకరాకు నీరు రాదు అన్నోళ్ళు, ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. కృష్ణా జలాల్లో తెలంగాణ నీటి హక్కులను కాపాడలేని కాంగ్రెస్ చేతగానితనం వల్ల సాగర్ ఆయకట్టుకు కరువు వచ్చిందని హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్ల రోజుకు పదివేల క్యూసెక్కుల కృష్ణ జలాలను ఆంధ్ర తరలించుకుపోతున్న పరిస్థితి అని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో రైతులను ఆదుకునేందుకు ఏకైక మార్గం గోదావరి జలాలను ఒడిసి పట్టి, ఎత్తిపోయడమే అని తెలిపారు. దీన్ని ముందే అంచనా వేసిన నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టుకు రూప కల్పన చేశారని పేర్కొన్నారు. కేంద్రం కొర్రీలను, కాంగ్రెస్ పార్టీ కుట్రలను ఛేదించి వడివడిగా 90 శాతం పనులు పూర్తి చేశారని హరీశ్‌రావు తెలిపారు. ఇదే కాంగ్రెస్ నేతలు నాడు సీతారామ ప్రాజెక్టే వృథా అన్నారని.. అనుమతులు రాకుండా కోర్టుల్లో కేసులు వేయించారని చెప్పారు. కానీ కేసీఆర్ పట్టుబట్టి న్యాయపరమైన చిక్కులు తొలగించి, అత్యంత క్లిష్టమైన అటవీ పర్యావరణ అనుమతులు సాధించి సీతారామ ప్రాజెక్టును పూర్తి చేయించారని పేర్కొన్నారు. ఆ ఫలితమే నేడు కరువు కోరల్లో చిక్కుకున్న ఖమ్మం జిల్లా రైతులకు వరంగా మారిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించి సిద్ధంగా ఉంచిన సీతారామ నుంచి గోదావరి జలాలను ఎత్తిపోస్తూ అక్కడ ఫోటోలకు మంత్రులు, నాయకులు ఫోజులు ఇస్తున్నారంటే అందుకు కేసీఆర్ ఏ కారణమని తెలి పారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల సాగు, తాగునీటి కష్టాలకు సీతారామ ఒక శాశ్వత పరిష్కార మార్గం అని హరీశ్‌రావు అన్నారు. ప్రత్యక్షంగా ఆరు లక్షల ఎనభై వేల ఎకరాలకు, పరోక్షంగా పది లక్షల ఎకరాలకు సీతారామ ద్వారా గోదావరి జలాలు అందించామని తెలిపారు. సీతారామ ద్వారా ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని నాడు ప్రతిపక్షంలో ఉండి ఇదే కాంగ్రెస్ నాయకులు విమర్శించారని గుర్తుచేశారు. 2023 డిసెంబర్ 7న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువుదీరిందని.. అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు మీద విషం చిమ్మారని పేర్కొన్నారు. వృథా ప్రాజెక్టు అన్నారని.. ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదన్నారని.. డీపీఆర్ లేదని చెప్పారు. ఒకే ఒక్కసారి మంత్రులు బృందం పర్యటించి, 2024 ఆగస్టు15వ తేదీన మూడు పంపు హౌసులను ఏకకాలం స్విచ్ ఆన్ చేసి ప్రాజెక్టును ప్రారంభించారని తెలిపారు. కేసీఆర్ మొక్కవోని దీక్షముందు కాంగ్రెస్ నేతల ఆరోపణలు పటాపంచలు అయిపోయారని హరీశ్‌రావు అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కష్టం, నేడు సగౌరవంగా రైతుల ముంగిట నిలబడిందని.. 60 ఏండ్ల కాంగ్రెస్, టీడీపీ పాలనకు, పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు తేడాను సుస్పష్టం చేసిందని చెప్పారు. అధికారం చేపట్టిన ఆరు నెలల్లోనే పది లక్షల ఎకరాలకు నీళ్లించే ప్రాజెక్టును ప్రారంభించారంటే దాని వెనుక బీఆర్ఎస్ ప్రభుత్వ కృషి ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చని తెలిపారు. ఓట్లు, సీట్లు, అధికారం శాశ్వతం కాదని, మనం చేసిన అభివృద్ధే శాశ్వతమని నమ్మే నాయకుడు కేసీఆర్ అని తెలిపారు. అలా నమ్మి నిర్మించినవే కాళేశ్వరం, సీతరామ ఎత్తిపోతల ప్రాజెక్టులు అని స్పష్టం చేశారు.

## రైతుల సాగునీటి కష్టాలు తీరుస్తాం





- ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి
- తపస్ పల్లి రిజర్వాయర్ ద్వారా చెరువులు, కుంటలు నింపుతాం

**సిద్దిపేట, మార్చి 5 (జనంసాక్షి) :** రైతుల సాగునీటి కష్టాలు తీరుస్తామని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం తపస్ పల్లి రిజర్వాయర్ ను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా తపస్‌పల్లి రిజర్వాయర్ లోకి నీటిని విడుదల చేయకపోవడంతో రిజర్వాయర్‌లో నీటి శాతం పూర్తిగా పడిపోయాయని తెలిపారు. దాంతో చెరువులు, కుంటలు ఎండిపోయి భూగర్భజలాలు అడుగంటి పోవడంతో సాగునీరు అందక పంట పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ధర్మసాగర్, బొమ్మకూరు నుండి నీటిని విడుదల చేసి ఈ ప్రాంతంలో ఉన్న కుడి,ఎడమ కాలువల ద్వార నీటిని మళ్లించి రైతుల పంటలకు సాగునీరు అందించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. రిజర్వాయర్ లోకి నీటి మళ్లింపులో జరుగుతున్న ఇబ్బందులను నీటి పారుదలశాఖ అధికారులతో మాట్లాడి నీటి సమస్య లేకుండా చూస్తానని, అలాగే ఈ ప్రాంత రైతులు,అధికారులతో సమీక్షలు నిర్వహించి వారి అభిప్రాయాలతో నీటి సరఫరాలో జరుగుతున్న సమస్యలను పరిష్కరించి రానున్న ఎండకాలంలో అన్ని ప్రాంతాల రైతులకు సాగు,తాగునీటి కష్టాలు లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం చేర్యాల మండలంలోని అర్జున్‌పట్ల,కమలాయపల్లి గ్రామాల్లో పర్యటించి తపాస్పల్లి రిజర్వాయరుకు సంభందించిన డీ3, రంగనాయక్ సాగర్ ఎల్‌డీ-10 కాలువలను పరిశీలించి స్థానిక రైతులు,అధికారులతో చర్చించి సాగు నీటి సమస్యలు లేకుండా చూడాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.

# జనాభా పెరుగుదలతో యూపీ, బీహార్‌లకు లబ్ధి

- పార్లమెంట్ సీట్లు పెరిగితే బిజెపికే లాభం



**న్యూఢిల్లీ, మార్చి 5 (జనంసాక్షి) :** పునర్విభజన జనాభా మేరకు జరిపితే ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్లు పెరిగి, దక్షిణదిలో తగ్గుతాయి. ముఖ్యంగా జనాభాకు తగినట్టు సీట్లు పెంచాలంటే బీహార్, యు.పి వంటి చోట్ల సంఖ్య రెట్టింపవుతుంది. ఈ పెంపు అన్నది జనాభా పెరుగుదలకు కృషి చేసినందుకు బహుమానంగా భావించాల్సి ఉంటుంది. అయితే దక్షిణాదిలో సీట్లు తగ్గవని అమిత్ షా హామీ ఇస్తున్నా..నమ్మిక కుదరడం లేదు. ఎందుకంటే బిజెపి ఏది అనుకుంటే అది చేసి తీరుతుంది. ఒక లెక్క ప్రకారం ఉత్తరాది రాష్ట్రాలకు 32 స్థానాలు పెరిగితే దక్షిణాదిన 24 తగ్గుతాయి. కేరళకు 20లో ఆరు నుంచి ఎనిమిది కోల్పోవలసి రావచ్చంటున్నారు. అదే ఉత్తరప్రదేశ్‌కు 80 నుంచి 91కి చేరతాయి. బీహార్‌కు పది పెరగ్గా ఎం.పి, రాజస్థాన్‌కు కూడా గణనీయమైన పెరుగుదల వుంటుంది. 1977లో సగటున ఒక్కో ఎం.పి 10.11 లక్షల ఓటర్లకు ప్రాతినిధ్యం వహించేవారు. సగటు ఓటర్ల సంఖ్య నియోజకవర్గానికి ఎంత వుండాలనేదానిపై నిషేధమేమీ లేదు. ఉదాహరణకు ఇప్పుడు కూడా అదే తరహాలో 10.11 లక్షల మందికి ఒకరి చొప్పున నిర్ణయించేట్టయితే ప్రస్తుత జనాభా ప్రకారం 1400 మంది లోక్‌సభ సభ్యులవుతారు. ఆ ప్రకారం యు.పి, బీహార్‌ల సభ్యుల సంఖ్య మూడంతలు పెరుగుతుంది. తమిళనాడు, కేరళ వంటివి రెండింతలే పెరుగుతాయి. అదే బీహార్, యు.పి లను తీసుకుంటే 2015లో కూడా వాటి జనాభా పెరుగుదల రేటు 4.0గా వుంది. మానవాభివృద్ధి సూచికల్లోనూ దక్షిణాది రాష్ట్రాలు కొంత మెరుగ్గా వున్నాయి. హిందీ రాష్ట్రాలు ముఖ్యంగా పెద్దవైన ఉత్తర ప్రదేశ్, బీహార్‌ల జనాభా మాత్రం తగ్గకపోగా పెరుగుతూనే వచ్చింది. జనాభా నియంత్రణ చర్యలలో నిర్లక్ష్యం, మత సంబంధాలతో సహా అనేక రాజకీయ కారణాలు దీని వెనక వున్నాయనేది స్పష్టం. ఉన్న చట్టం ప్రకారం ఇప్పుడు నియోజక వర్గాల పునర్విభజన ఎజెండాలోకి రానుంది. అంటే ఇక్కడ ఒకటి పెరిగితే అక్కడ నాలుగు పెరుగుతాయి. ఏమైనా ఎంత జనాభా వుంటే ఒక లోక్‌సభ స్థానం, సాంకేతికంగా సమాన ప్రాతినిధ్య సూత్రమేమిటి అన్నదాన్ని బట్టి ఈ అంశాన్ని నిర్ధారించవలసి వుంటుంది.ఎ.పి, తెలంగాణ విభజన తర్వాత తమిళనాడుకే దక్షిణాదిన అత్యధికంగా 39 స్థానాలున్నాయి. దేశ వ్యాపితంగా చూస్తే అది అయిదో స్థానంలో వుంది. ఏకపక్షంగా పునర్విభజన జరిపితే 7,8 స్థానాలు తగ్గిపోతాయి. 11 వరకూ తగ్గొచ్చని మరో లెక్క కూడా వుంది. కొత్త పార్లమెంటులో 888 మంది సభ్యులకు చోటు కల్పించారు. కనుక పాత నిష్పత్తి ఫార్ములా చెల్లుబాటు కాదు. ఇదేగాక మరో సమస్య కూడా వుంది. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదించినప్పుడు వారికి రిజర్వు చేసిన మూడో వంతు స్థానాలను అదనంగా కలపాలని తీర్మానించారు. కనుక ఈ రెండు కోణాల్లోనూ సీట్ల సంఖ్య పెంచడమనేది కూడా కీలకాంశంగా వుంటుంది. దీనికి సహేతుకమైన పరిష్కారం కావాలంటే జనాభా దామాషాతో పాటు ఇతర ప్రోత్సాహక సూచికలు కూడా నిర్ణయించాలి. జనాభా ఎక్కువగా వుండటానికి చారిత్రిక కారణాలున్నాయి గనక ఆ ప్రాతిపదికన ఉత్తరాదికి తగ్గించడం సరికాదని ఆ పార్టీని బలపర్చేవారు వాదిస్తున్నారు. ఉత్తరాది నుంచి శ్రామికులు వచ్చి చౌకగా పనిచేయడం వల్లనే తమిళనాడు సంపద పెరిగిందని కూడా వారు వితండ వాదన చేస్తున్నారు. ఇప్పటికే స్వంత మెజార్టీ కోల్పోయిన బిజెపి రేపు మరింత తగ్గిపోకుండా ఉత్తరాది రాజకీయం నడుపుతున్నదా అని రాజకీయ పరిశీలకులు సందేహిస్తున్నారు. భారతదేశ సమైక్యత, సమతుల్యతను కాపాడుకోవడం రాష్ట్రాల హక్కులను సమాఖ్య రాజ్యాంగానుసారం కాపాడటం ఇందులో దాగి వున్నాయి. సీట్లు పైనే పెంచి దక్షిణాదికి గొర్రె తోకగా వుంచేట్టయితే అప్పుడు సమైక్యతా భావనకే విఘాతం కలుగుతుంది. విధాన నిర్ణయాలలోనూ సమతుల్యత దెబ్బ తింటుంది. ఇంకా మహిళల రిజర్వేషన్ కోసం సీట్ల పెంపు, లేదంటే జనాభా ప్రకారం పెంపు వంటి చర్యలు చేపడితే మరింత పకడ్బందీగా అడుగులు వేయవలసి వుంటుంది. దేశమంతటా ఒక ప్రధాన చర్చగా మారిన ఈ అంశంపై కేంద్రం విజ్ఞతతో నిర్ణయం తీసుకుని దేశ సమైక్యతను సమాఖ్య సూత్రాలనూ కాపాడవలసి వుంటుంది. లేకపోతే ఇది పెద్ద పోరాటంగా మారడం అనివార్యమే అవుతుంది.



## ఇంటర్మీడియేట్ పరీక్షా కేంద్రాల తనిఖీ

**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) :** ఇంటర్మీడియేట్ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పట్టణంలోని స్థానిక విద్యార్థి కళాశాల, ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేసి విద్యార్థుల హాజరు శాతం, సీసీ కెమెరా లను పరిశీలించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సంభందిత అధికారులకు సూచించారు.

## జర్నలిస్టుల అటాక్స్ కమిటీ పునరుద్ధరించాలి

- భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- జర్నలిస్టులకు ప్రమాద బీమా అందించిన టీఎస్‌జెయూ



**భూపాలపల్లి, మార్చి 5 (జనం సాక్షి):** జర్నలిస్టులకు వ్యక్తిగత ప్రమాద బీమా అవసరం అని, టీ.ఎస్.జె.యూ జర్నలిస్టులకు ప్రమాద బీమా అందించడం అభినందనీయమని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీ.ఎస్.జె.యు) ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా జర్నలిస్టులకు వ్యక్తిగత ప్రమాద బీమా పత్రాలను అందజేశారు. రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్,ఎన్ యుజె(ఐ)జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్ ఆధ్వర్యంలో టీఎస్ జెయు జిల్లా కమిటీ సభ్యులు కలసి జర్నలిస్టుల దాడులకు సంబంధించిన కమిటీని పునరుద్ధరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జర్నలిస్టులకు టీ.ఎస్.జె.యు ఆధ్వర్యంలో రూ.5 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా ఇవ్వడం సంతోషకరమని అన్నారు. టీఎస్ జె యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రభుత్వ కల్పించే సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని కోరారు. హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో పని చేసే విధంగా చొరవ తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్,జిల్లా ఉపాధ్యక్షులు,గట్టు రవీందర్,సంయుక్త కార్యదర్శులు పల్నాటి రాజు,కడపాక రవి,కోశాధికారి గా సంగెమ్ శేఖర్,ఆర్గనైజ్ సెక్రెటరీ మారేపల్లి చంద్రమౌళి,బొల్లపెల్లి.జగన్,ఈసి సభ్యుడు కె.దేవేందర్ మీడియా ఇంచార్జి కార్నూరి సతీష్.. తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి



- అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి.

**ములుగు ప్రతినిధి, మార్చి 5(జనంసాక్షి) :** ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను పరిష్క రించడానికి చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి ఆదేశించారు. బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎలాంటి సమస్యలు లేని వాటిని వెంటనే పరిష్కరించాలని సూచించారు. 2020 లో దరఖాస్తు చేసుకున్న వారికి అప్పటి మార్కెట్ వాల్యూ ప్రకారమే ఫీజు ఉంటుందని, మార్చి 31 లోపున ఫీజు చెల్లించే వారికి 25% తగ్గింపు వర్తిస్తుంది అని ఇది మంచి అవకాశమని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు తెలియ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రెవిన్యూ, ఇరిగేషన్, పంచాయితీ రాజ్ అధికారులు సమన్వయం చేసుకుని ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశం లో జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్, డిస్ట్రిక్ట్ ఇరిగేషన్ ఆఫీసర్ అప్పలనాయుడు, తహసిల్దార్ విజయ భాస్కర్, ఎంపీలు, ఆర్ఐ లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## మిగులు జలాలపై కేంద్రానికి లేఖ రాయండి

- చంద్రబాబుకు హరీష్ రావు సవాల్



**సిద్దిపేట, మార్చి 5 (జనంసాక్షి) :** మిగులు జలాలే వాడుకుంటున్నామని అంటున్న చంద్రబాబు..దమ్ముంటే తెలంగాణ ప్రాజెక్టులపై అభ్యంతరం లేదని చెప్పాలని ఎపి సీఎం చంద్రబాబుకు మాజీ మంత్రి హరీష్ రావు సవాల్ విసిరారు. 'మీకు నిజంగా తెలంగాణపై ప్రేమ ఉంటే సమ్మక్క సారక్క, సీతమ్మ సాగర్, వార్దా ప్రాజెక్టు, కాళేశ్వరంలో మూడో ప్రాజెక్టుకి అనుమతులు ఇవ్వమని కేంద్రానికి చెప్పండి. లేఖ రాయండని సవాల్ చేశారు. అప్పుడు మేము మీకు నిజంగా తెలంగాణపై ప్రేమ ఉందని నమ్ముతాం. మీ రెండు కళ్ళ సిద్ధాంతం కరెక్ట్ అని చెబుతాం. కేంద్ర బడ్జెట్ లో మీ వాటా మీరు తీసుకున్నారు.. మరి తెలంగాణకి ఎందుకు ఇవ్వలేదని ఎందుకు ప్రశ్నించలేదు. మీకు తెలంగాణపై ప్రేమ లేదు.. మా హక్కుల కోసం ఏనాడు పోరాడలేదు. గోదావరిలో తెలంగాణకి 969 టీఎంసీల నీటిని కేటాయించారు. అవి మమ్మల్ని వాడుకోనివ్వండి.' అని హరీష్ రావు వ్యాఖ్యానించారు. మీరు మాట్లాడుతున్నదానికి మీ చేతలకు సంబంధం లేదని సీఎం చంద్రబాబును హరీష్ రావు విమర్శించారు. వైజాగ్ ఉక్కు పరిశ్రమలాగా మా ఆదిలాబాద్ సిమెంట్ ఫ్యాక్టరీని కాపాడాలని సూచించారు. పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇచ్చినట్టు పాలమూరు ప్రాజెక్టుకి జాతీయ హోదా అడగాలన్నారు. ఇక్కడ ఉన్న ఎంపీలు పార్లమెంట్లో మౌనం వహిస్తున్నారని.. ఇంత జరుగుతున్న సీఎం రేవంత్ ఎందుకు మౌనంగా ఉంటున్నారని విమర్శలు గుప్పించారు. 8మంది ఎంపిలున్న బిజెపి మాట్లాడదు..కాంగ్రెస్ ఎంపిలు నిలదీయడం లేదని మండిపడ్డారు.

## అమెరికాలో మరో తెలుగు విద్యార్థి బలి

- దుండగుడి కాల్పుల్లో మరణించిన ప్రవీణ్



**రంగారెడ్డి, మార్చి5 (జనంసాక్షి) :** ఉన్నత చదువుల కోసం అగ్ర రాజ్యం అమెరికా వెళ్లిన మరో తెలుగు విద్యార్థి బలయ్యాడు. దుండగుడు జరిపిన కాల్పుల్లో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల కేంద్రానికి చెందిన గంప రాఘవులు-రమాదేవి దంపతులకు కొడుకు ప్రవీణ్(27), కుమార్తె ఉన్నారు. కుమారుడు ప్రవీణ్ కొంతకాలం కిందట ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు. అక్కడ విస్కాన్సిన్ మిల్వాంకిలో నివాసం ఉంటున్నాడు. అక్కడే యూనివర్సిటీలో ఎంఎస్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. ఖర్చుల కోసం ఓ స్టార్ హోటల్‌లో పార్ట్‌టైం జాబ్ చేస్తున్నాడు. ఇదిలా ఉంటే ప్రవీణ్ నివాసం ఉండే ఇంటికి సమీపంలోని బీచ్ దగ్గర తాజాగా ఓ దుండగుడు కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో గాయపడ్డ ప్రవీణ్ అక్కడికక్కడే మరణించారు. ప్రవీణ్ మరణవార్తను అతని స్నేహితులు ఇండియాలోని కుటుంబసభ్యులకు తెలియజేశారు. దీంతో అతని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ప్రవీణ్ మృతితో కేశంపేట మండలంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ప్రభుత్వ పూర్వ సలహాదారు కేవీ రమణాచారికి శస్త్రచికిత్స



**హైదరాబాద్, మార్చి5 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, టిటిడి మాజీ ఇవో విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కేవీ రమణాచారికి బేగంపేటలోని కిమ్స్-సన్‌షైన్ దవఖానలో బుధవారం మోకాలికి శస్త్ర చికిత్స జరిగింది. గత కొంత కాలంగా మోకాలి నొప్పితో భాధపడుతున్న రమణాచారికి ప్రముఖ వైద్యనిపుణులు డాక్టర్ గురువారెడ్డి నేతృత్వంలోని వైద్యుల బృందం మోకాలికి శస్త్ర చికిత్స నిర్వహించారు. రమణాచారికి మోకాలి శస్త్రచికిత్స విజయవంతమైనట్లు తెలిపారు. గత రెండు సంవత్సరాల క్రితం ఒక కాలికి శస్త్రచికిత్స చేయించుకున్నారు. మళ్లీ ఆయనకు మరో కాలికి శస్త్ర చికిత్స అవసరం పడడంతో తప్పని పరిస్థితిలో దానికి కూడా బుధవారం చికిత్స చేయించుకున్నారు. ఐఏసీయులో చికిత్స పొందుతున్న రమణాచారిని గురువారం ప్రత్యేక గదికి తరలించి మరో మూడు రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందిన అనంతరం ఆరోగ్యం మెరుగుపడగానే డిశ్చార్జి చేసే అవకాశాలు ఉన్నట్లు వెల్లడించారు. ఒక నెలరోజుల పాటు ఫిజియోథెరపి ప్రక్రియ ద్వారా ఆయన కోలుకుంటారని వైద్యులు తెలిపారు.

# ఎర్రచెరువులో గుత్తేదార్ ఎర్రమట్టి అక్రమ దందా

- సింగరేణి ఓసీపీని తలపిస్తున్న చెరువు రూపురేకలు
- ఒకే చోట 50 ఫీట్ల వరకు లోతు తవ్విన కాంట్రాక్టర్
- చెరువును ధారాధత్తం చేసిన నీటిపారుదల శాఖ అధికారులు
- ప్రభుత్వ సొమ్మును దుమ్ము లేపేసిన గుత్తేదారుడు

**కాటారం ఫిబ్రవరి 5 (జనంసాక్షి) :** కాటారం మండల పరిధిలోని ఆదివారం పేట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఎర్ర చెరువులో ఎర్రమట్టి అక్రమ దందా జరిగింది. కాటారం గ్రామ పంచాయతీ నుండి జాదురావుపేట వరకు రోడ్డు నిర్మాణం కొరకు ఎర్రమట్టి అక్రమంగా దందా కొనసాగింది సంబంధించిన నీటి పాదర శాఖ అధికారులు ఎంతవరకు పర్మిషన్ ఇచ్చారు కానీ చెరువు రూపురేఖలు మార్చారు తను ఇష్టం వచ్చిన రీతిలో ఒకే చోట 50 ఫీట్ల లోతులో తనకు అనుకూలంగా మట్టిని తోడి రోడ్లకు తరలించారు కానీ ప్రభుత్వపరంగా నీటిపారుదల శాఖ అధికారుల దగ్గర మరియు రెవెన్యూ అధికారుల దగ్గర గ్రామపంచాయతీ కాలేజ్ దగ్గర పర్మిషన్ తీసుకొని చెరువులో మట్టిని సమభాగాల్లో తోడుతూ నీరు నిలిచి తూము నుండి వెళ్లే విధంగా చేయాలి కానీ ఇలాంటి నిబంధనలు పాటించకుండా అధికారుల పర్యవేక్షణ లేకుండా మట్టిని దోచుకెళ్లారు గుత్తేదార్ ప్రభుత్వానికి సీనరేజ్ రూపంలో రుసుము చెల్లించి అధికారుల ముందే మట్టిని తోడుకొని వెళ్ళాలి అక్కడ చెరువు దగ్గర అధికారి ముందు చూస్తా ఉంటే తీసుకెళ్లాలి కానీ నిబంధన పాటించినట్టు అగుపడుతలేదు

### గుత్తేదారుడు పర్మిషన్ తీసుకున్నది ఎంత తీసుకెళ్లాడు




ఆదివారం పేట ఎర్ర చెరువులో గత రెండు నెలల నుంచి అక్రమంగా మట్టితోడి సింగరేణి ఓసీపీని తలపించే విధంగా చేశాడు అధికారులు నిబంధనల ప్రకారం తోడుకి వెళ్లిన ఆ గోతులను కొలిచి అతను ప్రభుత్వానికి ఎంత చెల్లించాడు ఎంత తోడుకి వెళ్ళాడు తెలుస్తుంది అతను ఇష్టం వచ్చినట్లు తోడు కెళ్ళి ప్రభుత్వ సొమ్మును గుల్ల చేశారు దీనిలో సంబంధించిన అధికారులు ఎంత లాభం పొందారని మండల ప్రజలు అడుగుతున్నారు. తూర్పు మండలాల్లో గుత్తి దారులు విలువైన ఎర్రమట్టిని తోడుకి వెళ్తున్నారు ప్రభుత్వానికి ఎలాంటి రుసుము చెల్లించకుండా లబ్ధి పొందుతున్నారు దీనిలో అధికారులు కూడా అధిక మొత్తంలో వాటాలు తీసుకుంటూ ఊరుకుంటున్నారు కనీస బాధ్యత మరిచి ప్రభుత్వ సొమ్మును గాలికి వదిలేశారు. ప్రభుత్వ చెరువుల్లో ఇలాంటి గుంతలు ఉండడం వలన చేపలు పట్టేవారికి గాని పశువులు మేపే వారికి గాని అనుకోకుండా గోతిలో పడి చనిపోయిన సంఘటనలు చాలా ఉన్నాయి ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ గోతులను వెంటనే సమపరిచి అందులో నిలిచిన నీళ్లు తూముకు వెళ్లే విధంగా తూమును లోతుగా తోడి కొత్తగా కట్టవలసిన అవసరం ఉంది లేనిచో అందులో ఉన్న నీరు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుంది. ఇప్పటికి కూడా ఉత్తదారులు రోడ్డు కిరువైపులా విలువైన ఎర్ర మట్టిని తోడి పక్కలకు పోస్తున్నాడు గోదావరి దొరికే ఇసుక లాంటి విలువైనరమట్టిని అప్ప నంగ దోచుకుంటున్న అధికారులు పట్టినట్లు ఉండడంవల్ల మండల ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

# దక్షిణాదిపై కేంద్రం కక్షకట్టింది

## జనాభా ఆధారిత డీలిమిటేషన్‌తో రాష్ట్రాల హక్కులకు హరతి : స్టాలిన్

**డీలిమిటేషన్ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి దక్షిణాది రాష్ట్రాల మధ్య మరోసారి తీవ్ర రచ్చ మొదలైంది. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ చేపడితే తాము ఆర్థికంగా, రాజకీయంగా, భాషా, సంస్కృతిపరంగా తీవ్రంగా నష్టపోతామని దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా తమ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. అయి తే డీలిమిటేషన్ వల్ల ఎవరికీ ఏ ఇబ్బంది ఉండదని బీజేపీ వరో పక్క వాదిస్తోంది. ఈ క్రమంలో తాజాగా ఇవాళ తమిళనాడులో నిర్వహించిన ఆల్ పార్టీ మీటింగ్ చాలా ఆసక్తికరంగా మారింది. జనాభా ఆధారంగా డీలిమిటేషన్ ప్రక్రియ చేపడితే దక్షిణాది రాష్ట్రాలు ఘోరంగా తమ ఉనికిని కోల్పోతాయని, ఆర్థికంగా నష్టపోతాయని భయపడుతున్నాయి. బీజేపీ మాటల్లో విశ్వసనీయత లేదు. బీజేపీ నైజం పై కొకటి, లోన మరో హిడెన్ పథకం ఉంటుంది. అందువల్ల మేము బీజేపీని నమ్మలేము అంటున్నాయి.**



అందుకోసం ఈ నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ పార్లమెంట్ లో లిఖిత పూర్వకంగా దక్షిణాది రాష్ట్రాలకు హామీ ఇవ్వాలని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ నేతృత్వంలో జరిగిన అఖిలపక్ష సమావేశం తీర్మానాన్ని ఆమో దించింది. డీ లిమిటేషన్స్ పై తమిళనాడు సచివాలయంలో డీఎంకే నేతృత్వంలో ఈ సమావేశం నిర్వ హించారు. డీలిమిటేషన్ ప్రక్రియకు తామేమీ వ్యతిరేకం కాదని, కానీ దేశ సంక్షేమం కోసం గత 50 ఏళ్లలో కుటుంబ నియంత్రణ పక్కాగా అమలు చేసిన తమిళనాడు సహా దక్షిణాది రాష్ట్రాలకు ఇది శిక్షగా మారకూడదని స్టాలిన్ అన్నారు. 1971 జనాభా లెక్కల ఆధారంగా 2026 తర్వాత డీలిమి టేషన్ ప్రక్రియ జరగాలని, అది రాబోయే 30 ఏళ్ల వరకు ఉండాలని తీర్మానంలో పేర్కొన్నారు. ఈ తీర్మానాన్ని ప్రధాని మోడీకి పంపుతామని అలాగే ఈ అంశంపై ప్రజల్లో చైతన్యం కలిగిస్తామని దక్షిణాది చెందిన ఎంపీలతో ఓ సంయుక్త కమిటీని ఏర్పాటు చేసి పోరాటం చేస్తామని తెలిపారు.

**64 పార్టీలకు ఆహ్వానం**

అధికార డీఎంకే నేతృత్వంలో జరిగిన ఈ ఆల్ పార్టీ మీటింగ్ కు మొత్తం 64 పార్టీలకు ఆహ్వానం పంపించారు. అందులో 56 పార్టీలు (సంస్థలు సహా) పాల్గొన్నాయి. బీజేపీ, తమిళ మానిల కాంగ్రెస్, పుదియ తమిళగం, పుదియ నీది కట్చి, నామ్ తమిళర్ కచ్చే అఖిలపక్ష సమావేశంలో పాల్గొనలేదు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి షణ్ముఖం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ముత్తరసన్, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే సెల్వపెరుంతగై, అన్నాడీఎంకే ఆర్గనైజింగ్ సెక్రటరీ డి. జయకుమార్, ఎంఎన్ ఎం అధ్యక్షుడు కమల్ హాసన్, వీసీకే అధ్యక్షుడు తిరుమవల్సన్ తదితర రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు.

**ఇతర రాష్ట్రాల్లో సీఎం పర్యటించాలి**

డీలిమిటేషన్కు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రయత్నాలను సమన్వయం చేయడానికి ముఖ్యమంత్రి స్టాలిన్ వ్యక్తిగతంగా ఇతరరాష్ట్రాలను సందర్శించాలని పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి రామదాస్ కోరారు. దక్షిణాది రాష్ట్రాలకు కమిటీ ఏర్పాటు నిర్ణయాన్ని వీసీకే అధినేత తిరుమావళవన్ స్వాగతించారు. మనితానేయ మక్కల్ కట్చి చీఫ్ ఎంహెచ్ జవహిరుల్లా మాట్లాడుతూ.. మన రాష్ట్రం నుంచి ఎంపీల సంఖ్య తగ్గడం లేదని కాదు, ఉత్తరాది రాష్ట్రాల్లో ఎంపీల సంఖ్య పెరిగితే ఇబ్బందిగా మారుతుందని అన్నారు.

**సౌత్ ప్రాతినిధ్యం తగ్గే ప్రమాదం:**

నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం గణనీయంగా తగ్గే ప్రమాదం ఉందని టీవీకే అధినేత విజయ్ అన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు స్పష్టమైన హామీతో కూడిన వివరణ ఇవ్వాలని, ఒకరి గెలుపు కోసం ఇంకొకరిని శిక్షించడం,బలిపెట్టడం అన్యాయమని పేర్కొన్నారు. సౌత్ స్టేట్స్ లో ఎంపీల స్థానాల సంఖ్య తగ్గినా, యూపీ, బిహార్ వంటి రాష్ట్రాల్లో సంఖ్య పెరిగినా సహించేది లేదన్నారు. ఈ విషయంలో అన్నిపార్టీలతో కలిసి పోరాడతామన్నారు. ఈ మేరకు విజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు.

**తెలంగాణలోనూ రేవంత్ రెడ్డి వ్యతిరేకత**

డీలిమిటేషన్ పై తెలంగాణలోనూ కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. కేంద్రం జనాభా ప్రాతిపదికన్న లోక్సభ సీట్లు పెంచే కుట్ర చేస్తోందని, దీంతో ఉత్తరాది రాష్ట్రాలు భారీగా ప్రయోజనం పొందనున్నాయని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ఘాటు వ్యాఖ్యలు చేశారు. జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు ఇది శిక్ష అని మండిపడ్డారు. ఈ అంశంపై ఇటీవల స్పందించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరిగే ప్రమాదముందని ఆయన కూడా తన ఆందోళన వ్యక్తం చేశారు.

చూద్దాం.. దక్షిణాది రాష్ట్రాల నేతలు తమ రాష్ట్రాల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాటం చేస్తాయా? లేదా బీజేపీ వేసే అధికార పదవుల ఆశలు వలలో చిక్కుకుని విలవిలా తన్ను కుంటాయా? రాష్ట్రాలను విడగొట్టి, పడగొట్టి పాలించటం బీజేపీకి వెన్నతో పెట్టిన విద్య.



డాక్టర్.కోలాహలం
రామ్ కిశోర్
9849328496



## భారతీయ ఆంగ్ల రచయిత్రులు

# మార్పుకు గొంతుకలు

భారతీయ మహిళా రచయిత్రులు ఆంగ్ల సాహిత్యంలో విశేష ప్రాధాన్యతను సాధించారు. కవిత్వం నుండి నవలల వరకు, వీరి రచనలు లింగ సమత్వం, సంస్కృతి, వ్యక్తిత్వ సంక్లిష్టతలను ప్రతిబింబిస్తూ వచ్చాయి. అనేక మంది పేరొందిన అవార్డులు గెలుచుకొని, తమ రచనల ద్వారా సమాజంపై ప్రభావం చూపించారు.

భారతీయ మహిళల ఆంగ్ల రచనల ప్రస్థానం 19వ శతాబ్దంలో ప్రారంభమైంది. తొరుదత్ మొదటి భారతీయ ఆంగ్ల కవయిత్రిగా గుర్తింపు పొందారు. భారతీయ సంప్రదాయాలను ప్రపంచానికి అందించడంలో ఆమె రచనలు కీలకమైనవి. "ఇండియా నైటింగేల్"గా ప్రసిద్ధి చెందిన సరోజిని నాయుడు, జాతీయవాదాన్ని తన గీతాలలో మేళవించి, సాహిత్య ప్రపంచంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించారు. ఇక నవలారచనలో కృపాబాయి సత్తియన్ అధాన్ తొలి రచయిత్రులలో ఒకరు. కుల వివక్ష, లింగ అసమత్వం వంటి సమస్యలను తన రచనల్లో ప్రతిబింబించారు.

భారత స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మహిళా రచయిత్రుల సంఖ్య పెరిగింది. కమలా దాస్ తన సమ్మర్ ఇన్ కాలకట్టా వంటి రచనల ద్వారా మహిళల మనోవేదన, లైంగికత వంటి అంశాలను బహిరంగంగా చర్చిస్తూ సంచలనం సృష్టించారు. అనితా దేశాయ్ తన క్రై, ద పీకాక్, క్లియర్ లైట్ ఆఫ్ డే వంటి నవలల ద్వారా ఒంటరితనం, ఆత్మపరిశీలన వంటి భావాలను అద్భుతంగా ఆవిష్కరించారు. నయనతార సహగల్ తన రాజకీయ నేపథ్య కథనాల ద్వారా లింగ అసమత్వాన్ని ప్రశ్నించారు.

1980-90 దశకాల్లో భారతీయ మహిళా రచయిత్రులు ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందారు. అరుందతి రాయ్ రాసిన ద గాడ్ ఆఫ్ స్మాల్ థింగ్స్ 1997లో బుకర్ ప్రైజ్ గెలుచుకుంది. నిషేధిత ప్రేమ, కుల వివక్ష వంటి అంశాలను స్పృశిస్తూ ఈ నవల అంతర్జాతీయంగా గుర్తింపు పొందింది. కిరణ్ దేశాయ్ తన ది ఇన్హెరిటెన్స్ ఆఫ్ లాస్ ద్వారా 2006లో బుకర్ ప్రైజ్ సాధించారు. ఈ నవల గ్లోబలైజేషన్, వలస సమస్యలను ప్రతిబింబించింది. అమెరికాలో స్థిరపడినప్పటికీ, ఝుంపా లహిరి భారతీయ జీవనశైలిని తన రచనల్లో ప్రతిబింబిస్తూ ఇంటర్ప్రిటర్ ఆఫ్ మాలడీస్ ద్వారా పులిట్జర్ ప్రైజ్ గెలుచుకున్నారు.

ఇటీవల కాలంలో సాహిత్యంలో కొత్త ప్రవంతిని ప్రవేశపెట్టిన రచయిత్రులు కూడా కనిపిస్తున్నారు. చిత్రా బెనర్జీ దివాకరుని తన ది ప్యాలెస్ ఆఫ్ ఇల్యూషన్స్ ద్వారా పురాణ కథలను స్త్రీ కోణంలో మళ్లీ చెప్పడం ద్వారా విశేషంగా ఆకట్టుకున్నారు. మీనా కందసామి తన రచనల ద్వారా కుల వివక్ష, పితృస్వామ్య వ్యవస్థపై తీవ్ర విమర్శలు చేస్తూ సామాజిక చైతన్యాన్ని పెంచుతున్నారు. అన్ని దోషి, మాధురి విజయ్ వంటి కొత్త రచయిత్రులు గుర్తింపు పొందుతూ స్మృతులు, స్థానచలనం, గుర్తింపును ప్రతిబింబించే రచనలు చేస్తున్నారు. ఇవి కాకుండా, ఈ రచయిత్రులు సహిత్య అకాడమీ అవార్డు, జ్ఞానపీఠ్ అవార్డు, అంతర్జాతీయ స్థాయి పురస్కారాలు సాధించారు. బుకర్ ప్రైజ్, పులిట్జర్ ప్రైజ్ వంటి ప్రతిష్ఠాత్మక అవార్డులను గెలుచుకోవడం ద్వారా భారతీయ మహిళా రచనలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చింది.

అవార్డుల కంటే ఎక్కువగా, వీరి రచనలు సమాజంపై గణనీయమైన ప్రభావాన్ని చూపించాయి. పురుషాధిపత్య వ్యవస్థ, కుల వివక్ష, జాతీయవాదం, వలస సమస్యలు వంటి అంశాలను ప్రస్తావిస్తూ సామాజిక మార్పును ప్రేరేపించాయి. నూతన ఆలోచనలను వెలుగులోకి తీసుకురావడమే కాకుండా, భారతీయ సాహిత్యానికి కొత్త దారులు సృష్టించాయి.

భారతీయ మహిళా రచయిత్రులు కేవలం కథలు చెప్పడం మాత్రమే చేయలేదువారు భావజాలాన్ని మార్చారు, మూసపద్ధతులను ప్రశ్నించారు, సాహిత్యాన్ని కొత్త కోణంలో రాశారు. ఈ గొంతుకలు తరతరాల పాటు ప్రతిధ్వనిస్తూనే ఉంటాయి.



డాక్టర్.రాధికా రాణి
అసిస్టెంట్ ప్రొఫెసర్,హెడ్ డిపార్ట్ మెంట్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్ మేషన్ సైన్స్
స్.కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్
8074317172



# మీనాక్షి మాట బండమీద గీతనేనా..

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ మాట బండమీద గీత కానున్నదా.. తెలంగాణకు ఆమె వచ్చి వరుసగా సమావేశాలను ఏర్పాటు చేస్తూ బుధవారం 10 ఏళ్లు నుంచి పార్టీ కోసం కష్టపడుతున్న వారికే నామిటేడ్ నామినేటెడ్ పదవులు ఇవ్వడానికి సిద్ధం కావాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసినట్లు మాట్లాడారు. దీంతో సీనియర్ కేడర్లో సంతోషం కనిపిస్తున్నది. ముఖ్యంగా జిల్లాలలో చాలామంది సీనియర్లు నామినేటెడ్ పదవులను నిన్న మొన్న వచ్చినవాళ్లు కొట్టుకునే పోతుంటే ఏమీ చేయలేని పరిస్థితి. ఒకరు సీఎంకు దగ్గర అని మరొక డిప్యూటీ సీఎం దగ్గర అని ఇలా చాలామంది నామినేటెడ్ పదవులను నిన్న మొన్న వచ్చిన వాళ్ళు దంచుకుంటా ఉంటే చూస్తూ ఏమి చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఎమ్మెల్సీ కోటాల విషయంలో కూడా సీనియర్లకే ప్రాధాన్యత ఇవ్వడానికి ఆమె సిఫార్సు చేసినట్లు సమాచారం. పార్టీలో గ్రూపులు లేకుండా పార్టీ అంతర్గత విషయాలను బయట చర్చించకుండా పార్టీ పరువు తీసే విధంగా మాట్లాడకుండా ఉండాలనే లక్ష్యంతో ఆమె ఉన్నారు. పార్టీలో క్రమశిక్షణ ఎంతటి వారికైనా అవసరమనే ఆమె మాటలలో ఆమె మాటలలో స్పష్టంగా కనిపిస్తున్నాయి మీనాక్షి మాట బండమీద గీతలా కనిపిస్తున్నది కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పార్లమెంట్లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కి మీనాక్షి ఎప్పటికప్పుడు ఇక్కడి విషయాలను తెలియజేస్తున్నట్లు సమాచారం మొత్తానికి ఆయా జిల్లాలలో ఉన్న పార్టీలోని గ్రూపుల విషయాలు కూడా ఆమె చాలా క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు కనిపిస్తున్నది ఆమె మాటలలో ఎంతటి సీనియర్ నాయకులైన క్రమశిక్షణ తప్పితే వారిని పార్టీ నుంచి దూరం చేయడానికి వెనుకాడే ప్రసక్తి లేదని ఆది స్థా ను వర్గం ఆదేశాలను తెలంగాణలో వినిపిస్తున్నట్లు కనిపిస్తున్నది చాలామంది కి ఈ విషయాలు మింగుడు పడినప్పటికీ కార్యకర్తలలో మాత్రం నూతన ఉత్సాహం కనిపిస్తున్నది పార్టీకి క్రమశిక్షణకు సంబంధించి ఎవరు అతీతులు కాదనే సమాచారాన్ని ఆమె తన మాటలలో ఇచ్చి పడేస్తున్నది ఎంతో సామాన్య కార్యకర్తగా తెలంగాణకు ఒక రైలులో వచ్చి పార్టీ కార్యాలయంలో అందరినీ కలవడం అందరితో సమయం ఇచ్చి మాట్లాడడం కూడా ఆమె చేస్తున్నారు ప్రతి ఒక్కరిది వింటున్నారు తాను చెప్పేది చెబుతున్నారు మొత్తానికి తెలంగాణ కాంగ్రెస్కు సరైన సమయంలో సరియైన ఇన్చార్జిను పార్టీ నియమించినట్లు చాలా స్పష్టంగా కనిపిస్తున్నది చీటికిమాటికి చిన్న చిన్న విషయాలకు నోరు పారేసుకునే పార్టీలోనే సీనియర్లు ఇప్పటికైనా తమ నోరును అదుపులో పెట్టుకొని అంతర్గత విషయాలను ఓపెన్ గా ప్రెస్ కు వెళ్లి మరి మాట్లాడే వారు కొంత తగ్గుతారని పార్టీలోని క్రమశిక్షణ గల సీనియర్ కార్యకర్తలు భావిస్తున్నారు తమకు ఇప్పుడు న్యాయం జరుగుతుందనే నమ్మకంతో వారంతా ఉన్నారు మీనాక్షి నటరాజన్ ఈ విషయంలో సీనియర్ల జాబితాను కూడా సిద్ధం చేస్తున్నట్లు సమాచారం గా ఏఐసీసీకి విషయాన్ని చెప్పి సిఫార్సు చేసి సీఎం రేవంత్ రెడ్డికి నామినేటెడ్ పదవుల విషయంలో పక్కా ఆదేశాలు జారీ చేయించే అవకాశాలు కనిపిస్తున్నాయి ఏది ఏమైనా సరైన సమయంలో సరియైన తెలంగాణ పార్టీకి ఏఐసీసీ నుంచి మీనాక్షి నటరాజ్ లాంటి నిజాయితీ గల పార్టీకి కమిట్మెంట్తో పనిచేస్తున్న నియమించడం శుభసూచకంగా పేర్కొనవచ్చు మొత్తానికి సీనియర్ కార్యకర్తలలో పార్టీ తీసుకున్న నిర్ణయం పట్ల సంతోషం వ్యక్తం అవుతుంది మీనాక్షి నటరాజన్ నాయకత్వంలో తమకు న్యాయం జరుగుతుందని సీనియర్లు భావిస్తున్నారు.

**ఎమ్మెల్సీ కోటాల విషయంలో కూడా సీనియర్లకే ప్రాధాన్యత ఇవ్వడానికి ఆమె సిఫార్సు చేసినట్లు సమాచారం. పార్టీలో గ్రూపులు లేకుండా పార్టీ అంతర్గత విషయాలను బయట చర్చించకుండా పార్టీ పరువు తీసే విధంగా మాట్లాడకుండా ఉండాలనే లక్ష్యంతో ఆమె ఉన్నారు.**

ఎండి మునీర్,
సీనియర్ జర్నలిస్టు విశ్లేషకులు
9951865223

# సింగరేణి కొంగు బంగారాలు

సింగరేణి గని పనికి మహిళా శక్తి సై .. అంటున్నది. 135 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా కీలక శాఖలకు అధిపతులు వారే అయ్యారు, అవుతున్నారు, సింగరేణి సిఎండి ఎన్ బలరాం మహిళకు పెద్ద పీట వేస్తున్నారు. రాబోయే ఉద్యోగాల్లోనూ పలు రంగాల్లో తొలిసారిగా మహిళకు ప్రాధాన్యం శాతం 6 శాతానికి పెరిగిన మహిళా ఉద్యోగుల ప్రాతినిధ్యం అందుకు పక్కా ఉదాహరణగా పేర్కొనవచ్చు. సింగరేణిలో పని ఏదైనా సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారు యువతులు..ఒక ఐదేళ్ల క్రితం.. సింగరేణిలో ఉద్యోగ ప్రకటన వచ్చినప్పుడు... నోటిఫికేషన్ లో పెద్ద అక్షరాలతో పురుషులకు మాత్రమే అని కనిపించేది. భూ గర్భంలో పని చేయడం, అధిక శారీరక శ్రమ, కష్ట సాధ్యమైన పని ప్రదేశాలు.. ఇంకా అనేక సవాళ్లు ఉంటాయి కాబట్టి మైనింగ్, దాని అనుబంధ విభాగాల్లో కేవలం పురుష అభ్యర్థులకే అవకాశాలు ఇస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో కంపెనీలో పలు కీలక స్థానాల్లో మహిళల పాత్ర అతి తక్కువగా ఉంది.కానీ కానీ ఇప్పుడు సింగరేణిలో 599 పోస్టులకు నోటిఫికేషన్లు విడుదల చేస్తే... అందులో దాదాపు 200 పోస్టులను అతివలే దక్కించుకోబోతున్నారు. ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి... 40 వేల మంది సింగరేణి కార్మికులు, యూనియన్ నాయకులతో సంప్రదింపులు జరిపే కీలక జీఎం పదవీలో మహిళా అధికారి.. 2 వేల మంది అధికారులు పదోన్నతులు, ఇతర సమస్యల పరిష్కార బాధ్యతలు నిర్వర్తించే జీఎం బాధ్యతనూ ఓ అతివే నిర్వర్తిస్తోంది. ఇక 135 ఏళ్ల చరిత్ర ఉన్న కంపెనీకి నిర్దేశించుకున్న విధివిధానాలు, నిబంధనల మేరకు నడిపించే కంపెనీ సెక్రటరీ పాత్రను ఓ మగువే పోషిస్తోంది. కంపెనీలోని 42 వేల మంది ఉద్యోగులు ఆరోగ్య బాగోగులను చూసే వైద్య, ఆరోగ్య శాఖను నడిపించే చీఫ్ మెడికల్ ఆఫీసరూ మహిళే.

కంపెనీలో ఎక్కువ మంది ఉద్యోగులు పనిచేసే బెల్లంపల్లి రీజియన్ లా అధికారిగా కోర్టు కేసులను పరిష్కరించే న్యాయ అధికారిణీ మహిళే కావడం విశేషం. నేడు సింగరేణిలో పలు కీలక విభాగాల్లో ముఖ్య స్థానాల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తూ సింగరేణి లో తామూ రాణించగలమని నిరూపిస్తూ కొత్తగా ఉద్యోగాల్లో చేరబోయే యువతులకు ఆదర్శంగా నిలుస్తున్న సింగరేణి మహిళా ఉన్నతాధికారులపై.. రాబోయే రోజుల్లో సింగరేణి ని నడేపే మహిళా శక్తిపై ప్రత్యేక కథనం.

ఒకప్పుడు సింగరేణి ఉద్యోగాల్లో మహిళల సంఖ్య 1 శాతం కన్నా తక్కువే. ఇక కొన్ని పోస్టుల్లో మహిళల ప్రవేశంపై నిషేధం ఉండేది. ఇంకా చెప్పాలంటే క్లర్కు ఉద్యోగాల్లో కూడా అవకాశం లభించని పరిస్థితులు ఉండేవి. అయితే గనిలో, వనిలో కారా?నాలో ఎక్కడైనా సరే మేమూ పురుషులతో పోటీ పడతామంటూ ఉద్యోగాల్లో మహిళలు పోటీ పడి తమ సత్తా చాటారు. అయితే అధికారుల పోస్టుల విషయంలో మహిళలకు చాలా వరకు ఆంక్షలు ఉండేవి. ముఖ్యంగా మైనింగ్ ఇంజినీర్లుగా, ఎలక్ట్రికల్ ఇంజినీర్లుగా, వెల్ఫేర్ ఆఫీసర్లుగా, ఇంకా పలు రకాల ఉద్యోగాల్లో వారి ప్రవేశం లేదు. కానీ ఇటీవల కంపెనీ విడుదల చేసిన నోటిఫికేషన్లలో మహిళలకూ రిజర్వేషన్లు అమలు చేయడంతో 135 ఏళ్ల కంపెనీ చరిత్రలో తొలిసారిగా మైనింగ్ ఇంజినీర్లుగా, ఎలక్ట్రికల్ ఇంజినీర్లుగా పెద్ద సంఖ్యలో మహిళల ప్రవేశం జరగబోతోంది. అంతరిక్షంలోనూ, సరిహద్దుల్లోనూ సమర్థవంతంగా విధులు నిర్వర్తించే తమకు గనుల్లో చేయడం పెద్ద కష్టమేమీ కాదని నిరూపించేందుకు సిద్ధమయ్యారు. ఇదే సమయంలో దాదాపు 30 సంవత్సరాల క్రితం కంపెనీలో ప్రవేశించిన అతికొద్ది మంది మహిళా అధికారులే ఇప్పుడు సంస్థలో కీలక స్థానాల్లో ఉంటూ నూతనంగా సింగరేణిలో చేరుతున్న మహిళలకు మార్గదర్శకంగా నిలుస్తున్నారు. మరోవైపు కారుణ్య నియామకాల కింద గనుల్లో పనులు చేయడానికి ఇప్పటికే ఉన్నత విద్యావంతులైన వెయ్యిమందికి పైగా మహిళలు సింగరేణి ఉద్యోగాల్లో చేరడం మరో విశేషం. దశాబ్దం క్రితం సింగరేణి ఉద్యోగాల్లో 2 శాతం కూడా లేని మహిళా ఉద్యోగుల సంఖ్య నేడు 6 శాతానికి చేరుకోవడం గమనార్హం. రానున్న రోజుల్లో బొగ్గు ఉత్పత్తి, సీహెచ్‌పీల నిర్వహణ, కంపెనీ వ్యాపార విస్తరణలో భాగంగా చేపట్టే సోలార్, థర్మల్, పంప్డ్ స్టోరేజీ తదితర అనేక ప్రాజెక్టులను విజయవంతం చేసే మహాక్రతువులో మహిళా అధికారులు, ఉద్యోగుల పాత్ర కూడా ఉండబోతోంది. మహిళలకు ప్రవేశం లేని రోజుల నుంచి అతివలకే అగ్రతాంబూలం దక్కే రోజులు రావడం సింగరేణి మహిళా సాధికారతకు నిదర్శనంగా నిలుస్తోంది.





**కవితా నాయుడు, జీఎం(పర్సనల్),**
**ఇండస్ట్రియల్ రిలేషన్స్, పర్సనల్ మేనేజ్‌మెంట్ విభాగం,**

40 వేల మంది కార్మికులు పనిచేసే సింగరేణిలో పారిశ్రామిక సంబంధాలను కాపాడటం, యాజమాన్యం తరఫున యూనియన్లతో సంప్రదింపులు, కార్మిక సమస్యల పరిష్కారం, బదిలీలు ఇతర అన్ని అంశాలను నిర్వర్తించే విభాగం బాధ్యతలను నిర్వర్తించడం జీఎం(పర్సనల్), ఐఆర్, పీఎం బాధ్యత. ఈ పోస్టులో తొలిసారిగా మహిళ అధికారిని నియమించారు. 1990లో మొదటి, చివరి సారిగా మహిళలకు వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టుల్లో అవకాశం ఇచ్చినప్పుడు ఉద్యోగంలో చేరారు. అంచెలంచెలుగా వివిధ గనులు, విభాగాలు, ఏరియాల్లో పని చేసి ప్రస్తుతం ఈ కీలక బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. గతంలో జీఎం(పర్సనల్), ఈఈ, సీఎస్ఆర్‌గాను పనిచేశారు.

**మిస్ నికోలస్ బెనడిక్ట్, జీఎం(పర్సనల్), ఎగ్జిక్యూటివ్ ఎస్టాబ్లిష్‌మెంట్, కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ**

కంపెనీలో పనిచేస్తున్న 2,200 మంది అధికారుల సంక్షేమం, పదోన్నతులతోపాటు కంపెనీ ఏటా వెచ్చించే కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులకు సంబంధించిన కీలక దస్త్రాలను తయారు చేయడం అనుమతులు సకాలంలో వచ్చేలా చూడటం వీరి విధి. అధికారుల పదోన్నతి, డైరెక్టర్ల నియామక ప్రక్రియకు సంబంధించిన కసరత్తులను జాగ్రత్తగా పూర్తి చేసే సున్నితమైన విభాగం బాధ్యతలను మహిళా అధికారులు నిర్వర్తించడమూ తొలి సారే. గతంలో జీఎం(ఎడ్యుకేషన్)గా పనిచేసి సింగరేణిలో సీబీఎస్‌ఈ బోధనను ప్రవేశపెట్టాలన్న సీఎండీ లక్ష్యానికి అనుగుణంగా అనుమతుల ప్రక్రియలోనూ ముఖ్యపాత్ర పోషించారు మిస్ నికోలస్ బెనడిక్ట్. 1990లో ఉద్యోగంలో చేరారు.

**సుజాత, చీఫ్ మెడికల్ ఆఫీసర్**

కంపెనీవ్యాప్తంగా ఉన్న 12 ఏరియా ఆసుపత్రులు, 20కి పైగా డిస్పెన్సరీల నిర్వహణతోపాటు కంపెనీ ఉద్యోగులందరికీ ఆరోగ్య సేవలను అందించే కీలక విభాగం. మహిళా వైద్యాధికారే నేతృత్వం వహిస్తున్నారు. సింగరేణి ఆసుపత్రులను సూపర్ స్పెషాలిటీలుగా మార్చే కంపెనీ లక్ష్యానికి అనుగుణంగా పనిచేస్తున్నారు. కంపెనీ మెడికల్ బోర్డులను సాఫీగా జరిగేలా చూస్తున్నారు శ్రీమతి సుజాత . 30 ఏళ్ల క్రితం ఉద్యోగ బాధ్యతల్లో చేరారు.

**సునీతా దేవి, కంపెనీ సెక్రటరీ :** దేశంలోనే తొలి ప్రభుత్వ రంగ సంస్థ గా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల భాగస్వామ్య సంస్థగా అరుదైన గుర్తింపు ఉన్న సింగరేణి కాలరీస్‌కు ప్రతీ నిర్ణీత వ్యవధిలో బోర్డు సమావేశాలను నిర్వర్తించడం, వార్షిక సర్వ సభ్య సమావేశాలు ఏర్పాటు చేయడం, లాభాల ప్రకటన తప్పనిసరి. ఇందుకోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు సకాలంలో సమాచారం ఇస్తూ సమావేశాలను నిర్వర్తించడం, కంపెనీ విధానాలకు, నిబంధనలకు అనుగుణంగా నిర్ణయాలు జరిగేలా చూస్తూ వాటికి అనుమతులు తీసుకొచ్చే బాధ్యతను శ్రీమతి సునీతా దేవి నిర్వహిస్తోంది. 135 ఏళ్ల చరిత్ర కలిగిన కంపెనీకి తొలి మహిళ కంపెనీ సెక్రటరీ ఈమె కావడం విశేషం.

**శిరీషా రెడ్డి, డీజీఎం(లా) :** సింగరేణిలో ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్న ప్రాంతం బెల్లంపల్లి రీజియన్. ఈ ప్రాంతం నుంచి ఎక్కువ సంఖ్యలో కోర్టు కేసులు ఉంటాయి. ఇలాంటి ప్రాంతంలో కంపెనీకి వ్యతిరేకంగా దాఖలవుతున్న కోర్టు ఆర్జీలపై సకాలంలో కంపెనీ తరఫున అఫిడవిట్లు ఫైల్ చేయించి వాటిలో ప్రతికూల తీర్పులు రాకుండా చూసే కీలక పాత్ర న్యాయ అధికారిదే. ఈ రీజియన్ లోని మూడు ప్రాంతాలైన శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారు శ్రీమతి శిరీషా రెడ్డి. వీరు దాదాపు 20 ఏళ్ల క్రితం కంపెనీలో ఉద్యోగ బాధ్యతల్లో చేరారు.



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

# విద్యాసంస్థల్లో డబ్బు జబ్బు..!!

- హాల్ టికెట్ కోసం పోతే డబ్బులు వసూలు
- పరిగిలో పరీక్షకు దూరమైన విద్యార్థి
- మర్పల్లి మోడల్ స్కూల్లో పరీక్షకు ముందు పైసా వసూల్
- మర్పల్లి మోడల్ స్కూల్ తనిఖీ చేసిన అధికారులు
- విద్యార్థుల నుంచి పైసా వసూల్ చేసింది నిజమే.. కానీ అందుకు కాదు
- విచారణ పేరుతో విద్యార్థులను ఇబ్బంది పెట్టలేం..
- మర్పల్లి మండల విద్యాధికారి అంజలయ్య



**వికారాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 5 (జనం సాక్షి) :** పరీక్షలు రాయడానికి ముందు కొందరు ఇంటర్ విద్యార్థులు తీవ్రంగా టెన్షన్.. టెన్షన్ కు గురి అయ్యారు. హాల్ టికెట్ కోసం పోతే ఆర్థిక ఇబ్బందులు అడ్డొచ్చి ఇంటర్ విద్యార్థి తీవ్ర ఒత్తిడికి లోనై పరీక్ష రాయలేకపోయాడు. ఏం చేయాలో తోచక మరి కొందరు విద్యార్థులు టెన్షన్ పడుతూ పరీక్ష కేంద్రాలకు వెళ్లారు . డబ్బే ప్రధాన ధ్యేయంగా పెట్టుకున్న కొన్ని విద్యాసంస్థలు విద్యార్థుల నుంచి బలవంతపు వసూళ్లకు పాల్పడ్డాయి . వారి నిర్వాహకం కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి వచ్చింది. వికారాబాద్ జిల్లా పరిగి. మర్పల్లి మండల కేంద్రంలో వెలుగులోకి వచ్చింది. పరిగి పట్టణంలోని శ్రీ సాయి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న నాగేష్ అనే విద్యార్థి ఇంటర్ మొదటి సంవత్సరం మొదటి సబ్జెక్టు పరీక్ష రాయలేకపోయారు. కళాశాల యాజమాన్యం ఇంటర్ విద్యార్థి నాగేష్ సకాలంలో ఫీజు చెల్లించని కారణంగా హాల్ టికెట్ ఇవ్వడానికి నిరాకరించింది. ఈనెల 5వ తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం అవుతున్న కారణంగా విద్యార్థి నాగేష్ పరీక్ష ఒక్క రోజు ముందుగా 3000 రూపాయలు ఫీజు చెల్లించాడు. మరో ఐదు వేల రూపాయలు తర్వాత చెల్లిస్తానని కళాశాల యాజమాన్యానికి నమ్మబలికిన ఆ విద్యార్థికి కళాశాల యాజమాన్యం ఇంటర్ హాల్ టికెట్ ఇవ్వలేదు. విధి లేని పరిస్థితిలో ఇంటర్ పరీక్ష మొదటి రోజున అప్పుచేసి కళాశాలకు వెళ్లి 5000 రూపాయలు యాజమాన్యానికి ఫీజు చెల్లించాడు. ఫీజు చెల్లించి కళాశాలకు రెండు కిలోమీటర్ల దూరంలో తుంకుల గడ్డ గురుకుల కళాశాలలో పరీక్ష కేంద్రం ఉన్న కారణంగా అక్కడికి వెళ్లేసరికి 20 నిమిషాల ఆలస్యం జరిగింది. దీంతో పరీక్ష కేంద్రంలోకి అధికారులు ఇంటర్ విద్యార్థి నగేష్ ని పరీక్ష రాయడానికి అనుమతించలేదు. దీంతో విద్యార్థి పరీక్ష రాయలేకపోయాడు. ఫీజు చెల్లించని కారణంగా కళాశాల యాజమాన్యం హాల్ టికెట్ ను అడ్డం పెట్టుకొని విద్యార్థిని తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. కళాశాల యాజమాన్యంపై చర్య తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఇదిలా ఉంటే మర్పల్లి మండల మోడల్ స్కూల్ యాజమాన్యం మరో నిర్వహకానికి పాల్పడింది. ఇంటర్ చదువుతున్న ఒక్కొక్క విద్యార్థి నుంచి డబ్బులు వసూలు చేయడానికి డొనేషన్ బాక్స్ ఏర్పాటు చేశారు. కళాశాల అభివృద్ధి వార్షికోత్సవ సందర్భాన్ని సాకుగా చేసుకొని ఇంటర్ విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేశారు. ఇంటర్ పరీక్ష రాయడానికి ఒకరోజు ముందు విద్యార్థుల నుంచి వసూళ్లకు పాల్పడి హాల్ టికెట్లు జారీ చేశారు. హాల్ టికెట్లు ఇవ్వరు అని భయంతో ఇంటర్ విద్యార్థులు కళాశాల ప్రిన్సిపల్ ప్రమీల ఏర్పాటుచేసిన డొనేషన్ బాక్స్ లో ఒక్కొక్క విద్యార్థి 300 రూపాయలు వేశారు. ఈ విషయమై మీడియా ప్రిన్సిపల్ ను ఇంటర్ విద్యార్థుల వార్షికోత్సవం కళాశాల అభివృద్ధి కోసం విద్యార్థుల నుంచి విరాళంగా డబ్బులు వసూలు చేసినట్లు అంగీకరించారు. ఈ విషయం జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక దేవికి తెలియడంతో విచారణకు ఆదేశించారు. మర్పల్లి విద్యాధికారి అంజిలయ్య ఎంపీడీవో రాజమల్లయ్య తహసిల్దార్ బుధవారం మర్పల్లి మోడల్ స్కూల్ను తనిఖీ చేశారు. అప్పటికే ఇంటర్ పరీక్ష సమయం దగ్గర పడుతున్న కారణంగా ఇంటర్ విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుందని విషయంతో ప్రాథమిక సమాచారాన్ని సేకరించి విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు పంపివేశారు. మోడల్ స్కూల్లో విద్యార్థుల నుంచి డొనేషన్ రూపంలో డబ్బులు వసూలు చేసిన విషయం వాస్తవం అని మండల విద్యాధికారి అంజిలయ్య తెలియజేశారు. పరీక్షల రోజు వార్షికోత్సవం పేరున విద్యార్థుల నుంచి డొనేషన్ల రూపంలో డబ్బులు వసూలు చేయడం ఏమిటని మండిపడ్డారు. విద్యార్థులకు పరీక్షలు ఉన్న కారణంగా మరిన్ని వివరాలు సేకరించలేకపోయామని తెలియజేశారు. పరీక్షలు ఉన్న కారణంగా విద్యార్థులను ఇబ్బంది పెట్టడం సరికాదని ప్రాథమిక విచారణ జరిపి జిల్లా విద్యాధికారికి నివేదిక అందజేస్తామని అన్నారు. ఇదిలా ఉంటే కొత్త గడి గురుకుల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని వైస్ ప్రిన్సిపల్ వేదించడం. నవాబు పేట్ కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలో విద్యార్థులను ఎలుకలు కాటు వేయడం వంటి సంఘటనలు జరిగాయి. విద్యార్థులు పరీక్షలు రాసే ముందు ఇలాంటి సంఘటనలు జరగడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఇలాంటి సంఘటనలు మరోసారి జరగకుండా జిల్లా అధికార యంత్రాంగం బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం..

## యూనిసెఫ్, సమగ్ర శిక్ష అభియాన్ బృంద సభ్యుల సందర్శన



**మల్దకల్, మార్చి 5 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాలను బుధవారం యూనిసెఫ్, సమగ్ర శిక్ష అభియాన్ బృందం పరిశీలించారు.ఇందులో భాగంగా క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు,విద్యార్థుల అభ్యసన స్థాయిలపై అవగాహన మొదలగు అంశాలపై ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో బృంద సభ్యులు ఎం.శ్రావ్య, రవికాంత్,కిషోర్,మండల విద్యాధికారి జి సురేష్, ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పదో తరగతి విద్యార్థులకు దాతల సహాయంతో అల్పాహారం అందించారు. బోర్డు పరీక్షలు వరకు ఉదయం పూట పదవ తరగతి విద్యార్థులకు అందజేయడం జరుగుతుంది.

## తాజ్ బంజారా చెరువు దగ్గర అక్రమ డంపింగ్

- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆగ్రహం

**హైదరాబాద్, మార్చి 5 (జనంసాక్షి) :** బంజారాహిల్స్ రోడ్ నంబర్ 1 లో తాజ్ బంజారా చెరువు దగ్గర కొంతమంది ప్రైవేటు వ్యక్తులు లారీలు ద్వారా మట్టిని డంపింగ్ చేస్తున్నారని సమాచారం అందుకున్న నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి బంజారాహిల్స్ పోలీసులకి మరియు జోనల్ కమిషనర్‌కి సమాచారం అందించారు. దీంతో అక్కడకు చేరుకున్న బంజారా హిల్స్ పోలీసులు దంపింగ్ చేస్తున్న రెండు ట్రిప్పర్లను స్వాదీనం చేసుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ప్రధాన రోడ్డు మీద జీ హెచ్ ఎమ్ సి పార్క్ గేట్ నుంచి లోపలకి వెళ్లి ప్రైవేట్ వ్యక్తులు ఎలా డంపింగ్ చేస్తున్నారు వారికి సహకారం అందిస్తున్న వారు ఎవరు అనే అంశంపై విచారణ చేపట్టాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జోనల్ కమిషనర్ ను ఆదేశించారు.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



**నారాయణపేట జిల్లా బ్యూరో, మార్చి 5 (జనం సాక్షి) :** జిల్లా వికలాంగుల, వయోవృద్ధుల మరియు ట్రాంజెండర్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లాలో మైనార్టీ గురుకుల పాఠశాలలో బుధవారం మాదక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నషా ముక్త్ భారత్ వాలంటీర్లు లక్ష్మీకాంత్, సంధ్య మాట్లాడుతూ గంజాయి వాడటం వల్ల కలిగే నష్టాల గురించి, వాటిని తీసుకుంటే జీవితాలు నాశనం అవుతాయని డ్రగ్స్‌కి దూరంగా ఉండాలని తెలిపారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, మంచిగా చదివి మంచి స్థాయిలో ఉండాలని, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ఖాజా మహబూబ్ ఖాన్, స్కూల్ ఉపాధ్యాయులు అన్వర్ పాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

## జలమండలి మహిళా ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం




**హైదరాబాద్, మార్చి 5 (జనంసాక్షి) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ నేపథ్యంలో.. జలమండలి ఉద్యోగినులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రి, జలమండలి ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన ఈ మెడికల్ క్యాంప్ ను.. ఎండీ అశోక్ రెడ్డి ప్రారంభించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో బుధవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ శిబిరం జరిగింది. ఇందులో 100 మందికి పైగా మహిళా ఉద్యోగులు పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. వీరికి బీపీ, షుగర్, ఈసీజీ, కంటి చూపు, దంత తదితర పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ ఆసుపత్రి వైద్యురాలు డా.ఎం. మాధవి, ఫైనాన్స్ సీజీఎం కేదారేశ్వరి, జలమండలి ఉమెన్స్ మినిస్టీరియల్ స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు శైలజ, జనరల్ సెక్రటరీ బిల్కిస్ బాను, బోర్డు మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

- పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 5 (జనం సాక్షి) :** ప్రశాంత ఇంటర్ పరీక్షలు జరిగాయని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. బుధవారం సంగారెడ్డి ఓల్డ్ బస్టాండ్ సమీపంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల లో ఏర్పాటుచేసిన ఇంటర్ పరీక్షల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బుధవారం నుండి ప్రారంభమైన ఇంటర్ పరీక్షల కోసం 54 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఇంటర్ పరీక్షలలో 34వేల 614 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలలో తాగునీటి వసతి కల్పించడంతోపాటు వైద్య ఆరోగ్య సిబ్బంది, అత్యవసర మందులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవిందరాం, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, సంబంధిత అధికారులు ఉన్నారు.

## అమెరికాలో తెలుగు విద్యార్థి మృతి..

- ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్ళిన గంప ప్రవీణ్
- గన్‌తో కాల్చడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యుల ఆరోపణ



**షాద్‌నగర్, మార్చి 5 (జనంసాక్షి) :** అమెరికాలోని మిల్వాంకి విస్కాన్సిన్ సిటీలో నివాసం ఉంటున్న రంగా రెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోనీ కేశంపేట మండల కేంద్రానికి చెందిన గంపప్రవీణ్ (27) బుధవారం తెల్లవారు జామున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్ళిన ప్రవీణ్ అక్కడ ఎంఎస్ రెండవ సంవత్సరం చదువుతూ పార్ట్ టైంగా స్టోర్ లో జాబ్ చేస్తున్నడు అయితె ప్రవీణ్ నివాసం ఉండే ఇంటి దగ్గర్ లోని బీచ్ వద్ద గన్ తో కాల్చడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## మధ్యాహ్న భోజన పథకంపై విచారణ



**మల్దకల్, మార్చి 5 (జనంసాక్షి) :** జోగులంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండలం పాల్వాయి గ్రామంలోని బుధవారము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై విద్యార్థుల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు మండల తహశీల్దార్ షాహెదా బేగం,ఎంపీడీవో ఆంజనేయరెడ్డి,ఎంఈఓ జి సురేష్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వి నరేష్ సందర్శించి విచారణ చేపట్టారు.ముగ్గురు సభ్యుల కమిటీ విచారణ అనంతరం మండల తహశీల్దార్ మాట్లాడుతూ వంట ఏజెన్సీ వారికి షోకాజ్ నోటీసు ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనము గుడ్డు పౌష్టికాహారం కూరగాయలతో మధ్యాహ్నం భోజనాన్ని అందించాలని ఆమె ఏజెన్సీ ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యత లేని ఆహారాన్ని అందిస్తే వంట ఏజెన్సీ రద్దుచేసి ఇతరులకు అప్పగిస్తామని ఆమె హెచ్చరించారు.నీళ్ళచారుతో మధ్యాహ్న భోజనము అందిస్తున్నారని విద్యార్థులే అధికారులకు ఫిర్యాదులు చేయడంతో అధికార యంత్రాంగం బుధవారము పాఠశాలలను సందర్శించి విచారణ చేపట్టారు.

## ఆందోళనకు దిగిన ఫుట్‌పాత్ వ్యాపారులు

- ఫుట్‌పాత్ వ్యాపారులపై త్వరలో నిర్ణయం తీసుకుంటాం
- మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, ఎస్ఐ శివానందం



**తూప్రాన్, మార్చి 5 (జనం సాక్షి) :** తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో రహదారికి ఇరువైపులా ఉన్న ఫుట్ పాత్ వ్యాపారస్తులు తమకు ఫుట్పాత్ వ్యాపారం చేసుకోవడానికి అనుమతించాలని లేదా వేరే స్థలం చూపించాలని కోరుతూ బుధవారం రోజున మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు కొన్ని సంవత్సరాల నుండి ఫుట్పాత్ను అడ్డాగా చేసుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్నారని మున్సిపల్ అధికారులు, పోలీస్ బృందం ఫుట్ పాస్ ఆక్రమణ చట్టరీత్యా నేరమని ఇకమీదట ఫుట్ పాత్ ఆక్రమించరాదని సబ్ ఇన్స్పెక్టర్ శివానందం హెచ్చరికలను జారీ చేశారు. మున్సిపల్ కమిషనర్ గతంలో నోటీసుల ద్వారా హెచ్చరికలు చేసినప్పటికీ ఎలాంటి మార్పు రాలేదు. ఫుట్ పాత్ వ్యాపారుల వలన దుకాణా దారులకు అమ్మకాలు తప్పి నష్టాల పాలవుతున్నామని వారిని తొలగించాలని కొందరు వ్యాపారస్తులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. మరి కొందరు వ్యాపారులు దీనిని అదునుగా చేసుకొని ఫుట్పాత్ను అద్దెలకు ఇస్తూ డబ్బులు గడుస్తున్నారు. దీంతో దుకాణాలలో వ్యాపారాలు చేసేవారు వ్యాపారం నడవక నష్టాల పాలవుతున్నారు. ఫుట్పాస్ వ్యాపారస్తులు మాకు ప్రత్యేకమైన షెడ్లను ఏర్పాటు చేసి ఇవ్వాలని గత కొంతకాలంగా మేము ఫుడ్ పాస్ పైన వ్యాపారాలు చేసుకునే జీవనం కొనసాగిస్తున్నామని ఇప్పుడు ఏకంగా అక్కడ నుండి తీసివేయమంటే మేము ఎక్కడికి వెళ్లి జీవిస్తామని వారు మున్సిపల్ కమిషనర్ను నిలదీశారు. మాకు ఏదో ఒక వ్యాపార సముదాయాన్ని కేటాయించాలని వారు కోరారు. ఫుట్ పాత్ అక్రమణ వ్యాపార విషయంపై గతంలో తొలగించాలని ఫిర్యాదులు వచ్చాయని ఎస్ఐ శివానందం తాను చర్చించి ట్రాఫిక్కు అంతరాయం కలవకుండా వ్యాపూరులకు అడ్డుగా ఉండకుండా తగు చర్యలు తీసుకోనున్నట్లు తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు.

## ప్రోత్సాహం ఉంటే విద్యార్థులు అద్భుతాలు సృష్టిస్తారు


- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి, మార్చి 5 (జనంసాక్షి) :** అభిరుచి కలిగిన అంశాల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తే వారికి అద్భుతాలు సృష్టిస్తారని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హితవు పలికారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సి.వి.రామన్ ట్యాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్.మురళీధర్ ఆధ్వర్యములో విద్యార్థులు నిర్వహించిన వైద్య, విజ్ఞాన ప్రదర్శన చూపరులను అబ్బుర పరిచింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రదర్శనను ప్రారంభించి చిన్నారులను ఆశీర్వదించారు. విద్యార్థుల సృజనాత్మకతను చూసి ఆయన మురిసిపోయారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతులను,వృత్తి నైపుణ్యాలను, ఆధునిక కాలంలో నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న పలు అంశాలను విద్యార్థులు కన్నులకు కట్టినట్లు రూపొందించడం అభినందనీయం అన్నారు. వివిధ విభాగాలలో విద్యార్థులు రూపొందించిన అంశాల పట్ల వారికున్న నైపుణ్యాలను తెలియజేసాయని అన్నారు. ఇంత గొప్పగా వైద్య విజ్ఞాన ప్రదర్శన నిర్వహించిన స్కూల్ యాజమాన్యాన్ని,అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్,మాజీ కౌన్సిలర్లు నందిమల్ల అశోక్, కంచ రవి, ప్రేమ్ నాథ్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు శివ, లక్ష్మణ్, స్కూల్ మేనేజ్ మెంటు ప్రతినిధులు డాక్టర్. మురళీధర్,డాక్టర్. శారద,డాక్టర్.హరికృష్ణ,డాక్టర్. ప్రత్యూష, డాక్టర్ సిద్ధార్థ, డాక్టర్.మౌనిక,సత్తార్ సార్,నవీన్ కుమార్,షబానా మేడం, జనజ్వాల. రాధాకృష్ణ,గంధం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణ హెూంగార్డులను స్వరాష్ట్రానికి బదిలీ చేయాలి

- ఏఐవైఎఫ్ బృందం హెూంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి వినతి
- ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్



**మహబూబ్‌నగర్, మార్చి 5 (జనంసాక్షి) :** ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణ హెూంగార్డులను స్వరాష్ట్రానికి బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో హెూంగార్డుల పక్షాన తెలంగాణ సచివాలయంలో హెూంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి,ఐపీఎస్ రవి గుప్తాకు ఏఐవైఎఫ్ బృందం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్లకంటి శ్రీకాంత్ మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాలుగా తెలంగాణ స్థానికతకు చెందిన హెూంగార్డులు ఆంధ్రప్రదేశ్ లో విధులు, తెలంగాణలో, ఆంధ్రప్రదేశ్ హెూంగార్డులు పనిచేస్తున్నారన్నారు. తెలంగాణ స్థానికతకు చెందిన హెూంగార్డులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సెలక్ట్ అయినారు. రాష్ట్ర విభజన జూన్, 2014 తరువాత వారంతా ఆంధ్రప్రదేశ్‌లో ఉండిపోయారని, అన్ని ప్రభుత్వ శాఖలలో ఉద్యోగులను వారి స్థానికత ప్రకారం మార్చడం జరిగినా, హెూంగార్డులను మార్చలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, తెలంగాణకు చెందిన హెూంగార్డులు పనిచేస్తున్నారని, ఆ కుటుంబాలు తెలంగాణలో ఉన్నాయన్నారు. దీనివలన వారు ఉద్యోగం ఆంధ్రప్రదేశ్‌లో, కుటుంబం తెలంగాణలో ఉండటంవలన, మానసికంగా, కుటంబపరంగా, డ్యూటికి హాజరుకావడానికి, రవాణాపరంగా, ఆర్థికంగా సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. హెూంగార్డుల తల్లితండ్రులు వృద్దాప్యంలో ఉండటం వలన, వారి బాగోగులు చూసుకోలేకపోతున్నారన్నారు. కొంతమంది పిల్లలు ఆంధ్రప్రదేశ్ లో విద్యను కొనసాగిస్తున్నారని. వారు భవిష్యత్తులో తెలంగాణ స్థానికతను కోల్పోవలసి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్ర విభజన జూన్ 2014 నుంచి దాదాపుగా ‘11’ సంవత్సరాలుగా స్వరాష్ట్రాలకు వెళ్ళాలని ఎదురుచూస్తున్నా, వారి సమస్యలను పరిష్కరించడంలో పాలకులు విఫలం చెందారని వాపోయారు. గతంలో తెలంగాణ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ కు హెూంగార్డ్స్ బదిలీ చేయడానికి అభ్యంతరం లేదని తెలిపినా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాలయాపన చేసి స్పందించలేదన్నారు. తెలంగాణ హెూంగార్డులకు మద్దతుగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ లకు, పోలీసు ఉన్నతాధికారులకు వినతిపత్రాలు ఇస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. సత్య ప్రసాద్,ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆర్. బాలకృష్ణ పాల్గొన్నారు.

## నీరు విడుదల చేయాలంటూ రైతుల ధర్నా



**• జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం**

**గద్వాల్ రూరల్, మార్చి 5 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల నియోజకవర్గంలోని కేటిదొడ్డి మండలం నందు వివిధ గ్రామాలకు చెందిన రైతులు ర్యాలంపాడు రిజర్వాయర్ 104 ప్యాకేజీ కాల్వ కింద పంట పొలాలకు సాగునీరు విడుదల చేయాలంటూ ధరూర్ గద్వాల జాతీయ రహదారిపై ధర్నా చేశారు. అనంతరం గద్వాల జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేటీదొడ్డి మండలంలోని గువ్వలదిన్నె,కొండాపురం వివిధ గ్రామాలకు చెందిన రైతులు తమ పంట పొలాలు ఎండిపోయే స్థితిలో ఉన్నందున వార బంది పద్ధతిన సాగునీరు అందించి ఆదుకోవాలని ఎకరాకు 30 వేల నుండి 40 వేల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. 2000 ఎకరాలలో పంటలు ఎండిపోయే దిశలో ఉంది.కుటుంబాలు అప్పుల పాలయే దుస్థితి ఏర్పడిందని వాపోయారు. ప్రభుత్వం సాగునీరు అందించకపోతే కుటుంబాలు ఆత్మహత్యలకు పాల్పడే అవకాశం ఉందని వాపోయారు.వారబంది పద్ధతి ప్రకారం అయినా సాగునీరు అందించి పంట పొలాలను కాపాడి రైతుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పక్కాగా అమలు

**• జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 5 (జనం సాక్షి) :** జిల్లాలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌తో విద్యాబోధన కార్యక్రమం పక్కాగా అమలు చేయడం జరుగుతుందని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్ జిల్లా మాసాయిపేట మండలంలో బుధవారం కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌తో విద్యాబోధన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో విద్యాబోధన కార్యక్రమం గురించి కలెక్టర్ విద్యార్థినీ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 06 ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో విద్యాబోధన కార్యక్రమం అమలు జరుగుతున్నట్లు వివరించారు.తెలుగు, చదవడం, ఇంగ్లీషులో చదవటం మరియు మాట్లాడడం, గణితంలో ఆడిషన్స్, సబ్‌ట్రాక్షన్స్, మల్టిప్లికేషన్, డివిజన్స్ లలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించి తప్పొఒప్పులను సరి చేసుకుంటూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో విద్యాబోధన అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాథమిక పాఠశాలలో అమలు సత్ఫలితాలు దిశగా ముందుకు పోతుందని ఈ స్పందనను దృష్టిలో పెట్టుకొని వచ్చే సంవత్సరం మరిన్ని పాఠశాలల్లో అమలు జరిగేలా చర్యలు చేపడతామన్నారు. ఫౌండేషన్ లెర్నింగ్ వారికి సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే దృఢ సంకల్పంతో ముందుకు పోతున్నట్లు కలెక్టర్ వివరించారు. అనంతరం కలెక్టర్ అంగన్వాడి సెంటర్‌ను పరిశీలించారు. చిన్నారులందరికీ నాణ్యమైన పౌష్టికాహారం అందజేయాలని ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీలలో చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందించాలని కోరారు. అంగన్వాడీల్లో తరగతి గదులు చిన్నారులను ఆకర్షించే విధంగా ఉండాలన్నారు. చిన్నారులకు అధిక సంఖ్యలో ఆటవస్తువులు, బొమ్మలు అందుబాటులో ఉంచాలన్నారు. పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలి. వంటకు నాణ్యమైన సరుకులను కూరగాయలను మాత్రమే వినియోగించాలన్నారు. అంగన్‌వాడీ చిన్నారుల స్వచ్ఛమైన తాగునీరు అందివ్వాలన్నారు. మరుగుదొడ్లను శుభ్రంగా ఉండాలన్నారు. అంగన్వాడీ పరిసరాలలో దోమలు వ్యాపించకుండా చెత్తను శుభ్రపరచాలి. చిన్నారులకు ఆటపాటలతో కూడిన చదువును నేర్పించాలని చెప్పారు. అన్ని రకాల రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలన్నారు. గర్భిణుల ఆరోగ్య స్థితిని పర్యవేక్షిస్తూ పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని సూచించారు. చిన్నారుల తల్లిదండ్రులతో నెలవారీగా సమావేశాలు ఏర్పాటు చేసి పిల్లల ఆరోగ్య స్థితిని తెలుసుకోవాలని సూచించారు. ఎత్తు, బరువు వివరాలకు సంబంధించిన చిన్నారుల రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగులు సామాజిక సేవలందించాలి

**• మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**వనపర్తి, మార్చి 5 (జనంసాక్షి) :** ప్రభుత్వ సర్వీసుల నుంచి విరమణ అనంతరం విశ్రాంత ఉద్యోగులు సామాజిక సేవలు అందించాలని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సూచించారు. ఇటీవల రిటైర్ అయిన ఉపాధ్యాయుడు బి.కృష్ణయ్యను బుధవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. నిరంజన్ రెడ్డి వెంట బి.ఆర్.ఎస్ నాయకులు నందిమల్ల అశోక్,చెన్నారెడ్డి, ప్రేమ్‌నాథ్ రెడ్డి,వెంకటేష్ గౌడ్,శివ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బర్రె దూడపై చిరుత దాడి



**మద్దూరు, మార్చి 5 (జనం సాక్షి) :** నారాయణపేట జిల్లా మద్దూరు మండలం మొమినాపూర్ గ్రామ శివారులో చిరుత పులి దాడిలో బర్రెదూడ మృతి చెందిందని గ్రామస్తులు తెలిపారు. మోమినాపూర్ గ్రామానికి చెందిన రైతు గూళ్ళ హనుమంతు తన పొలం దగ్గర మంగళవారం రోజు రాత్రి మిగతా పశువులతోపాటు బర్రె దూడను కట్టేసి ఇంటికి వచ్చాడు. బుధవారం రోజు ఉదయం తన పొలం దగ్గరికి వెళ్లి చూడగా చిరుత పులి దాడిలో తన బర్రెదూడ మృతి చెందిందని రైతు తెలిపాడు. దీనితో మోమినాపూర్ గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు.

## పేదల ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్ చేయూత



**శివ్వంపేట, మార్చి 5 (జనంసాక్షి) :** సీఎంఆర్ఎఫ్ అట్టడుగు వర్గాల పేదలు ఉన్నతమైన వైద్యం పొందడానికి చేయూతగా నిలుస్తుందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కే. పాపమ్మ హైదరాబాద్ నగరం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శాసన సభ్యురాలు సునీతా లక్ష్మారెడ్డి సహకారంతో ఆమె ఆపరేషన్ నిమిత్తం మంజూరైన రెండు లక్షల రూపాయల ఎల్వోసీ పత్రాన్ని భాదిత కుటుంబసభ్యులకు బుధవారం ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతుందని, పేదలు ఎటువంటి అనారోగ్యనికీ గురైన వైద్యం చేసుకోవడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ సమయంలో ఆమె వెంట నాయకులు అశోక్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## బాలల హక్కుల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ పెట్టాలి

**• బాలల రక్షణ చట్టాల గోడ పత్రిక ఆవిష్కరణ**



**వనపర్తి, మార్చి 5 (జనంసాక్షి) :** వనపర్తి జిల్లా పరిధిలోని ఏదుల మండల కేంద్రంలో బాలల సంరక్షణకు సంబంధించిన పలు చట్టాల గోడపత్రికను బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బాలల పరిరక్షణ విభాగం సంరక్షణ అధికారి సురేందర్ మాట్లాడుతూ.. బాల్య వివాహ నిరోధక చట్టం 2006, కేంద్రీయ దత్తత వనరుల సంస్థ ద్వారా పిల్లలను దత్తత తీసుకోవడానికి మార్గాలు, విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం 0 నుండి 14 సంవత్సరాలలోపు వయస్సు గల పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యా హక్కు అందించడం, బాలల న్యాయ చట్టం 2017 ప్రకారం 0 నుండి 18 సంవత్సరాల వయసు గల పిల్లల రక్షణ గురించి తెలిపే చట్టాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. 1956 మానవ అక్రమ రవాణా నివారణ చట్టం, 1994 గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ నిషేధ చట్టం ,1986 బాల కార్మిక నిరోధక చట్టం, పిల్లలపై జరిగే లైంగిక నేరాలు నుండి రక్షించే చట్టం 2012 వంటి వాటి గురించి విస్తృత ప్రచారం చేయడానికి ప్రభుత్వాలు సంకల్పించాయని అన్నారు. మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ మాచర్ల రాములు, తహసిల్దారు మల్లికార్జున మాట్లాడుతూ బాలల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, 18 సంవత్సరాలు దాటకుండా అమ్మాయికి, 21 సంవత్సరాలు దాటకుండా అబ్బాయికి వివాహం చేయరాదని, ఎక్కడైనా బాల్యవివాహము జరుగుతున్నదని తెలిస్తే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వారిపై కేసు నమోదు చేయబడుతుందని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని, చదువు మధ్యలో ఆపేయకుండా చూడాలని, పిల్లల్ని పనిలో పెట్టుకోవడం కూడా నేరమని తెలియజేశారు. బాలలపైన ఎవరు లైంగిక వేధింపులకు పాల్పడవద్దని అలా చేసినవారికి పోక్సో చట్టం ప్రకారంగా చర్యలు తీసుకుంటారని తెలిపారు. పిల్లలకు సంబంధించి ఎటువంటి సమస్యకైనా చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098కి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ భాస్కర్ రెడ్డి, సూపరింటెండెంట్ అరుణ, జూనియర్ అసిస్టెంట్లు భరత్, తిరుపతయ్య, పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర,ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానికులకు గతంలో మాదిరిగానే టోల్గేట్ పాసులు ఇవ్వాలి



**తూప్రాన్, మార్చి 5 (జనం సాక్షి) :** గతంలో టోల్గేట్ వద్ద స్థానిక వాహనదారులకు ఎలా పాసులు ఇచ్చారు ఇప్పుడు అదేవిధంగా ఇవ్వాలని టోల్గేట్ నిర్వహకులకు మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. తూప్రాన్, మనోహరాబాద్ మండల లారీ అసోసియేషన్ సభ్యులు బిజెపి నాయకులు తూప్రాన్ పట్టణ అధ్యక్షుడు జానకిరామ్ గౌడ్ లారీ అసోసియేషన్ సభ్యులు తూప్రాన్ మనోహరాబాద్ పరిధిలో గల ప్లాజా వాహనాల సమస్యల పై ఎంపీ రఘునందన్ రావు దగ్గరికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి టోల్గేట్ కాంట్రాక్టర్ తో ఫోన్లో మాట్లాడారు టోల్ ప్లాజా అధికారులతో మాట్లాడుతూ ఇంతకు ముందుకు ఉన్న టోల్ కాంట్రాక్టర్ లోకల్ పాస్‌ల నుంచి ఎలాగైతే నడిపించార అలాగ కొత్త కాంట్రాక్ట్ పాసులు ఇవ్వాలని టోల్ అధికారులతో మాట్లాడారు ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ సభ్యులు లారీ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆకుల శ్రీనివాసరావు మనోరాబాద్ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ అసెంబ్లీ కన్వీర్ సాయిబాబా జిల్లా కౌన్సిల్ సభ్యులు నరేందర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో ముదిరాజ్‌లు

**• కులగణనతో అధికారికంగా వెల్లడి**
**• ముదిరాజ్ కృతజ్ఞతా సభలో ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి**



**మఖ్తల్, మార్చి 5 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారి కులగణన సర్వే అధికారికంగా జరిపి ముదిరాజ్ లే అత్యధికం అని అధికారికంగా తేల్చి చెప్పారని, సర్వే చేపట్టిన సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ అధిష్టానం రాహుల్ గాంధీ, సోనియా గాంధీ లకు ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ధన్యవాదాలు తెలిపారు. శంషాబాద్‌లో నిర్వహించిన ముదిరాజ్ కృతజ్ఞతా సభలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తోపాటు ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నీలం మధు ముదిరాజ్, కాసాని వీరేశ్ ముదిరాజ్, ఇతర నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వానికి ముదిరాజ్ ల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ముదిరాజ్‌ల సంఖ్యను అధికారికంగా ప్రకటించి, రాజకీయాలలో వారి శాతానికి తగ్గట్టు సీట్లను కేటాయిస్తామని తెలియజేసినందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్ లకు పెద్ద పీట వేస్తున్నదని, ముదిరాజ్ సోదరులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అందుకు గాను పలు ముదిరాజ్ సభలకు ఒక్క పిలుపుతో వేలాదిగా ముదిరాజ్ లు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నేతలు వెంకటేష్, అందే బాబయ్య, కోళ్ళ వెంకటేష్, ముదిరాజ్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## పరిశ్రమలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

**• మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**



**చిన్నశంకరంపేట, మార్చి 5 (జనంసాక్షి) :** యువతకు ఉపాధి మొదటి ప్రాధాన్యత కల్పించాలని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు అన్నారు మండలంలోని రుద్రారం గ్రామ శివారులో శంకరంపేట నుండి సూరారం రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రాజ్ ఐరన్ స్టీల్ పరిశ్రమ ను మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ కిషన్ అగర్వాల్ బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటు వల్ల గ్రామాల అభివృద్ధి చెందుతాయి అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సాన సత్యనారాయణ మాజీ సర్పంచులు రాజిరెడ్డి, లక్ష్మణ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగా నరేందర్, సొసైటీ మాజీ చైర్మన్ గోపాల్ రెడ్డి, శ్రీమాన్ రెడ్డి, జీవన్, మోహన్ నాయక్, మాజీ సర్పంచ్ పవన్ గౌడ్, మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, రాంచందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## క్రమబద్ధీకరణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 5 (జనం సాక్షి) :** అనధికార ప్లాట్లు, లే అవుట్లు క్రమబద్ధీకరణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. మంగళవారం సాయంత్రం అడ్లూరు గ్రామ శివారులోని మున్సిపల్ వార్డు నెంబర్ 19 లోని సర్వే నెంబర్ 525 లో గల ప్లాట్లను మున్సిపల్, ఇరిగేషన్, రెవిన్యూ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూముల క్రమబద్ధీకరణ పథకం క్రింద దరఖాస్తు చేసుకున్న వారు 25 శాతం రాయితీతో డబ్బులు చెల్లిస్తే సదరు ప్లాట్లను పరిశీలించి నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలో దరఖాస్తు చేసుకున్న అర్జి దారులు రాయితీ రుసుమును చెల్లించి క్రమబద్ధీకరణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి గిరిధర్, రెవిన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 10 సంవత్సరాల వేతనాలు ఇప్పించి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలి

**• కార్మిక నాయకుల డిమాండ్**



**బోధన్, మార్చి 5 (జనంసాక్షి) :** కార్మికులకు రావాల్సిన 10 సంవత్సరాల వేతన బకాయిలను అందించి కార్మికులను ఆదుకోవాలని కార్యక్రమం కార్మిక నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఫ్యాక్టరీ ఎదుట ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ డిసెంబర్ 23 2015 రోజున అర్ధ రాత్రి అక్రమ లే ఆఫ్ చేసి కార్మికుల కుటుంబాలను రోడ్డు పాలు చేసి చీకటి రోజు మిగిల్చిందన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ నీ ఓపెన్ చేస్తామని కార్మికులను ఆదుకుంటామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎంఎల్ఏ సుదర్శన్ రెడ్డి ఇప్పటి వరకు 15 నెలలు దాటుతున్నా కార్మికుల వేతనాలు ఇప్పించలేకపోవడంతో పాటు ఫ్యాక్టరీ రీ ఓపెన్ చెయ్యలేదన్నారు. ఇకనైనా కార్మికులకు రావలసిన వేతన బకాయి వేతనాలు ఇప్పించి కార్మికులను ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం వేసిన కమిటీ సాధ్యాసాధ్యాలు కమిటీ కాదు అది కాలయాపన కమిటీ అని భావిస్తున్నామని, అదేవిధంగా గతంలో హైదరాబాద్ ప్రజా భవన్‌కి రెండు సార్లు వెళ్ళినా సీఎం రేవంత్ రెడ్డి కలవలేదు ,అక్కడ ఉన్న చిన్నా రెడ్డిని కలసి రావడం జరిగిందన్నారు. రేపు జరిగే మంత్రివర్గ సమావేశంలో ఐనా కార్మికుల బకాయి వేతనాలు చెల్లింపుల నిర్ణయం తీసుకోవాలని లేనీ యెడల త్వరలో జరిగే అసెంబ్లీ సమావేశాలలో అసెంబ్లీకి వెళ్లి కార్మికుల అందరం సీఎం రేవంత్ రెడ్డికి మా బాధలను విన్నవించి తదుపరి అక్కడ ఉన్న ఎంఎల్‌ఏల అందరికీ మా బాధలను వినతి పత్రం రూపంలో అందరి చెప్పుకుంటామన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ పైన ఒక నిర్ణయం తీసుకోవాలని కార్మికులకు రావలసిన వేతన బకాయి ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు ఉపేందర్, నాగుల రవిశంకర్ గౌడ్, బాలకృష్ణ, ఈరవేని సత్యనారాయణ శ్రీనివాస్, రాంబాబు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మరో అంతర్జాతీయ సదస్సుకు డాక్టర్ కృష్ణమూర్తి



**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 5 (జనం సాక్షి) :** ఈ నెల 6 నుండి 9వ తేది వరకు గోవాలో జరిగే అంతర్జాతీయ న్యూరో సదస్సుకు ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ కృష్ణ మూర్తికి ఆహ్వానం అందింది. కేకి ఈ తురాల్ నిర్వహించనున్న ఈ సదస్సులో ఆయన ప్రసంగించనున్నారు. సదస్సులో "న్యూరో సర్జరీలో అనుకోకుండా వచ్చే సవాళ్లు - వాటి పరిష్కార మార్గాలు" అనే అంశంపై ప్రసంగించనునట్టు తెలిపారు. సంగారెడ్డి జిల్లా నుండి పలు సందర్భాలలో అంతర్జాతీయ వేదికలపై ప్రసంగించిన ఆయనకు మరోసారి గోవాలో ప్రసంగించే అవకాశం దక్కింది. వీటి వల్ల వేలాది మందికి అంతర్జాతీయ ప్రమాణాలతో చికిత్స విధానం అందిస్తున్నారు. ప్రణాళికాబద్ధమైన వైద్యుల ట్రైనింగ్ ప్రోగ్రాం, అత్యాధునిక చికిత్సా సేవా విభాగం తదితర మెడికల్ అండ్ సైంటిఫిక్ కార్యక్రమాలపై వివరించేందుకు ఈ సదస్సు తోడ్పాడుతుందన్నారు. అంతర్జాతీయ సదస్సుకు వెళ్ళను సంగారెడ్డి హెూప్ న్యూరో కార్డియాటిక్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమూర్తికి పలువురు అభినందించారు.

# ఇళ్ల స్థలాల కోసం టీడబ్ల్యూజేఎఫ్ ఒంటరి పోరాటం

- జిల్లావ్యాప్తంగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలకోసం కృషి
- 10న ఖమ్మంలో సభ్యత్వ నమోదు ప్రారంభం
- పదవులకు రాజీనామా చేశాకే కొత్త వారి చేరిక
- సొసైటీ త్రీమన్ కమిటీ నుంచి వైదొలగాలని నిర్ణయం
- ఫెడరేషన్ జిల్లా కమిటీ సమావేశంలో తీర్మానం



**ఖమ్మం, మార్చి 5, (జనం సాక్షి) :** జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలు కోసం ఒంటరిగా పోరాడాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ నిర్ణయించింది. మంచికంటి ఫంక్షన్ హాలులో సంఘం జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నెల పదో తేదీ నుండి సభ్యత్వ నమోదు ప్రారంభం అవుతుంది. యూట్యూబర్లు మినహా ఆర్ ఎన్ ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలవారికి, అక్రిడిటేషన్ కార్డు లేకున్నా సీనియారిటీ ఉన్న ఇండిపెండెంట్ జర్నలిస్టులకు సంఘం సభ్యత్వం ఇవ్వాలని రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకుందని రాష్ట్ర బాధ్యులు, జిల్లా ఇంఛార్జి రాజశేఖర్ తెలిపారు. ఇతర యూనియన్ల నుండి చేరేవారు ముందుగా తమ పదవులకు రాజీనామా చేసి రావాలన్నారు. ఎవరికీ ముందుగా పదవులు హామీ ఉండదన్నారు. సభ్యత్వ నమోదు ప్రారంభం రోజు రాష్ట్ర నాయకత్వం హాజరు అవుతుందని, సభ్యత్వ నమోదు కార్యక్రమం అన్ని మండలాల్లో కూడా విజయవంతం చేసేందుకు జిల్లా కమిటీ సభ్యులు అందరూ శక్తి మేరకు పని చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సొసైటీల ద్వారా ఇళ్ళ స్థలాలు వచ్చే అవకాశం లేని దృష్ట్యా.. ఖమ్మం నగరంలో జర్నలిస్టులకు న్యాయం జరిగేలా ఫెడరేషన్ తరపున ఒంటరిగానే కృషి చేయాలని నిర్ణయించారు. ఇకపై స్థంభాద్రి సొసైటీ తరపున కానీ, ఇతర యూనియన్లతో కలిసి పోకూడదని నిర్ణయించారు. సొసైటీలో సంఘం తరపున ఉన్న పదవులను వదులుకోవాలని తీర్మానం చేశారు. ఉమ్మడి ఉద్యమాలకు రాష్ట్ర కమిటీ పిలుపు ఇచ్చిన సందర్భాలలో మాత్రమే అన్ని యూనియన్లతో కలిసి పనిచేయాలని నిర్ణయం చేశా రు. సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పల్లా కొండలరావు, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు తేనె వెంకటేశ్వర్లు, చీనేని బాలకృష్ణ, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, జక్కంపూడి కృష్ణ, మోహన్ రావు, నాగుల్ మీరా, బంకా వెంకటేశ్, వీసారపు అంజయ్య, బోయినపల్లి అంజయ్య, విష్ణు, కందికొండ శ్రీనివాసరావు, నారాయణ, శివారెడ్డి, శ్రీధర్, పాల్గొన్నారు.



# ప్రమాదకరంగా కోళ్ల ఫారాలు

- కోళ్ల పారాల నుంచి భరించలేని దుర్గంధంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు
- ఉక్కిరి బిక్కిరి అవుతున్న గ్రామాలు

**తలకొండపల్లి మార్చి05(జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని వెంకట్రావు పేట,బల్సులపల్లి,కొలికి రాళ్ల తండా,కోరింతకుంట తండా,గ్రామ శివార్లలోని పచ్చని పచ్చని పంట పొలాల్లో షాలిమార్ లిమిటెడ్ కంపెనీ వారు నిర్మించిన కోళ్ళ ఫారాల నుంచి భరించలేని దుర్గంధం వెలువడుతున్నది.అయినా ఈ సమస్యను కోళ్ల ఫారం యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.మంగళవారం బల్సుల పల్లి గ్రామ ప్రజలు స్థానిక నాయకులతో కలిసి కోళ్ల పారాలపై చర్యలు తీసుకోవాలని స్థానిక తహసిల్దార్ నాగార్జున,ఎంపిడీఓ శ్రీకాంత్,ఎస్సై శ్రీకాంత్,లకు పిర్యాదు చేసారు.ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ..బల్సులపల్లి గ్రామపంచాయతీ పరిదిలో సర్వే నెం.105/పి,106/పి,154/పి లో శాలిమార్ హచరీస్ లిమిటెడ్ వారు ఇప్పటికే 8 కోళ్ళ పారాలను బల్సులపల్లి గ్రామానికి అనుకొని ఉన్న భూములలో నిర్మించి ప్రజలను ఇబ్బంది పెడుతున్నట్లు వారు పేర్కొన్నారు.నూతనంగా మరో కొన్ని కోళ్ళ ఫాంరాలను నిర్మాణం చేపడుతున్నారనీ గ్రామస్థులు తెలిపారు.కోళ్ల పారాల నుంచి దుర్గంధం వేద జల్లతుండడంతో చుట్టుపక్కల ఉన్న పొలాల్లో వ్యవసాయ పనులు చేసుకోలేకపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదే సమయంలో గ్రామాల్లో చిరు వ్యాపారులు విక్రయించే తిను బండారాలపై ఈగలు వాలుతుండడంతో వాటిని తిన్న చిన్నారులు ప్రజలు అస్వస్థతకు గురవుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారునిబంధన మేరకు నెలలో మూడుసార్లు గ్రామాల్లోని వీధుల్లో దోమలు,ఈగలు,ప్రబలకుండా ప్యాకింగ్ చేయాల్సి ఉంది.ఫౌల్ట్రి ఫామ్ యజమానులు ఈ విషయమై నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు.వర్షాకాలంలో ఈ కోళ్ళపారం నుండి వచ్చే దుర్వాసన అందులో ఉండే ఈగల వలన బల్సులపల్లి, వెంకట్రావుపేట,కొలికి రాళ్ల తండా,కోరింతకుంట తండా,గ్రామ ప్రజలు అనారోగ్యానికి గురి అవుతున్నారని తెలిపారు.గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్నా సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి కోళ్ల ఫారాలపై చర్యలు తీసుకోవాలని అధికారులను గ్రామస్థులు కోరారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు,రాథోడ్ యూత్ అసోసియేషన్ సభ్యులు గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# అంతరించిపోతున్న కళలకు జీవం పోస్తున్న గ్రామీణ కళాకారులు

- 2వ రోజు అలరించిన రేణుక ఎల్లమ్మచరిత్ర వీధి నాటకం
- నేటి కంప్యూటర్ యుగంలోనూ వీధి నాటకాలకు క్రేజ్ తగ్గట్లేదు



**బొంరాస్‌పేట, మార్చి 5(జనంసాక్షి):** అంతరించి పోతున్న కళలకు జీవం పోస్తూ నేటి కంప్యూటర్ యుగంలోనూ మొబైల్ ఫోన్లు, టీవీ, సినిమాలు, సీరియల్స్‌పై మోజు పెరిగిన మీది నాటకాలకు ఉండే ఆదరణ తగ్గలేదని నిరూపించారు బొంరాస్ పేట మండలం ఏర్పుమళ్ళ గ్రామస్తులు.మంగళవారం రాత్రి రెండవ రోజు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జీవిత చరిత్ర వీధి నాటకం ప్రారంభమై బుధవారం తెల్లవారుజాము వరకు కొనసాగింది.రెండవ రోజు వీధి నాటకంలో ప్రధానంగా జమదగ్ని రేణుక దేవి వివాహ మహోత్సవము కన్నుల పండుగగా జరిగింది. అనంతరం రేణుకాదేవి కాళ్లకు బుగ్గలుచుట గంగాదేవిని ప్రార్థించుట పార్వతి దేవి వరముతో రేణుకా దేవి గర్భము దాల్చుట నలుగురు కుమారులు జన్మించుట, కార్తవీరార్జునుడు దత్తాత్రేయుని వరము పొందుట,రేణుకా దేవి గౌరీదేవిని ప్రార్థించుట,పరశు రాముడు కైలాసము కు వెళ్ళుట వరకు జరిగిందని నాటకోపాధ్యాయులు గంజిపల్లి పెద్ద రామయ్య తెలిపారు.



## తాగునీటితో బైక్ క్లీనింగ్.. వ్యక్తికి జరిమానా

ఎవరైనా ఇలా చేస్తే చర్యలు తీసుకుంటామని ఎండీ హెచ్చరిక

**జూబ్లీహిల్స్, మార్చి05(జనంసాక్షి):** జలమండలి సరఫరా చేసే తాగునీటిని ఇతర అవసరాలకు వినియోగించిన వ్యక్తికి అధికారులు జరిమానా విధించారు. ఈ ఘటన జూబ్లీహిల్స్ లో జరిగింది. జలమండలి ఎండీ అశోక్ రెడ్డి పంజాగుట్ట నుంచి జూబ్లీహిల్స్ ప్రధాన రహదారిపై వెళుతుండగా... రోడ్ నం. 78 లో నీరు లీకేజి అయినట్టు ఎండీ గమనించి.. స్థానిక జీఎంను లీకేజికి కారణాలు అరా తియ్యమని ఆదేశించారు.. దీంతో ఓ అండ్ డివిజన్ జీఎం హరిశంకర్ స్థానిక మేనేజర్‌తో వెళ్లి పరిశీలించారు. అయితే దగ్గరికి వెళ్లి చూస్తే ఒక వ్యక్తి జలమండలి సరఫరా చేసే నీటితో బైక్ కడుగుతున్నాడు. ఇదే విషయం ఎండీకి విన్నవించారు.. దీంతో ఎండీ ఆగ్రహం వ్యక్తం చేసి.. తాగునీటిని ఇలా ఇతర అవసరాలకు వినియోగించవద్దని చెప్పారు. అంతే కాకుండా అతనికి నోటీసు అందించి, జరిమానా వెయ్యాలని సంబంధిత జనరల్ మేనేజర్ ను ఆదేశించారు. ఎండీ ఆదేశాల మేరకు ఆ వ్యక్తికి రూ.1000 జరిమానా విధించారు. జలమండలి సరఫరా చేసే తాగునీరు ఇలా ఇతర అవసరాలకు వినియోగించద్దని ఎండీ విజ్ఞప్తి చేశారు. ఎవరైనా ఇలాంటి పనులు చేస్తే.. తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## పంచాయతీ కార్మికులకు పెండింగ్
# వేతనాలు వెంటనే చెల్లించాలి

- తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు



**ఇబ్రహీంపట్నం, మార్చి 5 (జనం సాక్షి) :** పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు డిమాండ్ చేశారు. కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని బుధవారం రంగారెడ్డి జిల్లా పంచాయతీ అధికారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాండు, సీఐటీయూ జిల్లా నాయకులు పోచమోని కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ప్రతినెల వేతనాలు చెల్లిస్తామని 2025 జనవరి నుండి నేరుగా కార్మికుల ఖాతాలో వేతనాలు జమ చేస్తామని ప్రకటించిన విధంగా తక్షణమే వేతనాలు చెల్లించాలని అన్నారు. ఎస్టీఓలలో నిలిచిపోయిన బకాయి వేతనాలు విడుదల చేయాలని, పంచాయతీల బ్యాంకు ఖాతాల ఫ్రీజింగ్ ను ఎత్తివేసి కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో కార్మికుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఒక్క పూట పని కల్పించాలని కోరారు. రాష్ట్రంలో ఎండల తీవ్రతను బట్టి ఖచ్చితంగా పనివేళల్లో మార్పులు చేయాలని వారు కోరారు. కార్మికులకు ఉన్న ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల పెండింగ్ వేతనాలు, బ్యాంకుల్లో ఫ్రిజింగ్ సమస్యలను రేపటి నుండి జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చ జరిపి వేతనాల సమస్య రాకుండా చూడాలని కోరారు.

# మహిళా ప్రయాణికురాలకు గుండెపోటు

- ఖతర్ ఎయిర్ లైన్స్ విమానం అత్యవసర లాండింగ్
- ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించిన రోషోనారా



**శంషాబాద్, మార్చి 5 (జనంసాక్షి) :** దోహ నుండి బంగ్లాదేశ్ వెళుతున్న ఖతర్ ఎయిర్ లైన్స్ విమానంలో మహిళ ప్రయాణికురాలు బేగం రోషోనారాకు గుండెపోటు రావడంతో శంషాబాద్ విమానాశ్రయంలో ఖతర్ ఎయిర్ లైన్స్ విమానం అత్యవసరంగా ల్యాండ్ అయింది. మహిళా ప్రయాణికురాలైన బేగం రోషోనారాను వెంటనే విమానాశ్రయంలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మహిళ మృతిచెంది. అక్కడినుంచి ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

## జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని వ్యతిరేకించాలి



**చేవెళ్ల, మార్చి 5 (జనంసాక్షి) :** జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని వ్యతిరేకించాలని పి.నాగి రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభులింగం అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ ముసాయిదాను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వం తెచ్చిన మూడు నల్ల చట్టాలు వ్యతిరేకిస్తూ రైతాంగం ఒక సంవత్సరం ఆందోళన చేసి నల్ల చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకొని ప్రధాని రైతులకు క్షమాపణ కూడా చెప్పారు. ఇప్పుడు కార్పొరేట్ శక్తులకనుకూలంగా ఉండే మార్కెట్ విధానాన్ని తెచ్చి ఎమ్మెస్పీ ధర పార్లమెంట్లో చట్టం తెమ్మని గత సంవత్సరం నుండి రైతులు ఆందోళన చేస్తున్న మద్దతు ధర చట్టం చేయకుండా ,దొడ్డిదారిన జాతీయ మార్కెట్ చట్టం తెచ్చి దేశంలోని రైతులను నష్టం చేసే అంశమని పేర్కొన్నారు. స్వామినాథన్ కమిషన్ ప్రకారము ఉత్పత్తి ఖర్చుకు ఒకటిన్నర రేట్లు అదనంగా ధర ఉండాలని నిర్ణయిస్తే దాన్ని అమలు చేయకుండా దొడ్డి దారిలో తీసుకొచ్చే మార్కెట్ విధానాన్ని సవరణలు చేయాలని వ్యవసాయ నిపుణులతో చర్చించి తయారు చేయాలంటే డిమాండ్ చేశారు. లేని యెడల రైతుల సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. రైతుల పండించిన పంటను ప్రైవేటు వాళ్లకు అచిత ప్రజలకు అమ్ముకోవాల్సిన దుస్థితికి ఈ దేశ రైతాంగాన్ని ప్రధానమంత్రి మోడీ నెట్టివేస్తున్నాడన్నారు. ఈ విధానం వల్ల మద్దతు ధనులకు గ్యారెంటీ లేకుండా పోతుందని ప్రజా పంపిణీ వ్యవస్థ కూడా పూర్తిగా దెబ్బ తినే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు మాధవరెడ్డి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుధాకర్ గౌడ్ ,జిల్లా నాయకులు శివుడు, నారాయణరెడ్డి, సత్తిరెడ్డి, నరసయ్య, సుభాన్ రెడ్డి, అంజయ్య, సుధీర్, అమృత తదితరులు ధర్నాలో పాల్గొన్నారు.

# వన్నీగూడలో కుక్కల బెడద

ఇద్దరిని తీవ్రంగా కరిచిన వీధి కుక్క ఆసుపత్రికి తరలింపు



**కీసర, మార్చి 05 (జనం సాక్షి):** దమ్మాయిగూడా మున్సిపాలిటీ పరిధిలోని గల కీసర అనుబంధ గ్రామం వన్నీగూడ లో ఇద్దరిని తీవ్రంగా కరిచిన వీధి కుక్కలు.బాధితురాలు పండుగ సత్యమ్మ (65),పండుగ నవీన్ (38) లు తమ ఇంటిబయట ఉండగా ఒక్కసారిగ వీధి కుక్క వారిపై దాడి చేసి తీవ్రంగా కరవడంతో, వారిద్దరికీ తీవ్ర రక్తస్రావం జరిగిందని గ్రామ ప్రజలు తెలిపారు. బాధితులను చికిత్స కోసం కోటి ఆసుపత్రికి తీసుకెళ్లిన స్థానికులు. సంబంధిత మున్సిపాలిటీ అధికారులు చొరవ చూపి వీధి కుక్కలని అరికట్టాలని కోరారు.

## రాష్ట్రంలోనే శేరిలింగంపల్లి నియోజకవర్గ శరవేగంగా అభివృద్ధి చెందుతుంది

రాష్ట్ర ప్రజాపద్దల కమిటీ ఛైర్మన్ అరికెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, మార్చి 05 (జనంసాక్షి) :** నియోజకవర్గం రాష్ట్రంలోనే అత్యంత శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నియోజకవర్గమని, తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక నేపథ్యం కలిగిన నియోజకవర్గం అభివృద్ధికి బల్దియా ప్రత్యేక కార్యాచరణను రూపొందించి నిధులను కేటాయించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ ఛైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు ట్యాంకుబండులోని జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో చీఫ్ సిటీ ప్లానర్(సిసిపి) శ్రీనివాస్, చీఫ్ ఇంజనీర్ భాస్కర్ రెడ్డిని జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి బుధవారం ఆయన మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నియోజకవర్గ పరిధిలోని రోడ్లు, లింక్ రోడ్లకు, రోడ్ల విస్తరణ పనులకు ఎటువంటి సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా వ్యవహరించాలన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి బాటలువేసే విధంగా ప్రజల మెరుగైన జీవన ప్రమాణాలకోసం, ట్రాఫిక్ రహిత సమాజం కోసం నియోజకవర్గ పరిధిలో అవసరమైన ప్రాంతాలలో మరిన్ని లింక్ రోడ్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ ఛైర్మన్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ అన్నారు. స్థల సేకరణ జరిగి పెండింగ్ లో ఉన్న లింకు రోడ్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిహెచ్ఎంసి చీఫ్ సిటీ ప్లానర్ కు వారు వివరించారు. శేరిలింగంపల్లి లో ప్రధానంగా శ్రీదేవి థియేటర్ రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని, జెఎన్టియు నుండి ప్రగతినగర్ వరకు రోడ్డు విస్తరణ, ఫ్లై ఓవర్ నిర్మాణం సత్వరమే పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అపర్ణా హిల్ పార్క్ నుండి గంగారం చెరువు సమీపంలోని హనుమాన్ దేవాలయంవద్ద జాతీయ రహదారికి కలిపే లింక్ రోడ్డు పనులు, హెచ్ఎంటి స్వర్ణపురి నుండి పిజెఆర్ ఎనక్లేవ్ వరకు లింక్ రోడ్డు ను పునరుద్ధరించాల్సిన ఆవశ్యకతను ఎత్తిచూపారు. సకాలంలో రోడ్లు, లింక్ రోడ్లు, అసంపూర్తిగా మిగిలిపోయిన నాల విస్తరణ పనులుకూడా పూర్తయ్యేలా చూస్తామని, ప్రజల సౌకర్యం కోసమే జిహెచ్ఎంసి కార్యాలయం ఉందని వారు పునరుద్ఘాటిస్తూ చైర్మన్ అరికెపూడికి స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

### ఓయూ యూజీసీ నూతన నిబంధనల ముసాయిదాను, డిటెన్షన్ ను వ్యతిరేకించండి

ఓయూ : యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలోని న్యూ సెమినార్ హాల్లో పీడీఎస్యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో యూజీసీ నూతన నిబంధనలను వ్యతిరేకిస్తూ రాష్ట్ర సదస్సును బుధవారం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. వి. శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. డాక్టర్ కొండా నాగేశ్వర్ హాజరై మాట్లాడుతూ యూజీసీ నూతన నిబంధన ద్వారా యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసేలాగా ఉన్నాయన్నారు.



# అవినీతికి కేరాఫ్ తహసీల్దార్ కార్యాలయం

- కాసులు ఇస్తేనే పనులు పూర్తవుతున్నాయి
- డబ్బులు ఇవ్వకపోతే కాలయాపన చేస్తున్న వైనం


**పెద్దేముల్ ఫిబ్రవరి 5 (జనంసాక్షి) :** పెద్దేముల్ తహశీల్దారు కార్యాలయం అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారుతోంది. లంచం లేనిదే ఫైళ్ళు కదలడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతి పనికి ఒక రేటు ఫిక్సు చేసి వసూలు చేస్తున్నారని ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. పహాణీ కావాలన్నా.. ఫ్యామిలి మెంబర్ సర్టిఫికెట్ కావాలన్నా.. ఇక్కడి అధికారులకు చేతులు తడపాల్సివస్తుందని ప్రజలు వాపోతున్నారు. ఇక రిజిస్ట్రేషన్ల విషయానికి వస్తే ఏ చిన్న కొర్రీ కనిపించినా అది అధికారులకు కాసులు కురిపిస్తున్నాయంటున్నారు. కొర్రీని బూచిగా చూపించి వేలల్లో వసూలు చేస్తున్నారు. లేదంటే రిజిస్ట్రేషన్లు కాని, మొటేషన్లు కాని చేయడం కుదరదని, నెలల పాటు కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని సమాచారం. కుటుంబ పెద్ద చనిపోతే అభూమిని ఇతర సభ్యుల పేరున చేయించుకునేందుకు కూడా అధికారులు తిప్పుకుంటున్నారు. చేతిలో డబ్బులు పెడితే మాత్రం పనులు చేసి పెడుతున్నారు. డబ్బులు ఇవ్వకముందు తప్పుగా కనిపించిన కాగితాలు డబ్బులు ఇచ్చాక ఎలా సరైనవిగా మారుతున్నాయని పలువురు ప్రశ్నిస్తున్నారు. పెద్దేముల్ తహశీల్దారు కార్యాలయంపై వస్తున్న ఆరోపణలపై ఉన్నతాధికారులు దృష్టి సారించి రైతులకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు. విలేకరులు తహశీల్దార్ వివరణ కోరగా అవన్నీ ఆరోపణలు మాత్రమేనని కొట్టిపారేశారు. కాగా, తహశీల్దార్ కార్యాలయంలో రాజ్యమేలుతున్న అవినీతిపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూద్దాం.

## ప్రతి వ్యక్తి దైవచింతన అవసరం ఎంతైనా ఉంది

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**మోమిన్‌పేట మార్చి 5 (జనం సాక్షి) :** సమాజంలో ప్రతి వ్యక్తి తన నిత్య జీవితంలో ఆధ్యాత్మిక చింతన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బుధవారం మోమిని పేట మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో శ్రీ భ్రమరాంబ సైత మల్లికార్జున స్వామి ఉత్సవాలలో పాల్గొని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆయన భక్తులనుదేశించి మాట్లాడుతూ గ్రామంలో గల దేవాలయాల్లో ప్రతి ఏడాదికి ఒకసారి గ్రామ దేవతల ఉత్సవాలను నిర్వహించుకోవడం వలన గ్రామాలు శస్యశ్యామలంగా ఉంటాయని భక్తులు ప్రగాఢమైన విశ్వాసాన్ని కలిగి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరోత్తం రెడ్డి మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ రమేష్ పటేల్ చంద్రశేఖర్ అన్నదాత మఠం శివకుమార స్వామి.శ్రీనివాస్ గౌడ్ వెంకటేశం శంకరయ్య జంగయ్య సత్యనారాయణ గౌడ్ శ్రీశైలం మరియమ్మ కృష్ణ మల్లయ్య నరసింహులు తదితరులు పాల్గొన్నారు





# అక్రమ నిర్మాణాల జోరు..

## అధికారుల చర్యలు మాత్రం శూన్యం

**కీసర, మార్చి05(జనం సాక్షి):** నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలు యధేచ్ఛగా కొనసాగుతున్నాయి. పట్టణ ప్రణాళికా విభాగం పట్టించుకోకపోవడంతో ఎక్కడ చూసినా అనుమతులు లేని సెల్లార్ లు, షెడ్ల, షెట్టర్ ల నిర్మాణాలు దర్శనమిస్తున్నాయి. నాగారం ప్రధాన రహదారి వెంబడి టయోటా షోరూం ఎదురుగా అనుమతులు లేకుండా సెల్లార్ నిర్మాణం దర్జాగా చేపడుతున్నా కూడా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. గ్రామ కంఠం భూమిని కబ్జా చేస్తూ కమర్షియల్ షటర్లను నిర్మిస్తున్నా కూడా మున్సిపల్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని గోధుమ కుంట గ్రామ రెవెన్యూ సర్వేనెంబర్ 145 లో అనుమతులు లేకుండా ఫాం హౌస్ నిర్మాణం చేపడుతుంటే మున్సిపల్ అధికారులు పట్టించుకోక పోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అక్రమ నిర్మాణాలతో మున్సిపాలిటీ ఆదాయా నికి భారీగా గండి పడుతున్నా కూడా మున్సిపల్ అధికారుల ఆదాయానికి ఢోకా లేకపోవడంతోనే అక్రమ నిర్మాణాలను పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని నాగారం, దమ్మాయిగూడ మున్సిపల్ వాసులు కోరుతున్నారు.

### అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటాం : టీపీవో

అనుమతులు లేకుండా మున్సిపాలిటీలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపడతామని టీపీవో శ్రీదేవి తెలిపారు. వారానికి రెండు రోజులే నాగారం మున్సిపాలిటీలో పనిచేయాల్సి ఉండడంతో మిగతా రోజుల్లో అక్రమార్కులు యధేచ్ఛగా నిర్మాణాలను చేపడుతున్నారని, అనుమతులు లేకుండా చేపడుతున్న అలాంటి నిర్మాణాలపై త్వరలోనే ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు.



## కార్మిక వేతనాల పెంపుదాలకు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

### సిఐటియు

**బూర్గంపహాడ్ మార్చి 05 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కార్మికుల వేతనాల పెంపుదలకు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు పిలుపునిచ్చింది. బూర్గంపహాడ్ మండలం సారపాక ఐటిసి పిఎస్పిడీ పేపర్ పరిశ్రమ గేటు ముందు సిఐటియు ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ పాండవుల రామనాథం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ లలో కనీస వేతనాల డ్రాఫ్ట్ జీవోలను విడుదల చేసింది, వేతనాల నినాశాస్త్రీయంగా చేశారు పాత వీడియోను ప్రస్తుతం పొందుతున్న వేతనంలో కలిపారే తప్ప కొత్త డ్రాఫ్ట్ జీరో లో నయా పైసా పెంచలేదని ఆరోపించారు. ప్రభుత్వం విడుదల చేసిన డ్రామాలు సవరించాలని కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలు చేయాలని సిఐటి రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నందున ఈ మేరకు మార్చి 1 నుండి 7వ తేదీ వరకు ప్రత్యేక క్యాంపియన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమానికి అసంఘటిత రంగ కార్మికులు కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి రైతు సంఘం మండల కన్వీనర్ కందుకూరి నాగేశ్వరావు మద్దతు తెలియజేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించే కార్మిక పోరాటాలకు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటి యు కాంట్రాక్టు కార్మికుల సంఘం నాయకులు ఎస్ కే పాషా, ఎం వెంకటరెడ్డి రాము తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని తనిఖీ చేసిన అధికారుల బృందం



**బూర్గంపహాడ్ మార్చి 05 జనంసాక్షి**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తహశీల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి, ఎంఈవో యదుసింహరాజులు కలిసి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా బాలికల విద్యాలయంలో పాఠశాల, కళాశాల పరిసరాలను పరిశీలించి పరిశుభ్రత పాటించాలని సూచించారు. అనంతరం విద్యార్థినులకు అందించే భోజన నాణ్యతను పరిశీలించి వారితో కలిసి భోజనం చేశారు. కళాశాల, పాఠశాల సమస్యలను విద్యార్థినులను అధికారులు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని, విద్య, భోజన మెనూ - విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ విద్యాలయం నిర్వాహకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

### ఇంటర్ పరీక్ష కేంద్రాలను సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
ఇంటర్ మొదటి సంవత్సరపు పరీక్షలు పకడ్బందీగా ప్రారంభమయ్యాయని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు.బుధవారం సూర్యాపేట పట్టణంలోని తాళ్లగడ్డ టిజిఎస్ డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కాలేజీ,ప్రభుత్వ జూనియర్ కాలేజీ, ప్రతిభ జూనియర్ కాలేజీ, నారాయణ జూనియర్ కాలేజీ పరీక్ష కేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. జిల్లాలో జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు, సంస్కృతం పరీక్షకు 8779 మందికి గాను 8254 మంది హాజరు కాగా, 525 మంది పరీక్షలకు హాజరు కాలేదని తెలిపారు.విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకి చేరుకోవాలని సూచించారు. అనంతరం ఇమాంపేట మోడల్ స్కూల్, మైనారిటీ రెసిడెన్సియల్ స్కూల్, సూర్యాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చివ్వెంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. విద్యార్థులు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. సూర్యాపేట మండలం టేకుమట్ల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. పనులు జరిగే చోట త్రాగునీరు,నీడ కొరకు టెంట్ ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రులలోనే మెరుగైన వైద్యం

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



- కనగల్లు పి. హెచ్. సి. నూతన భవనంతో పాటు, గ్లూకోమా పైలట్ ప్రాజెక్టు ప్రారంభించిన మంత్రి



**కనగల్లు మార్చి 5 (జనంసాక్షి):**
ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రోడ్లు, భవనముల, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులనుంచి 1 కోటి,56 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కనగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనమునకు బుధవారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి ప్రారంభించారు, అలాగే సైన్స్, మహేంద్ర యూనివర్సిటీ సహకారంతో గ్లూకోమా పైలెట్ ప్రాజెక్టును ఆరోగ్య కేంద్రంలో వారు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్లక్ష్యం చేస్తే ఇబ్బందులు ఏర్పడతాయని అన్నారు. జిల్లాలోని నియోజకవర్గంలో మొట్టమొదటిసారిగా కనగల్లు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో గ్లూకోమా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ పైలట్ ప్రాజెక్టుకు సహకరించిన సైన్స్ అండ్ మహీంద్రా యూనివర్సిటీ వారికి మంత్రికృతజ్ఞతలు తెలిపారు. గ్లూకోమా వల్ల వచ్చే కంటి వ్యాధులు, వాటి నిర్ధారణకు పరికరాలు అందుబాటులోకి వచ్చినందున కంటి చూపు విషయంలో ప్రజలు నిర్లక్ష్యంగా ఉండకుండా 40 సంవత్సరాలు పైబడిన వారు గ్లూకోమా పరీక్షలు చేయించుకొని అవసరమైన మందులు వాడాలని ప్రజలకు సూచించారు.
జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మోడల్ కేంద్రంగా ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అనుభవజ్ఞులైన డాక్టర్లు ఉంటారని, ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించి డబ్బులను అధికంగా ఖర్చు చేసి అప్పుల పాలు కావద్దని, ప్రభుత్వ ఆస్పత్రులలో అధునాతనమైన పరికరాలు, మౌలిక వసతులు అందుబాటులో ఉంటాయని ఇక్కడనే వైద్యంతోపాటు, ఉచితంగా మందులు పొందాలన్నారు.
ఆస్పత్రులలో సాధారణప్రసవాలు ఎక్కువ జరిగేలా ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ప్రజలలో అవగాహన కల్పించి ఆసుపత్రికి వచ్చేలా చొరవ చూపాలని వారిని కోరారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ కనగల్లు వైద్య ఆరోగ్య కేంద్రంలో గ్లూకోమా కేంద్రంతో పాటు, అధునాతన ఆటో క్లేవ్, డిజిటల్ వేవ్ మిషన్లు, ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిని ఏర్పాటు చేయుటకు సహకరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. గ్లూకోమాకు మందు లేదని, ఎంత త్వరగా గుర్తించి జాగ్రత్తలు తీసుకుంటే సమస్య పరిష్కారం అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టరు పుట్ల శ్రీనివాసు, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డాక్టర్ సువర్ణ మహేంద్ర, ఆర్డీవో అశోక్ రెడ్డి, డి.ఎస్.పి శివరాం రెడ్డి, తాసిల్దార్ పద్మ, ఎంపీడీవో జయరాం, పీహెచ్సీ డాక్టర్ గాదరి రామకృష్ణ, సీఐ వెంకటయ్య, ఎస్ ఐ విష్ణు, ఆర్ ఐ లు సునీత, మర్రి యాదగిరి, ఎంపీ ఓ సుమలత, ఈ స్లిప్పు దగ్గర పెట్టుకో నువ్వే పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య సిబ్బంది, వివిధ హోదాలో ఉన్న ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉపకార వేతనాలు అందించడం అభినందనీయం

### జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
సువెన్ ఫార్మా కంపెనీ సహకారంతో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఉపకార వేతనాలు అందించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో విద్యార్థులకు స్కాలర్ షిప్ చెక్కులను అందజేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఈ సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సువెన్ ఫార్మా, అక్షర ఫౌండేషన్ సేవలను వినియోగించుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో విద్యార్థులు అకాడమిక్ పరీక్షలతో పాటు పోటీ పరీక్షల్లోనూ రాణించాలని అడిషనల్ ఎస్పీ నాగేశ్వర రావు సూచించారు. సువెన్ ఫార్మా అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు చేసిన సైన్స్ ప్రయోగాలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి.విద్య, వైద్యం, వైజ్ఞానిక, సాంస్కృతిక, సామాజిక, కళారంగాల్లో విశేష సేవలను అందిస్తున్నట్టు అక్షర ఫౌండేషన్ చైర్మన్ యాస శృతిరాంకుమార్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో సువెన్ ఫార్మా హెచ్ఆర్ వెంకట రమణ, పీఆర్వో సైదులు, జీవన్, అక్షర ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి రుద్రంగి కాళిదాసు, పాల్వాయి వెంకన్న, నజీర్ భాషా, అప్పారావు, మర్రు ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్భా గాంధీ విద్యాలయాన్ని తనిఖీ చేసిన అధికారుల బృందం

**బూర్గంపహాడ్ మార్చి 05 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రం కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయాన్ని తహశీల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి, ఎంఈవో యదుసింహరాజులు కలిసి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా బాలికల విద్యాలయంలో పాఠశాల, కళాశాల పరిసరాలను పరిశీలించి పరిశుభ్రత పాటించాలని సూచించారు. అనంతరం విద్యార్థినులకు అందించే భోజన నాణ్యతను పరిశీలించి వారితో కలిసి భోజనం చేశారు. కళాశాల, పాఠశాల సమస్యలను విద్యార్థినులను అధికారులు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని, విద్య, భోజన మెనూ - విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూర్భా గాంధీ విద్యాలయం నిర్వాహకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

**చంద్రుగొండ ,మార్చి 5 (జనంసాక్షి):**
చంద్రుగొండ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొత్తం 242 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షా కేంద్రంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు చేశారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలుచేసి మండల కేంద్రంలోని అన్ని జిరాక్స్ సెంటర్లను తాసిల్దార్ సంధ్యారాణి ఆదేశాల మేరకు పరీక్ష అయ్యేంత వరకు మూసివేస్తున్నట్లు ఎస్సై శివరామకృష్ణ తెలిపారు.



# పెండింగ్ కేసులు, ఫిర్యాదులు పరిష్కరించాలి

- మహిళా సంబంధ ఫిర్యాదులు కేసులపై వేగంగా పని చేయాలి
- కోర్టులతో సమన్వయంతో పని చేయాలి : ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
కేసులు, ఫిర్యాదులు పెండింగ్ లో లేకుండా నాణ్యమైన దర్యాప్తు చేయాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు.బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావుతో కలిసి జిల్లా పోలీస్ అధికారుల నెలవారి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో భాగంగా జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల డాక్టర్స్ పోరెన్సిక్ సైన్స్, వైద్యుల రిపోర్ట్స్ పొందడమనే అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మెడికల్ సర్టిఫికెట్, పోస్టుమార్టం నివేదిక, ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్స్ పొందడం, ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్యులతో సమన్వయంతో పని చేయడం, మెడికల్ సర్టిఫికెట్స్ పొందడంలో మెళకువలు, సమస్యలు మొదలగు అంశాలపై వైద్య కళాశాల డాక్టర్ కిషోర్, క్రాంతికిరణ్ అవగాహన కల్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ మహిళా సంబంధిత పిర్యాధులపై త్వరగా, కేసులపై వేగంగా స్పందించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కోరారు. నేరాల నివారణ కోసం జిల్లా వ్యాప్తంగా కార్డన్ అండ్ సెర్చ్ లు, తనిఖీలు, పటిష్టమైన పెట్రోలింగ్, పోలీస్ బీట్స్ నిర్వహించాలని అన్నారు. అనుమాని తుల కదలికలు, పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలని తెలిపారు. అక్రమ రవాణా జరగకుండా చూడాలని అన్నారు. కోర్టు లతో, కోర్టు అధికారులతో సమన్వయంతో పని చేయాలని సూచించారు. సైబర్ మోసాలపై ప్రజ ల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. పోలీసు వాహనాల నాణ్యతను పరిశీలించారు. వాహనాలు కండిషన్ లో ఉండాలని అన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ లకు నూతన కంప్యూటర్స్, ట్యాబ్లు ఇతర సాంకేతికత సామాగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు నాగేశ్వరరావు, జనార్ధన్ రెడ్డి, డీఎస్పీలు రవి, శ్రీధర్ రెడ్డి, మట్టయ్య, నరసింహ చారి, సిఐలు,ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## దళితుల అభ్యున్నతే లక్ష్యం

### రాష్ట్ర వర్క్ షాప్ జయప్రదం చేయండి

### దళిత హక్కుల పోరాట సమితి



**బూర్గంపహాడ్ మార్చి 05 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక సిపిఐ ఆఫీసులో బుధవారం జరిగిన సమావేశంలో దళితుల అభ్యున్నతే లక్ష్యంగా దళిత హక్కుల పోరాట సమితి పనిచేస్తుందని ఆ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పేరాల శ్రీనివాసరావు అన్నారు. ఈనెల 10 .11 .12 తేదీల్లో వేములవాడ మంజునాథ్ ఏసి ఫంక్షన్ హాల్ లో జరుగు రాష్ట్ర వర్క్ షాప్ జయప్రదం చేయాలని మరియు దళితులు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి తరతరాలుగా అణిచివేత, అంటరానితనం, వివక్షత, దోపిడి, పీడనాల క్రింద నలిగిపోతున్న అట్టడుగు వర్గాలైన అశేష శ్రామిక కులాలు అభ్యున్నతే లక్ష్యంగా ఆవిర్భవించిన దళిత హక్కుల పోరాట సమితి అని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత బలహీన వర్గాల హక్కుల కొరకు అభివృద్ధికి రాజ్యాంగం ద్వారా కల్పించిన రిజర్వేషన్లు, గత కొన్ని సంవత్సరాలుగా పాలకులు అనుసరిస్తున్న సరళీకరణ ఆర్థిక, ప్రైవేటీకరణ విధానాల వలన రోజు రోజుకు ప్రభుత్వ రంగ పరిశ్రమల స్థాపన లేకున్నా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేటికరించడం మూలంగా ప్రభుత్వ కార్యాలయంలో ఉపాధి కల్పించు సంస్థలు లేక కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాలు ప్రవేశ పెడుతున్నారని అన్నారు. కేటాయించిన కొద్దిపాటి నిధులను ఇతర పథకాలకు మళ్లించుతున్నారని, దళితుల అభివృద్ధికి పాటుపడటం లేదని, సబ్ ప్లాన్ నిధులు సక్రమంగా దళితులకు అందడం లేదని, వీటిపై దళితులందరూ ఏకమై పోరాడవలసిన ఆవశ్యత ఎంతైనా ఉందన్నారు.

# ఇప్పుడేమంటారు చెప్పండి

- ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన లో ఎమ్మెల్యే జారే
- ఇది ప్రతిపక్షాలకు చెంపపెట్టు
- అశ్వరావుపేట నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం



**చంద్రుగొండ మార్చి 5 (జనంసాక్షి):**
ప్రతిపక్షాలకు చెంపపెట్టుగా రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు వడివడిగా జరుగుతున్నాయి. ప్రతిపక్షాలు ప్రధానంగా బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న ఆరోపణలకు జరుగుతున్న అభివృద్ధి పనులను ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను చూసి ఇప్పటికైనా వారు ప్రభుత్వానికి మంచి సలహాలు ఇవ్వాలని అదేవిధంగా చేస్తున్న.. ఇస్తున్న సంక్షేమ పథకాలను.. అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విషయంలో వారు కూడా ముందుకు రావాలని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ హితవు పలికారు. బుధవారం చంద్రుగొండ మండలం బెండలపాడు లో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ శంకుస్థాపనలో ఆయన పాల్గొని విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బెండలపాడు పంచాయతీ పరిధిలో 243 ఇళ్లను మంజూరు చేయగా అర్హులైన వారు మరి కొంతమంది ఉన్నారని మరో 70 ఇళ్లను కూడా ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నట్టు ఆయన తెలిపారు. అశ్వరావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అర్హులైన వారికి దిశా నిర్దేశం చేసామని ప్రతిచోట ప్రభుత్వం తెలిపిన విధంగా నిర్మాణాలు వడివడిగా కొనసాగుతాయన్నారు. బేస్ మట్టం లెవెల్ లో లక్ష రూపాయలు లెంటల్ లెవెల్లో లక్ష 25 వేలు స్లాబు స్లాబ్ వేసే సమయానికి మరో లక్ష 25 వేలు నిర్మాణానంతరం వరకు మొత్తం 5 లక్షల రూపాయలు లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. దేశంలోనే విజయవంతంగా ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి పథకాన్ని అమలు చేస్తూ ప్రజా హృదయాలను గెలుచుకున్న ప్రభుత్వమని ఆయన అన్నారు.

**రూపు రేఖలు మారునున్న కేజీబీవీ విద్యాలయం**
చంద్రుగొండ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయ గ్రూప్ రేఖలు మార్చే విధంగా అశ్వరావుపేట ఎమ్మెల్యే జారి ఆదినారాయణ నడుం కట్టారు. గతంలో ఇచ్చిన హామీలో భాగంగా 37 లక్షలతో పాటు మరో 10 లక్షలు వెచ్చించి కేజీబీవీని సుందరంగా తీర్చిదిద్దటంలో భాగంగా ఆవరణలో సీసీ నిర్మాణాలు, కేజీబీవీ లో వరకు సిసి రోడ్డు నిర్మాణం, కోతుల బెడద రాకుండా సోలార్ కంచ ఏర్పాటు, ఎలక్ట్రిఫికేషన్ ,డార్మెటరీ, ఆహ్లాదకరమైన వాతావరణ కోసం మొక్కల పెంపకం తదితర నిర్మాణాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. తొలుత విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులతో కాసేపు ముచ్చటించి వారి నుండి సమస్యలను తెలుసుకున్నారు. చదువుల్లో రాణించటానికి తన వంతుగా ఏ సహాయం కావాలన్నా తాను చేయటానికి సిద్ధమేనని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు భోజ్యనాయక్, దారం గోవిందరెడ్డి ,ఫజల్ భక్ష్, సారేపల్లి శేఖర్ ,బొర్రా సురేష్ ,ఎనమనగండ్ల శివ, మండల యువజన అధ్యక్షుడు మహేష్, సంకా శంకర్ ,బుంగ శ్రీను, వసీం పాషా, ఇమ్రాన్, కృష్ణవేణి, అధికారులు ఎంపీడీవో అశోక్, తహసిల్దార్ సంధ్యారాణి, ఎంఈఓ ఎం.సత్యనారాయణ, స్పెషల్ ఆఫీసర్ కవిత, ఎస్సై శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## షాక్వేవ్ ఆఫ్ రోడ్ బైక్

షాక్వేవ్ పేరుతో ఆఫ్ రోడ్డు బైక్ను కూడా అల్ట్రావయలెట్ విడుదల చేసింది. దీని ధరను రూ.1.50 లక్షలు (ఎక్స్‌షోరూమ్)గా నిర్ణయించింది. ఇది సింగిల్ ఛార్జ్‌తో 165 కిలోమీటర్ల ఐడీసీ రేంజ్ ఇస్తుందని పేర్కొంది. ఇందులోని మోటార్ 14 హెచ్పీ పవర్ను ఉత్పత్తి చేస్తుంది. 2.9 సెకన్లలో 0 నుంచి 60 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. దీని టాప్స్పీడ్ 120 కెఎంపిహెచ్ గా కంపెనీ పేర్కొంది.

# సింగిల్ ఛార్జ్‌తో 261 కి.మీటర్లు

**అల్ట్రావయలెట్ నుంచి తొలి విద్యుత్ స్కూటర్..**

విద్యుత్ మోటార్ సైకిళ్లు తయారుచేసే స్టార్టప్ సంస్థ అల్ట్రావయలెట్. దేశీయ మార్కెట్లోకి తొలిసారిగా ఈవీ స్కూటర్ను లాంచ్ చేసింది. టెసెరాక్ట్ పేరుతో దీన్ని తీసుకొచ్చింది. దీని ధరను రూ.1.20 లక్షలుగా (ఎక్స్‌షోరూమ్) నిర్ణయించింది. తొలి 10 వేల మంది కస్టమర్లకు మాత్రమే ఈ ధరకు ఈవీని విక్రయిస్తామని పేర్కొంది. భవిష్యత్లో యూరోపియన్ మార్కెట్లోకి ఎంట్రీ ఇవ్వనున్నట్లు లాంచ్ సందర్భంగా కంపెనీ తెలిపింది. యుద్ధ విమానాల స్ఫూర్తితో ఈ స్కూటర్ను రూపొందించింది. స్కూటర్ ముందు భాగం షార్ప్ కట్స్తో కనిపిస్తుంది. ఫ్లోటింగ్ డీఆర్ఎల్స్, డ్యూయల్ ఎల్ఈడీ ప్రొజెక్టర్ హెడ్ ల్యాంప్స్ ఇచ్చారు. డిసెర్ట్, స్టెల్త్ బ్లాక్, సోనిక్ పింక్ రంగుల్లో లభిస్తుంది. 14 అంగుళాల వీల్స్ ఇచ్చారు.
ఇక ఫీచర్ల విషయానికొస్తే.. ఈ స్కూటర్ 7 అంగుళాల టీఎఫ్టీ డిస్ ప్లేతో వస్తోంది. సీటు దిగువ భాగంలో 34 లీటర్ల స్టోరేజీ ఇచ్చారు. రైడ్ అనలిటిక్స్ సదుపాయం ఉంది.

సేఫ్టీ కోసం ఫ్రంట్, రియర్ రాడార్ టెక్, బ్లైండ్ స్పాట్ మానిటరింగ్, కొలిజన్ అవాయిడెన్స్. ఓవర్టేక్ అలర్ట్స్, లేన్ ఛేంజ్ అసిస్ట్, రియర్ కొలిజన్ అలర్ట్, ఇంటిగ్రేటెడ్ డాష్క్యామ్, హ్యాండిల్ బార్ వద్ద హాప్టిక్ ఫీడ్బ్యాక్ వంటి సదుపాయాలు ఉన్నాయి. ఇందులో 6కెడబ్ల్యూహెచ్ బ్యాటరీ అమర్చారు. సింగిల్ ఛార్జ్ ఈ స్కూటర్ 261 కిలోమీటర్ల ఐడీసీ రేంజ్ ఇస్తుందని కంపెనీ చెబుతోంది. ఇందులో అమర్చిన ఎలక్ట్రిక్ మోటార్ 20 హెచ్పీ పవర్ను ఉత్పత్తి చేస్తుంది. కేవలం 2.9 సెకన్లలో 0 నుంచి 80 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుందని కంపెనీ తెలిపింది. టాప్స్పీడ్ 125 కిలోమీటర్లుగా పేర్కొంది. ఎనిమిదేళ్ల పాటు బ్యాటరీపై వారెంటీ ఇస్తున్నట్లు కంపెనీ తెలిపింది.


| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
|---|---|---|
| హైదరాబాద్ | ₹ 410 | ₹ 49.2 |
| వరంగల్ | ₹ 412 | ₹49.4 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**
హైదరాబాద్
₹ 86,300 (24 క్యారెట్లు)
₹ 79,108 (22 క్యారెట్లు)

చెన్నై
₹79,209 (22 క్యారెట్లు)
₹86,410 (24 క్యారెట్లు)

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹97,530

## గూగుల్ మెసేజెస్లో స్కామ్ డిటెక్షన్



: ఆండ్రాయిడ్ యూజర్ల కోసం గూగుల్ కొత్త ఫీచర్లను తీసుకొచ్చింది. మోసపూరిత సందేశాలు పెరుగుతున్న నేపథ్యంలో తన మెసేజింగ్ యాప్లో వాటిని గుర్తించి బ్లాక్ చేసే సదుపాయాన్ని తీసుకొచ్చింది. దీంతో పాటు ఫైండ్ మై డివైజ్ యాప్ ద్వారా లొకేషన్ షేరింగ్, బ్రౌజర్ లో ప్రైస్ ట్రాకింగ్ వంటి సదుపాయాలను కూడా ప్రకటించింది.

**స్కామ్ మెసేజ్లకు చెక్**

ప్రపంచవ్యాప్తంగా సైబర్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో మోసపూరిత సందేశాల నుంచి యూజర్లను రక్షించేందుకు తన మెసేజింగ్యాప్లో 'స్కామ్ డిటెక్షన్' ఫీచర్ ని తీసుకొచ్చింది. దీని సాయంతో సులువుగా స్కామ్ మెసేజ్లను గుర్తించవచ్చని తెలిపింది. ఎస్సెమ్మెస్లు, ఎమ్మెమ్మెస్లు, ఆర్ సీఎస్ ద్వారా వచ్చే సందేశాలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో గుర్తిస్తుంది. స్పామ్ మెసేజులను గుర్తించి అలర్ట్ చేస్తూ సదరు మెసేజ్ని రిపోర్ట్ లేదా బ్లాక్ చేయాలని సూచిస్తుంది. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే సందేశాలను ఇది పర్యవేక్షిస్తుంది. దీంతో వ్యక్తిగత సంభాషణలకు ఎటువంటి ఇబ్బంది ఉండదు. ఈ స్కామ్ డిటెక్షన్ ఫీచర్ను తొలుత అమెరికా, బ్రిటన్, కెనడాలో రోలవుట్ చేస్తోంది. త్వరలోనే మిగిలిన దేశాల్లోనూ అందుబాటులోకి రానుంది.


**లైవ్ లొకేషన్ షేరింగ్**

వాట్సప్, మెసేజింగ్ యాప్లనే గూగుల్ 'ఫైండ్ మై డివైజ్ అప్లికేషన్ సాయంతో లైవ్ లొకేషన్ షేర్ చేయొచ్చు. మీ భద్రత గురించి ఆలోచించే వారికి ఈ ఫీచర్ సాయపడుతుంది. రియల్- టైమ్ మ్యాప్ను యాక్సెస్ చేసేందుకు అనుమతిస్తుంది. ఎంత సమయం లొకేషన్ యాక్సెస్ ఇవ్వాలనుకుంటున్నారో కూడా మీరే ఎంచుకోవచ్చు.

**ప్రైస్ ట్రాకర్..**

ఆన్లైన్ షాపింగ్ చేసే సమయంలో ఆఫర్లు, డిస్కౌంట్లు చూస్తుంటాం. అయితే ఒక్కోసారి వస్తువుల ప్రైస్ హిస్టరీ తెలుసుకొనేందుకు రకరకాల ఎక్స్టెన్షన్లను బ్రౌజర్కు యాడ్ చేసుకుంటారు. దాని సాయంతో ధరల్ని ట్రాక్ చేయడం, ప్రైస్ అలర్ట్లను సెట్ చేసుకుంటూ ఉంటాం. ఇకపై ఏదైనా వస్తువును గూగుల్ క్రోమ్ ద్వారా వీక్షిస్తుంటే అడ్రస్ బార్లో 'ప్రైస్' ఆప్షన్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేయగానే ప్రైస్ హిస్టరీ కనిపిస్తుంది. కావాలంటే ప్రైస్ అలర్ట్ను సెట్ చేసుకోవచ్చు.

## యాపిల్ ఇంటెలిజెన్స్‌తో ఐప్యాడ్ ఎయిర్



ప్రముఖ టెక్ కంపెనీ యాపిల్ రెండు ఐప్యాడ్లను లాంచ్ చేసింది. గతేడాది తీసుకొచ్చిన ఐప్యాడ్లకు మంచి ఆదరణ వచ్చిన నేపథ్యంలో సరికొత్త ఫీచర్లు జోడించి తాజాగా విడుదల చేసింది. యాపిల్ ఎం3 చిప్ ఐప్యాడ్ ఎయిర్ (2025)ను తీసుకొచ్చింది. దీంతోపాటు ఏ16 బయోనిక్ చిప్ తో 11 జెనరేషన్ ఐప్యాడ్ (2025)ను పరిచయం చేసింది. ఈ రెండు కొత్త డివైజ్ల ధర, ఫీచర్లు చూద్దాం.

**ఐప్యాడ్ ఎయిర్ (2025)**

యాపిల్ ఎం3 చిప్తో ఈ ఐప్యాడ్ ఎయిర్ని తీసుకొచ్చారు. ఎం1 ఆధారిత ఐప్యాడ్ ఎయిర్ కంటే దాదాపు రెండు రెట్లు వేగంగా పనిచేస్తుంది. యాపిల్ ఇంటెలిజెన్స్ ఫీచర్కు సపోర్ట్ చేసే ఐప్యాడ్ఓఎస్ 18తో నడుస్తుంది. గతేడాదిలో తీసుకొచ్చిన ఐప్యాడ్ ఎయిర్లానే రెండు ఎంపికలతో వస్తోంది. లిక్విడ్ రెటినా ఎల్సీడీ స్క్రీన్ అమర్చారు. 12 ఎంపీ వైడ్ కెమెరా, ముందువైపు 12 ఎంపీ కెమెరా ఇచ్చారు. యూఎస్బీ టైప్-సీ పోర్ట్ వస్తోంది.భారత్లో ఐప్యాడ్ ఎయిర్ 11 అంగుళాల వైఫై మోడల్ ధర రూ.59,900 నుంచి ప్రారంభమవుతుంది. ఇక వైఫైం సెల్యులార్ వేరియంట్ రూ.74,900 నుంచి మొదలవుతుంది. 13 అంగుళాల వైఫై మోడల్ ధర రూ.79,900, వైఫైం సెల్యులార్ మోడల్ రూ.94,900 నుంచి ప్రారంభమవుతుంది. బ్లూ, పర్పుల్, స్పేస్ గ్రే, స్టార్లైట్ రంగుల్లో లభిస్తాయి. ఐప్యాడ్ ఎయిర్ కోసం రెండు ఎంపికలతో మ్యాజిక్ కీబోర్డ్ తీసుకొచ్చారు. 11 అంగుళాల కీబోర్డ్ ధర రూ.26,900 కాగా, 13 అంగుళాల ధర రూ.29,900 నుంచి ప్రారంభమవుతుంది.
ఏ16 బయోనిక్ చిప్ తో యాపిల్ కొత్త ఐప్యాడ్ను తీసుకొచ్చింది. ఐఫోన్ ఎస్ 18తో పనిచేస్తుంది. యాపిల్ ఇంటెలిజెన్స్కు సపోర్ట్ చేయదు. 12 ఎంపీ కెమెరా.. ముందువైపు 12 ఎంపీ కెమెరా ఇచ్చారు. గతంలో తీసుకొచ్చిన ఐప్యాడ్లోని నెట్వర్క్ కనెక్టివిటీ ఫీచర్లే ఇందులోనూ ఉన్నాయి. బ్లూటూత్ 5.3కి సపోర్ట్ చేస్తుంది. వైఫై కనెక్టివిటీతో వచ్చే ఐప్యాడ్ (2025) రూ.34,900 నుంచి ప్రారంభం అవుతుంది. వైఫైం సెల్యులార్ వేరియంట్ ధర రూ.49,900 నుంచి మొదలవుతుంది. టాబ్లెట్ బ్లూ, పింక్, సిల్వర్, ఎల్లో రంగుల్లో లభిస్తుంది. దీనికోసం తీసుకొచ్చిన మ్యాజిక్ కీబోర్డ్ ధర రూ.24,900గా కంపెనీ నిర్ణయించింది. ఈ రెండు ఐప్యాడ్ల కోసం ప్రీ ఆర్డర్లు ప్రారంభమయ్యాయి. మార్చి 21 నుంచి విక్రయాలు మెదలవుతాయి.

# భారీ లాభాల్లో దేశీయ స్టాక్

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. ఆసియా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో ఉదయం భారీ లాభాల్లో ప్రారంభమైన సూచీలు..
రోజంతా అదే ట్రెండును కొనసాగించాయి. రూపాయి బలపడడం, అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టడం కూడా పాజిటివ్ సెంటిమెంట్కు కారణమైంది. దీంతో వరుస నష్టాలకు బ్రేక్ పడింది. ఓ దశలో సెన్సెక్స్ 900 పాయింట్ల మేర లాభపడగా.. నిఫ్టీ సైతం 22,400 మార్కుకు చేరువైంది. చివరికి 22,350కు చేరువలో ముగిసింది. మిడ్క్యాప్, స్మాల్క్యాప్ సూచీలు కూడా 2 శాతం మేర రాణించాయి.
సెన్సెక్స్ ఉదయం 73,005.37 (క్రితం ముగింపు 72,989.93) పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 73,933.80 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 740.30 పాయింట్ల లాభంతో 73,730.23 వద్ద ముగిసింది. నిఫ్టీ 255.80 పాయింట్ల లాభంతో 22,338.45 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 23 పైసలు మేర బలపడి 86.96 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంక్, హెచ్ఎఫ్సీ బ్యాంక్, జొమాటో, మారుతీ సుజుకీ మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, పవర్గ్రిడ్ కార్పొరేషన్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎన్టీపీసీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 70.52 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు2929 డాలర్ల వద్ద కొనసాగుతోంది.



చైనా, కెనడా, మెక్సికోలపై అమెరికా విధించిన టారిఫ్లు మంగళవారం అమల్లోకి రావడం, ప్రతిగా అమెరికా వస్తువులపై చైనా సుంకాలు పెంచడంతో వాల్ స్ట్రీట్లో సూచీలు కుదేలయ్యాయి. డోజోన్స్ 1.55 శాతం, ఎస్అండ్పి సూచీ 1.22 శాతం, నాస్డాక్ 0.35 శాతం కుంగాయి. ఆసియా-పసిఫిక్ మార్కెట్లు నేడు ఫ్లాట్గా ట్రేడవుతున్నాయి. ఆస్ట్రేలియా ఏఎస్ఎక్స్ 0.87 శాతం నష్టంతో ట్రేడవుతుంటే.. జపాన్ నిక్కీ, షాంఘై మాత్రం ఫ్లాట్గా కదలాడుతోంది. అటు హాంకాంగ్ హాంగ్సెంగ్ 1.48 శాతం లాభంతో ఉంది. విదేశీ సంస్థాగత మదుపర్లు మంగళవారం నికరంగా రూ.3,406 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించారు. దేశీయ సంస్థాగత మదుపర్లు నికరంగా రూ.4,851 కోట్ల షేర్లు కొనుగోలు చేశారు.

**బుల్ ర్యాలీకి కారణాలు ఇవే..**

- కెనడా, మెక్సికోలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన 25 శాతం సుంకాలను కొంతమేర తగ్గించే అవకాశం ఉందని అమెరికా వాణిజ్య కార్యదర్శి హొవార్డ్ లుట్నిక్ పేర్కొనడం మార్కెట్కు కలిసొచ్చింది. దీనిపై బుధవారం ప్రకటన వచ్చే అవకాశం ఉంది.
- ఆసియా మార్కెట్లలో ర్యాలీ కారణంగా దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాలకు కారణమయ్యాయి. అమెరి కాతో కొనసాగుతున్న వాణిజ్య యుద్ధాల నేపథ్యంలో చైనా మరోసారి ఉద్దీపన చర్యలు చేపట్టనున్న నేపథ్యంలో హాంకాంగ్ హాంగ్సెంగ్ సూచీ దాదాపు 2 శాతం పెరిగింది.
- వరుస నష్టాల నేపథ్యంలో చాలా కంపెనీల స్టాక్స్ ఆకర్షణీయంగా ఉన్నాయని విశ్లేషకులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేయడం మార్కెట్కు కలిసొ చ్చింది. దీంతో నిఫ్టీ మిడ్క్యాప్ 100, స్మాల్ క్యాప్ 100 ఇండెక్సు దాదాపు 2 శాతం పెరిగాయి.
- చైనా, మెక్సికో, కెనడా వంటి దేశాలపై విధించిన సుంకాల కారణంగా అమెరికా మార్కెట్కు భారత్ నుంచి ఎగుమతులు పెరిగే అవకాశం ఉందన్న అంచనాలు కూడా మరో కారణమని విశ్లేషకులు చెబుతున్నారు.

## అబూ అజ్మీని యూపీ పంపండి

మొఘల్ చక్రవర్తి ఔరంగజేబ్‌ను పొగుడుతూ వివాదంలో చిక్కుకున్న సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్యే అబు అజ్మిపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మండిపడ్డారు. డాక్టర్ రామ్ మనోహర్ లోహియా కంటే ఔరంగజేబే సమాజ్‌వాది పార్టీకి ఆరాధ్యదైవం అయ్యాడని విమర్శించారు. అబు అజ్మీని పార్టీ నుంచి ఎందుకు తొలగించలేదని సమాజ్‌వాదీ పార్టీని ఆయన నిలదీశారు. ఏ వ్యక్తి పేరు చెప్పి (లోహియా) రాజకీయాలు నడుపుతున్నారో ఆయన సిద్ధాంతాలకు సమాజ్‌వాదీ పార్టీ దూరమైందని, ఇప్పుడు లోహియా కంటే ఔరంగజేబే ఆ పార్టీకి ఎక్కువయ్యాడని యోగి ఆదిత్యనాథ్ యూపీ అసెంబ్లీలో మాట్లాడుతూ విమర్శించారు. "ఆయనను (అబూ అజ్మీ)ఎస్పీ నుంచి తొలగించండి. యూపీకి పంపండి. ఆయనకు మేము ట్రీట్‌మెంట్ ఇస్తాం. ఛత్రపతి శివాజీ మహరాజ్ వారసత్వాన్ని కించపరచి, ఔరంగబేబును దేవుడిగా భావిస్తున్న వ్యక్తికి మన దేశంలో నివసించే హక్కు ఉందా?" అని యోగి ప్రశ్నించారు. తన ప్రశ్నకు సమాజ్‌వాదీ పార్టీ సమాధానం ఇవ్వాలన్నారు.

# సభలో బలం మేరకే ప్రతిపక్ష హోదా

- హోదా కోసం జగన్ హైకోర్టుకూ వెళ్లారు
- బెదరింపు తరహాలో తనకూ లేఖ రాశారు
- హోదా అన్నదిస్తే రాదని స్పష్టం చేసిన స్పీకర్



**అమరావతి, మార్చి 5 (జనంసాక్షి) :** ప్రతిపక్ష హోదాపై నిరాధార ఆరోపణలతో వైకాపా ఎమ్మెల్యే జగన్ తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. బుధవారం సభ ప్రారంభం కాగానే ఆయన మాట్లాడారు. 'ప్రతిపక్ష హోదాపై వైకాపా ఎమ్మెల్యే జగన్ హైకోర్టుకు కూడా వెళ్లారు. న్యాయ ప్రక్రియ కొలిక్కి వచ్చేవరకు వేచి చూద్దామనుకున్నా. ఇటీవల జగన్, వైకాపా సభ్యులు చేసిన వ్యాఖ్యలు నా దృష్టికి వచ్చాయి. ఎంతటివారిపైనైనా అసత్యాలు ప్రచారం చేసే ధోరణితో జగన్ వ్యవహరిస్తున్నారు. వారు చేస్తున్న ఆరోపణలు గందరగోళానికి దారి తీస్తున్నాయి. స్పీకర్‌కు దురుద్దేశాలు ఆపాదించడం సభా నియమాల ఉల్లంఘన కిందికి వస్తాయి. దేవుడు తిరస్కరించిన వరాన్ని పూజారి నుంచి ఆశించడం తప్పని అయ్యన్న వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటే సరైన సంఖ్యా బలం ఉండాలని చట్టం చెబుతోంది. 175 మంది సభ్యులున్న శాసనసభలో కనీసం 18 మంది సభ్యుల బలం ఉంటే తప్ప ప్రతిపక్ష హోదా రాదు. అంటే కనీసం 10 శాతం సభ్యులు ఉంటేనే ప్రతిపక్ష హోదా వస్తుందనే నిబంధనను గతంలో జగనే సభలో ప్రస్తావించారు. ఇవన్నీ తెలిసీ జగన్ చేసిన ప్రేలాపనలను సభాపతి హోదాలో క్షమించి వదిలేస్తున్నా. అభియోగాలు, ప్రేలాపనలు, బెదిరింపులతో జగన్ నాకు గత ఏడాది జూన్ 24న లేఖ రాశారు. ప్రతిపక్ష హోదా కావాలంటూ హైకోర్టును కూడా ఆశ్రయించారు. తనకు ప్రతిపక్ష హోదా ఇచ్చేలా సభను ఆదేశించాలని న్యాయస్థానాన్ని కోరారు. జగన్ పిటిషన్ ఇప్పటికీ విచారణకు తీసుకోవాలా.. వద్దా అనే దశలోనే ఉంది. అయినా ప్రతిపక్ష హోదాపై ఆయన అసత్యాలు ప్రచారం చేస్తూనే ఉన్నారు. తప్పుడు ప్రచారానికి తెరదించేందుకు రూలింగ్ ఇవ్వాలని నిర్ణయించా. సభకు దూరంగా ఉంటున్న ఎమ్మెల్యేలు.. ప్రజలు తమను ఎందుకు గెలిపించారో ఆలోచించాలి. సభకు రాకుంటే తమ నియోజకవర్గ ప్రజల సమస్యలు ఎవరు లేవనెత్తుతారు? ఇవన్నీ గ్రహించి సభకు రావాలని వైకాపా సభ్యులను కోరుతున్నానని స్పీకర్ పేర్కొన్నారు.

# తమిళనాట హిందీ పేర్లు తొలగించండి

**ఎక్స్ వేదికగా సిఎం స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు**



చెన్నై, మార్చి 5 **(జనంసాక్షి) :** కేంద్రం, తమిళనాడు రాష్ట్రాల మధ్య జాతీయ విద్యా విధానం అమలు విషయంలో నెలకొన్న వివాదం కొనసాగుతూనే ఉంది. త్రిభాషా విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మరోసారి కేంద్రంపై విరుచుకుపడ్డారు. తమిళనాడులోని అన్ని కేంద్ర కార్యాలయాల నుంచి హిందీని తొలగించాలన్నారు. తమిళంపై ప్రేమ ఉంటే.. చేతల్లో చూపించాలన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్టు చేశారు. 'ప్రధాని నరేంద్ర మోదీకి తమిళం అంటే అపారమైన ప్రేమ అని భాజపా చెబుతోంది. అదే నిజమైతే.. దాన్ని ఆయన చేతల్లో ఎందుకు చూపించడం లేదు..?. పార్లమెంటులో సెంగోల్‌ను ఏర్పాటుచేయడం కంటే.. రాష్ట్రంలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల నుంచి హిందీని తొలగిస్తే బాగుంటుంది. హిందీకి బదులుగా తమిళాన్ని అధికార భాషగా చేసి.. మరిన్ని నిధులు కేటాయించండి. కేంద్ర బ్జడెట్‌లో తిరుక్కురల్‌ను ఉటంకిస్తే సరిపోదు. రాష్ట్రానికి ప్రత్యేక పథకాలు, సత్వర విపత్తు సహాయ నిధి, కొత్త రైల్వే ప్రాజెక్టులను అందించాలి. రైళ్లకు అంత్యోదయ, తేజస్, వందేభారత్ వంటి పేర్లు పెట్టడం ఆపండి. దానికి బదులు తమిళ పేర్లను పెట్టండి. తమిళ భాషపై ప్రేమను మాటల్లో కాకుండా.. చేతల్లో చూపించండి' అని స్టాలిన్ పేర్కొన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై జరిగిన అఖిలపక్ష సమావేశంలో స్టాలిన్ మాట్లాడారు. 1971 జనాభాల లెక్కల ఆధారంగానే విభజన ప్రక్రియ చేపట్టాలని ప్రధాని మోదీని స్టాలిన్ అభ్యర్థించారు. ప్రస్తుత జనాభా ప్రకారం.. పార్లమెంటులో తాము 12 సీట్లు కోల్పోయి.. 10 సీట్లు మాత్రమే వస్తాయని ఆందోళన వ్యక్తంచేశారు. ఇది తమిళ రాజకీయాలపై ప్రత్యక్షంగా దాడి చేయడమేనన్నారు. ఈ చర్య రాష్ట్ర గొంతును నొక్కేస్తుందన్నారు. తాము విభజనకు వ్యతిరేకం కాదని.. కానీ, గత 50 ఏళ్లుగా సామాజిక, ఆర్థిక సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసిన తమకు ఇది శిక్ష కాకూడదన్నారు. ఈ సందర్భంగా 2026 జనాభా లెక్కల ఆధారంగా విభజన ప్రక్రియ చేపట్టరాదని అఖిలపక్ష సమావేశం డిమాండ్ చేసింది.

# అమెరికాకు కరెంటు కోతలు తప్పవు

**స్టార్ లింక్ డీల్ రద్దు.. కెనడా హెచ్చరిక**




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన దగ్గరినుంచి మిత్రులు, శత్రువులు అని తేడా లేకుండా అందరిపైనా సుంకాల మోత మోగిస్తున్నారు. పొరుగుదేశం కెనడాపైనా 25 శాతం టారిఫ్ విధించారు. దీంతో ఆ దేశం నుంచి స్పందన వచ్చింది. యూఎస్పై ఒంటారియో ప్రీమియర్ డగ్ ఫోర్డ్ తీవ్ర హెచ్చరికలు చేశారు. ఎలాన్ మస్క్ నేతృత్వంలోని స్టార్‌లింక్‌తో ఉన్న 100 మిలియన్ డాలర్ల డీలు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. కెనడాపై ట్రంప్ విధించిన 25 శాతం సుంకాలు మంగళవారం నుంచి అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. కెనడా ఇంధన ఎగుమతులపై 10 శాతం టారిఫ్ ఉంది. ఈ నిర్ణయాలు కెనడా నేతలను తీవ్ర ఆగ్రహానికి గురిచేస్తున్నాయి. తాము ఆర్థికంగా దెబ్బతింటుంటే చూస్తూ కూర్చోబోమని డగ్ ఫోర్డ్ తేల్చిచెప్పారు. "వారు ఒంటారియోను ధ్వంసం చేస్తుంటే.. చూస్తూ ఊరుకోను. చిరునవ్వుతోనే చేయాల్సిందంతా చేస్తాను. కరెంట్ కోతలు విధిస్తాను. ఒంటారియోతో స్టార్‌లింకు ఉన్న 100 మిలియన్ డాలర్ల ఒప్పందాన్ని రద్దు చేస్తున్నాను. అది పూర్తయింది. ఆయన (ట్రంప్‌ను ఉద్దేశించి) కెనడా ప్రజలను తక్కువ అంచనా వేస్తున్నారు. మా స్టోర్ల నుంచి యూఎస్ ఆల్కహాల్ను తొలగించాలని యోచిస్తున్నాం" అని ఫోర్డ్ వెల్లడించారు. అమెరికాకు అత్యధిక ఇంధన ఎగుమతులు కెనడా నుంచే వెళుతున్నాయి. కెనడాకు చెందిన ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తులు, హైడ్రోపవర్, సహజవాయువు, ఎలక్ట్రిసిటీపై యూఎస్ ఆధారపడింది. "వారు మా ఇంధనంపై ఆధారపడ్డారు. వాళ్లు కూడా నొప్పి భరించాలి" అని ఫోర్డ్ వ్యాఖ్యలు చేశారు. చిరకాల మిత్రదేశం పై ట్రంప్ అసలు సుంకాలు ఎందుకు విధిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. "సన్నిహిత మిత్రులు, పొరుగువారిపై ఎందుకు దాడి చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. కెనడా పై సుంకం అంటే అమెరికన్లపై పన్ను విధించడం కిందికే వస్తుంది" అన్నారు. ఇక, స్టార్‌లింక్ డీల్ కింద తొలుత 15వేల ఇళ్లు, వాణిజ్య సముదాయాలకు ఇంటర్నెట్ సదుపాయం అందించాల్సి ఉంది.

## భాష కోసం ప్రాణాలకు తెగించి పోరాడుతాం



డీలిమిటేషన్, త్రిభాషా విధానంపై తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే, కేంద్రంలోని భాజపా మధ్య తీవ్ర వివాదం నడుస్తోంది. దీనిపై తాజాగా మక్కల్ నీది మయ్యం పార్టీ అధినేత, ప్రముఖ నటుడు కమల్ హాసన్ స్పందించారు. ఇండియాను 'హిందీయా'గా మార్చే ప్రయత్నం జరుగుతోందని కేంద్రంపై విమర్శలు చేశారు.
"అన్ని రాష్ట్రాలు హిందీలో మాట్లాడేలా చేసి, ఎన్నిక ల్లో మెజార్టీ సాధించాలని కేంద్రం ప్రయత్నిస్తోంది. మనం ఇండియా గురించి ఆలోచిస్తుంటే.. వారు మాత్రం హిందీయా కలలుకంటున్నారు" అని కమల్ హాసన్ వ్యాఖ్యలు చేశారు. డీలిమిటేషన్, భాష అంశాలపై బుధవారం తమిళపార్టీలు సమావేశమయ్యాయి. అలాగే ఆ పార్టీలు ఆమోదించిన తీర్మానాన్ని కేంద్రానికి పంపాయి. 1971 జనాభా లెక్కల ఆధారంగానే విభజన ప్రక్రియ చేపట్టాలని ప్రధాని మోదీని స్టాలిన్ అభ్యర్థించారు. ఆ సమావేశంలోనే కమల్ హాసన్ మాట్లాడారు. అలాగే 2019లో ప్రస్తుత తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ వాడిన హిందీయా పదాన్ని ప్రస్తావించారు. అంతర్జాతీయంగా భారత్ అంటే గుర్తొచ్చే భాష హిందీనే అని ఆ ఏడాది హిందీ. దివస్ రోజున అమిత్ షా పోస్టు పెట్టారు. దానిపై స్టాలిన్ తీవ్రంగా స్పందించారు. "ఇది ఇండియా.. హిందీయా కాదు" అని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇదిలా ఉంటే, ఇటీవల కమల్ హాసన్ తన పార్టీ సభ్యులతో మాట్లాడుతూ.. "తమిళ ప్రజలు భాష కోసం ప్రాణాలకు తెగించి పోరాడారు. ఆటలొద్దు" అని హెచ్చరించిన సంగతి తెలిసిందే. లోక్సభ నియోజకవర్గాల పునర్విభజన ద్వారా తక్కువ జనాభా ఉన్న రాష్ట్రాల్లో పార్లమెంట్ స్థానాలు తగ్గుతాయంటూ తమిళనాడు కొంతకాలంగా ఆందోళన వ్యక్తంచేస్తోంది. ఇటీవల ఈ అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడారు. పునర్విభజన ప్రక్రియ ద్వారా దక్షిణాది రాష్ట్రాల్లో పార్లమెంటు స్థానాలు తగ్గవని స్పష్టం చేశారు. తమిళనాడు సీఎం స్టాలిన్ ఈ అంశంపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఇక, జాతీయ విద్యావిధానం లో భాగంగా త్రిభాషా సూత్రాన్ని అమలు చేయకపోతే.. నిధులు నిలిపివేస్తామని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఇటీవల హెచ్చరించారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి సిద్ధమన్న భోజ్‌పురి నటుడు

గత ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన భోజ్‌పురి నటుడు, గాయకుడు పవన్ సింగ్ ఈ ఏడాది చివర్లో జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్నట్టు తెలిపారు. బీజేపీ నుంచి పోటీ చేసే అవకాశంపై అడిగినప్పుడు, దానికి కాలమే సమాధానం చెప్పాలని, ప్రస్తుతానికి ఎలాంటి స్పష్టత లేదని ఒక చిత్రం ప్రమోషన్ వర్క్ కోసం వచ్చిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. గత ఏడాది మేలో బీజేపీ నుంచి పవన్ సింగ్‌ను పార్టీ అదిష్ఠానం బహిష్కరించింది. కారాకాట్ నియోజకవర్గం నుంచి ఎన్డీయే అభ్యర్థిని అధికారికంగా ప్రకటించడంతో పార్టీ ఆదేశాలకు ఆయన ధిక్కరిస్తూ స్వతంత్ర అభ్యర్థిగా అక్కడ పోటీలోకి దిగారు. దీంతో ఆయనను పార్టీ నుంచి బీజేపీ బహిష్కరించింది.
**రూ.16.75 కోట్ల ఆస్తులు :** పవన్ సింగ్‌కు రూ.16.75 కోట్లు విలువ చేసే స్థిరచరాస్తులు ఉన్నాయి. కారాకాట్ లోక్‌సభ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఆయన ఎలక్షన్ కమిషన్ ముందు దాఖలు చేసిన అఫిడవిడ్ ప్రకారం ఆయనకు రూ.11.70 కోట్ల స్థిరాస్తులు, రూ.5.04 కోట్ల చరాస్తులు ఉన్నాయి.

## వచ్చే నెల నుంచి భారత్‌పై సుంకాలు విధింపు

**కాంగ్రెస్ సంయుక్త సమావేశంలో ట్రంప్ ప్రకటన**



**వాషింగ్టన్, మార్చి 5 (జనంసాక్షి) :** వచ్చే నెల నుంచి భారత్‌పై సుంకాలు విధించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. తాజాగా ట్రంప్ కాంగ్రెస్ సంయుక్త సెషన్‌లో ప్రసంగించారు. దాదాపు గంట 40 నిమిషాల పాటు ట్రంప్ ప్రసంగించారు. అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత కాంగ్రెస్ సెషన్‌లో ప్రసంగించడం ఇదే తొలిసారి. ఈ సెషన్‌లో భారత్, చైనా, కెనడా దేశాలపై సుంకాలు విధించనున్నట్లు స్పష్టం చేశారు. భారత్, చైనా సహా పలు దేశాలపై ఏప్రిల్ 2 నుంచి అమలులోకి రానున్నట్లు ట్రంప్ ప్రకటించారు. కొన్ని దశాబ్దాలుగా అమెరికాపై కొన్ని దేశాలు అధిక సుంకాలు విధిస్తున్నాయి. యూరోపియన్ యూనియన్, చైనా బ్రెజిల్, భారత్ వంటి చాలా దేశాలు తమ నుంచి అధిక సుంకాలు వసూలు చేస్తున్నాయి. ఇది చాలా అన్యాయం అని ట్రంప్ చెప్పారు. భారత్ అమెరికాపై వంద శాతం కంటే ఎక్కువ సుంకాలు వసూలు చేస్తుంది. ఇక అమెరికా వసూలు చేసే దానికంటే చైనా రెండింతలు ఎక్కువగా సుంకాలు విధిస్తోంది. ఇప్పుడు తాను అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన తర్వాత తాము కూడా సుంకాలు విధించేందుకు సిద్ధమయ్యామని ట్రంప్ తెలిపారు. ఏ దేశాలు.. తమ ఉత్పత్తులపై ఎంత టారిఫ్‌లు విధిస్తాయో.. తాము కూడా అంతే సుంకాల్ని వసూలు చేస్తామని ట్రంప్ స్పష్టం చేశారు. తన దేశం ఎదుర్కొంటోన్న ద్రవ్యోల్బణ సమస్య గురించి ప్రస్తావిస్తూ.. జో బైడెన్ పాలనలోని గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. చమురు, గ్యాస్ తవ్వకాల గురించి తన ఆలోచనలు వెల్లడించారు. ఏ దేశానికీ లేనివిధంగా మన కాళ్ల కింద ద్రవరూప బంగారం (చమురు, గ్యాస్‌ను ఉద్దేశించి) ఉందని, అది ద్రవ్యోల్బణ సమస్యను తీరుస్తుందని అన్నారు. 'ద్రవ్యోల్బణ సమస్యను పారదోలడం కోసం మేం చేసే పోరాటంలో భాగంగా ఇంధన వ్యయాన్ని వేగంగా తగ్గించడంపై దృష్టిపెట్టాం. బైడెన్ పాలనలో 100కు పైగా విద్యుత్ పాంట్లు మూసివేశారు. వాటిలో చాలా పాంట్లను మేం ఇప్పుడు తెరవబోతున్నాం. అందుకే నేను అధికారంలోకి రాగానే జాతీయ ఇంధన అత్యవసర పరిస్థితిని విధించాను. మన కాళ్ల కింద బంగారాన్ని తోడటం ద్వారా ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని అన్నారు.

# 31 వరకు 25 శాతం రాయితీతో అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణ

- మున్సిపాలిటీలలో వంద శాంతం పన్నులు వసూలు చేయాలి
- పనిచేయని సిబ్బందిపై చర్యలు తప్పవు
- హెచ్ఎండీఏ పరిధి చెరువులు కుంటలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 5 (జనం సాక్షి) :** అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణకు ఈనెల 31వ తేదీ లోగా దరఖాస్తు చేసుకుంటే 25 శాతం రాయితీ లభిస్తుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో హెచ్ఎండిఏ పరిధి, జిల్లా లోని మున్సిపాలిటీల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. అనధికార లే అవుట్ల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనుమతి లేని లేఅవుట్ల క్రమబద్ధీకరణలో అనుమానాలు ఇబ్బందులు ఎదురైతే సంబంధిత మున్సిపల్ కార్యాలయాల్లోని హెల్ప్ డెస్కులో సంప్రదించాలని జిల్లాలోని అర్హులైన వారందరూ గడువులోగా తమ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకోవాలన్నారు. గత సెప్టెంబర్ 20,24 లో ప్రభుత్వం జారితే చేసిన మార్గదర్శకాలు ప్రకారం కొన్నిదరఖాస్తులు క్రమబద్ధీకరణ జరిగినట్లు తెలిపారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుందన్నారు . ఎల్ఆర్ఎస్ ప్లాస్ట్ రిజిస్ట్రేషన్ సమయంలో కుసుమ చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవచ్చన్నారు. ఎల్లారాస్ దరఖాస్తు ఆమోదించే వాటికి మార్చి 31వ తేదీ వరకు కనుబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుముల 25 శాంతం మినహాయింపు ఉంటుందన్నారు. సబ్ రిజిస్టర్ ద్వారా నీ నిర్ణీత నమూనాలో నూతన దరఖాస్తులు స్వీకరించి ఎల్ఆర్ఎస్ కోసం మునిసిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరిస్తారన్నారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ లేఅవుట్లను క్రమబద్ధీకరణ చేసుకోవాలన్నారు. ఈనెల 31 వరకు ప్రభుత్వ అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలి అన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణ చర్యలు ప్రాపర్టీ టాక్స్ వసూలు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని 12 మున్సిపాలిటీల అధికారులు బిల్లు కలెక్టర్లతో ప్రతిరోజు రివ్యూ నిర్వహించాలన్నారు. ప్రాపర్టీ టాక్స్ వాటర్ బిల్స్ వంద శాంతం వసూలు చేయాలన్నారు. బిల్ కలెక్టర్‌లు రోజువారి టార్గెట్ పూర్తి చేయాలన్నారు. టార్గెట్ పూర్తి చేయని మున్సిపల్ సిబ్బందికి మేమోలు తప్పవని హెచ్చరించారు. పన్నుల వసులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. కొత్తగా ఏర్పాటు అయిన 4 మున్సిపాలిటీలలో జిపిల నుండి అసెస్మెంట్ కు సంబంధించిన రికార్డులన్నీ స్వాధీనం చేసుకోవాలన్నారు. హెచ్ఎండిఏ పరిధి చెరువులు, కుంటల ఆన్లైన్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఆన్లైన్ ప్రక్రియకు సంబంధించి ప్రైమరీ, తుది జాబితాను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్ ,నీటి పారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు,టౌన్ ప్లానింగ్ అధికారులు యూ, సర్వే ల్యాండ్ రికార్డ్ అధికారులు, తహసీల్దార్లు, మునిసిపల్ అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

# విహారయాత్ర పేరుతో అర్చన ట్రావెల్స్ మోసం

- పరిహారం చెల్లించాలని వినియోగదారుల ఆదేశం




**ఖమ్మం, మార్చి 5 (జనంసాక్షి) :** థాయిలాండ్ దేశ విహారయాత్ర కోసం చెల్లించిన డబ్బులను విహారయాత్ర, సౌకర్యాలు అందించకుండా ఇబ్బంది గురి చేసిన అర్చన ట్రావెల్స్‌ను పరిహారం చెల్లించాల్సిందిగా ఖమ్మం జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ చైర్మన్ వి.లలిత, సభ్యురాలు ఎ.మాధవీలత బుధవారం తీర్పునిచ్చారు. ఫిర్యాదుదారుని తరపున వెల్లంపల్లి నరేంద్ర స్వరూప్, ఎం.అప్పారావు, కొలికొండ.శరత్ బాబున్యాయవాదులుగా ఈ కేసును జిల్లా వినియోగదారుల రక్షణ కమిషన్ లో నమోదు చేసారు.కేసు వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా దంసాలాపురం గ్రామానికి చెందిన తుమ్మ అప్పిరెడ్డి వ్యాపారవేత్త అయిన తాను తన భార్య తో కలిసి విహార యాత్రకు వెళ్లేందుకు అర్చన ట్రావెల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ హైదరాబాద్, టూర్ అపరెటేర్ బద్దం బోజీ రెడ్డి వారి ద్వారా2023 సంవత్సరం ఏప్రిల్ నెలలో 71,000/- రూపాయలు అడ్వాన్స్ గా చెల్లించి టూర్ ప్యాకేజ్ తీసుకొన్నామని కాగా అప్పటి నుండి ఏదో కారణాలతో ప్రయాణాన్ని వాయిదా వేస్తూ ఉన్నారని తెలిపారు. తదుపరి మరింత ఆకర్షణీయమైన టూర్ ప్యాకేజీ ఉందని మాయమాటలతో అదనపు చార్జీ అడ్వాన్సుగా వసూలు చేశారని పేర్కొన్నారు. తమ చెల్లించిన డబ్బులను తిరిగి రాబట్టుకునేందుకు ట్రావెల్స్ వారి చుట్టూ తిరిగేందుకు కూడా చాలా ఖర్చు పెట్టాను అని కేసులో తెలిపారు.తాము దాచుకొని పొదుపు చేసుకున్న సొమ్ముతో సరైన సమయంలో విదేశీ విహారయాత్రకు వెళ్లాలని ప్రణాళిక వేసుకున్నాం అని, ట్రావెల్స్ వారి నిర్వాహకంతో ఇబ్బందులకు గురయ్యామని కేసులో తెలిపారు. విలువైన సమయంతో పాటు తాము అడ్వాన్సా చెల్లించిన డబ్బును ఇవ్వకుండా ఇబ్బంది పెట్టినందుకు వినియోగదారుల రక్షణ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ ఖమ్మం జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ కు నివేదించారు. ఈ కేసును విచారణ చేసిన అనంతరం కమిషన్ వారు అర్చన ట్రావెల్స్కు ప్యాకేజీ టూర్ కు వినియోగదారులు తుమ్మ అప్పిరెడ్డి చెల్లించిన రూపాయలు 71,000/- కేసు నమోదు చేసిన నాటి నుంచి 7 శాతం వడ్డీతో కలిపి మరియు ఫిర్యాదుదారులు కు జరిగిన ఇబ్బందికి వేదనకు పదివేల రూపాయలతో పాటు లిటిగేషన్ ఖర్చులకుగాను పదివేల రూపాయలు 45 రోజుల్లోపు చెల్లించాలని ఖమ్మం జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ తీర్పునిచ్చారు. ఈ కేసులో వినియోగదారులు తరఫున న్యాయవాదులు మల్లెంపాటి.అప్పారావు, వెల్లంపల్లి నరేంద్ర స్వరూప్, కొలికొండ శరత్ బాబు న్యాయవాదులుగా వ్యవహరించారు.

# ఏసీబీ వలలో చిక్కిన కోరుట్ల ఎస్ఐ



**జగిత్యాల జిల్లా క్రైమ్, మార్చి 5 (జనంసాక్షి) :** జగిత్యాల జిల్లాలోని కోరుట్ల ఎస్సై 3 శంకరయ్య ఈరోజు ఏసీబీ వలలు ఐదువేల రూపాయల లంచం డిమాండ్ చేస్తూ రెడ్ హ్యాండ్ గా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. వివరాలకు వెళితే పేకాట రాయల వద్ద స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్ లను తిరిగి ఇవ్వడానికి కొరకై బాధితుల వద్ద కోరుట్ల ఎస్సై 3 ఐదువేల రూపాయలు డిమాండ్ చేయగా బాధితుల ఫిర్యాదు మేరకు యాంటీ కరప్షన్ బ్యూరో అధికారులు వల్ల పన్ని ఎస్సైని చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ సోదాలు ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో జరగగా జిల్లా వ్యాప్తంగా స్థానాల్లో చర్చనీయ అంశంగా మారింది. అధికారులే లంచ్ అవతారాలు ఎత్తగా సామాన్య బాధితులకు రక్షణ ఏది అని పలు సంఘాల నాయకులు నేరుగా ఉన్నత అధికారులను ప్రశ్నిస్తున్నారు? చట్టాన్ని కాపాడాల్సిన అధికారులే చట్టాన్ని నిర్వీరియా పరుస్తూ పోలీసులకు కలంకృతంగా మారిన సంఘటన జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. గతంలో రాయికల్ టానాలోని ఎస్ఐ బాధితులనుండి కొంత సొమ్మును ఆశించగా ఏసీబీ అధికారులు దాడి చేయగా గోడదూకి తప్పించుకొని పారిపోయి చివరకు సస్పెండ్ అయిన సంఘటన పోలీసు వర్గాల్లో మరిచిపోక ముందే ఇలాంటి సంఘటనలు జరగడంతో జిల్లా పోలీస్ బాస్ కు చాలెంజిగా మారిందని జిల్లా వాసులు సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చట్టాన్ని రక్షించవలసిన అధికారులే లంచవ అవతారంతో అవతారాలు ఎత్తుతూ మామూలు ప్రజలను పీడిస్తూ ధనార్జనయ ధ్యేయంగా విధి నిర్వహణ నిర్వర్తిస్తున్న అధికారులకు ప్రశ్నార్థకంగా మారింది. జిల్లా వ్యాప్తంగా ఏసీబీ అధికారులు ఉన్నత స్థాయి అధికారులను లక్ష్యంగా చేసుకొని బాధితుల ఫిర్యాదు మేరకు చర్యలు చేపట్టి నేరుగా పట్టుకోవడంతో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయంలో అలజడి మొదలైంది. ఏది ఏమైనప్పటికిని ప్రభుత్వ అధికారులపై ఏసీబీ అధికారుల దాడులు ప్రజలకు సమంజసంగా మారిందని జిల్లా వ్యాప్తంగా విద్యావేత్తలు జిల్లా వాసులు తప్పు చేసినవారికి శిక్ష తప్పదు అని విధంగా అధికారుల తీరుపై ప్రశంసలు, అభినందనలు తెలియజేస్తున్నారు.

# మిల్లర్ల సమస్యలపై వినతి



**ములుగు బ్యూరో, మార్చి 5 (జనం సాక్షి) :** రాష్ట్ర మంత్రి సీతక్క ను హైదరాబాద్ లో బుధవారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్, భూపాలపల్లి జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు పెరుమాండ్ల తిరుపతి గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడంతో పాటు ములుగు జిల్లా,భూపాలపల్లి జిల్లా రైస్ మిల్లర్ల సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. స్పందించిన మంత్రి సీతక్క వెంటనే సివిల్ సప్లై కార్పొరేషన్ కమిషనర్ కు ఫోన్ చేసి మాట్లాడటం జరిగింది.గతంలో మాదిరిగానే బియ్యం డెలివరీలు అయ్యేలా చూడాలని, వేరే జిల్లాలకు బియ్యం డెలివరీలు చేయలేరని పేర్కొన్నారు. అందుకుగాను కమిషనర్ సానుకూలంగా స్పందించడం జరిగిందని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రవీణ్, తిరుపతి గౌడ్ తెలిపారు.

ఈ సందర్భంగా వారు సీతక్క కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కోశాధికారి మోహన్,రైస్ మిల్లర్లు వాసుదేవ రెడ్డి మరియు ఆరే విజయేందర్,భూపాల్ పల్లి జిల్లా కార్యదర్శి యంసాని సంతోష్,కోశాధికారి రవీందర్ రెడ్డి,ఉపాధ్యక్షులు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలి



**నిజాంసాగర్, మార్చి 5 (జనం సాక్షి) :** నిజాంసాగర్ మండల కేంద్రంలో గల వెనుకబడిన తరగతుల వసతి గృహంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు చింతల శంకర్ అన్నారు. బుధవారం నాడు నిజాంసాగర్ మండల కేంద్రంలో గల బిసి హాస్టల్ ను సందర్శించారు. ఆయన మాట్లాడుతూ బిసి హాస్టల్ లో సమస్యలు ఉన్నాయని తమ దృష్టికి రావడంతో హాస్టల్లో పర్యవేక్షించినట్లు తెలిపారు. హాస్టల్లో మంచినీటి సమస్యలు, స్నానాలు చేసే వద్ద అపరిశుభ్రత, విద్యార్థుల బాత్రూంలు పరిశుభ్రంగా లేకపోవడం, భవనం పెచ్చులు ఊడిపోవడం వంటి సమస్యలు తిష్ట వేశాయని అన్నారు. ఇంచార్జ్ వార్డెన్ లు ఉండడంవల్ల సమస్యలు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం సంబంధిత అధికారులు పర్యవేక్షించి విద్యార్థులకు అన్ని సదుపాయాలను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లోక సంతోష్, నాగరాజు, శ్రవణ్ కుమార్ గౌడ్, ఆకుల లక్ష్మణ్, గాజుల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్‌క్రైమ్‌పై కామారెడ్డిలో ప్రజలకు అవగాహన



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 5 (జనం సాక్షి) :** సైబర్ జాగృత దివాస్ సంధర్భంగా బుధవారం సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కామారెడ్డి లోని కొత్త బస్టాండ్, కామారెడ్డి నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్ సైబర్ స్లావేరి, సైబర్ స్టాకింగ్ ఏపీకె ఫైళ్లు బ్యాంకుల నుంచి నకిలీ కాల్స్ ఇన్వెస్ట్మెంట్స్ స్టాక్ మోసాలు డైల్ 1930 ప్రాముఖ్యత గోల్డెన్ అవర్ ప్రాముకృత గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సైబర్ కానిస్టేబుల్ ప్రవీణ్ పాల్గొన్నారు.

# నర్సాపూర్‌లో 17వ రోజుకు చేరిన రిలే దీక్షలు




**నర్సాపూర్, మార్చి 5 (జనంసాక్షి) :** నర్సాపూర్ పట్టణంలో డంప్ యార్డ్ హటావో నర్సాపూర్ బచావో అనే నినాదంతో జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు 17వ రోజుకు బుధవారం కొనసాగాయి. దీక్షలో రెండవ వార్డ్ ప్రజలతో పాటు బిజెపై ఎం నాయకులు, రిటైర్డ్ ఉద్యోగులు దీక్షలో కూర్చున్నారు. దీక్షలో రమేష్ యాదవ్, సిరిమణి గంగారం,అరవింద్ గౌడ్, ప్రేమ్ గౌడ్, ఉదయ్ గౌడ్, రాజేష్, అనిల్, రాజు వంశీ, నాగరాజు భాస్కర్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# తపాస్‌పల్లి రిజర్వయర్‌ను సందర్శించిన భువనగిరి ఎంపీ



**చేర్యాల, మార్చి 5 (జనంసాక్షి) :** ఉమ్మడి చేర్యాల మండలంలోని మండల కేంద్రంలోని తపస్ పల్లి రిజర్వాయర్ ను స్థానిక కాంగ్రెస్ నాయకులతోకలిసి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా తపస్ పల్లి రిజర్వాయర్ లోకి నీటిని విడుదల చేయకపోవడంతో రిజర్వయర్ లో నీటి శాతం పూర్తిగా పడిపోయాయి. దాంతో చెరువులు, కుంటలు ఎండిపోయి భూగర్భజలాలు అడుగంటి పోవడంతో సాగునీరు అందక పంట పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ధర్మసాగర్, బొమ్మకూరు నుండి నీటిని విడుదల చేసి ఈ ప్రాంతంలో ఉన్న కుడి,ఎడమ కాలువల ద్వార నీటిని మళ్లించి రైతుల పంటలకు సాగునీరు అందించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. రిజర్వయర్ లోకి నీటి మల్లింపులో జరుగుతున్న ఇబ్బందులను నీటి పారుదలశాఖ అధికారులతో మాట్లాడి నీటి సమస్య లేకుండా చూస్తానని అన్నారు. అలాగే ఈప్రాంతరైతులు, అధికారులతో సమీక్షలు నిర్వహించి వారి అభిప్రాయాలతో నీటి సరఫరాలో జరుగుతున్న సమస్యలను పరిష్కరించి. రానున్న ఎండకాలంలో అన్ని ప్రాంతాల రైతులకు సాగు, తాగునీటి కష్టాలు లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం చేర్యాల మండలంలోనిఅర్జునపట్ల, కమలాయపల్లి గ్రామాల్లో పర్యటించి తపాస్పల్లి రిజర్వాయరుకు సంభందించిన డి3,రంగనాయక్ సాగర్ ఎల్‌డి 10 కాలువలను పరిశీలించి స్థానిక రైతులు, అధికారులతో చర్చించి సాగు నీటి సమస్యలు లేకుండా చూడాలని ఎంపీ ఆదేశించారు.

# ఎమ్మెల్సీ "ఛాంపియన్ ట్రోఫీ" బీజేపీదే..

- బీజేపీ కార్యకర్తల పోరాటాలకు హ్యాట్సాఫ్
- కాంగ్రెస్‌పై యుద్ధ భేరీ మోగిస్తున్నాం
- దమ్ముంటే తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించండి
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**కరీంనగర్ బ్యూరో, మార్చి 5 (జనంసాక్షి) :** తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల "ఛాంపియన్ ట్రోఫీ"లో బీజేపీ విజయం సాధించిందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఒక వర్గానికి కొమ్ము కాస్తున్న కాంగ్రెస్ కు ఎమ్మెల్సీ ఎన్నికల తీర్పు గుణపాఠమన్నారు. ముస్లింలంతా ఏకమై బీజేపీని ఓడించాలని చూస్తే హిందూ సమాజమంతా కాంగ్రెస్ ను ఓడించి ఆ పార్టీకి "రంజాన్" గిఫ్ట్ ఇచ్చారని పేర్కొన్నారు. బీజేపీ కార్యకర్తల పోరాటాలకు హ్యాట్సాఫ్ చెప్పిన బండి సంజయ్ బీజేపీకి అండగా నిలిచిన ఓటరు మహాశయులకు శిరస్సు వంచి వందనాలు తెలిపారు. డబ్బులు పంచి గెలవాలని కాంగ్రెస్ అభ్యర్థి చెంప చెళ్లుమన్పించారని చెప్పారు. నోట్లు పంచిన వారిని వదిలిపెట్టబోమని, గూగుల్ పే వివరాల లెక్కలు తీస్తున్నామని తెలిపారు. కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి విజయం సాధించిన అనంతరం మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, పార్టీ రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్, జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్ సునీల్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ "విక్టరీ" గుర్తును చూపిస్తూ సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ విజయానికి అహర్నిశలు పనిచేసిన కార్యకర్తలందరికీ హ్యాట్సాఫ్. నోట్ల సంచులు ఓడిపోయాయి. ఓటర్లే గెలిచారు. ఈవీఎంలను మేనేజ్ చేసి బీజేపీ గెలుస్తుందని పదేపదే దుష్ప్రచారం చేసిన రాహుల్ గాంధీకి నేను సవాల్ విసురుతున్నా... ఈవీఎంల ద్వారా మాత్రమే కాదు... ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిర్వహించిన బ్యాలెట్ పేపర్ ద్వారా కూడా బీజేపీయే గెలిచింది. దీనికేం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.

# కరీంనగర్ సైనికుడికి హై ఆల్టిట్యూడ్ మెడల్



**కరీంనగర్, మార్చి 5 (జనంసాక్షి) :** ఆర్మీలో వేల మంది సైనికులు దేశ సరిహద్దుల్లో వివిధ ప్రదేశాల్లో పని చేస్తుంటారు. అలా పనిచేసే ప్రదేశాల్లో అత్యంత క్లిష్టమైన ఏరియా హిమాలయాలు. రక్తం గడ్డ కట్టుకునిపోయే మైనస్ డిగ్రీల చలిలో డ్యూటి చేయడమంటే ప్రాణాలతో చెలగాటమే. అలాంటి హిమాలయాల్లో 9000 అడుగులపైన ఎత్తులో డ్యూటి చేయడమంటే ఎలా ఉంటుందో ఊహించుకుంటేనే రోమాలు నిక్కబొడుచుకుంటాయి. అలాంటి సాహసో పేతమైన విధులు నిర్వహించిన సరిహద్దు దళాల సైనికులకు ఇచ్చేదే హై ఆల్టిట్యూడ్ మెడల్. 1986 నుండి ఈ అవార్డు ప్రధానం చేయడం ఆనవాయితీగా ఉంది. తెలంగాణ నుండి కరీం నగర్ నివాసి ఆడేపు వెంకట రమణ ఈ మెడల్ కి అర్హత సాధించారు. కరీంనగర్ పట్టణం జమ్మికుంటలో నివాసముండే ఆడేపు రాజయ్య,అన్నపూర్ణ ల కుమారుడు ఆడేపు వెంకట రమణ, చిన్నతనం నుండి కష్టపడి చదువుకుని సైన్యంలో చేరాలనే ఉత్సాహంతో ఇంటర్ మీడియట్ విద్య ముగియగానే ఆర్మీ సెలక్షన్ లో ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ పోర్స్ లో సైనికుడిగా విధుల్లో చేరారు.ఎంతో అంకిత భావంతో, దేశభక్తితో విధులు నిర్వహిస్తూ హవాల్దర్ ఎదిగారు. ప్రస్తుతం ఇండో చైనా సరిహద్దుల్లో గడ్డ కట్టే చలిలో 9వేలపైన అడుగుల ఎత్తులో విధులు నిర్వహించి హై ఆల్టిట్యూడ్ మెడల్ కు అర్హత సాధించారు. ఆగస్టు 15న ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోనున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, మిత్రులు సంతోషం వ్యక్తం చేశారు.

# 1.02 కోట్ల విలువగల గంజాయి పట్టివేత



**పటాన్‌చెరు, మార్చి 5 (జనం సాక్షి) :** గంజాయి రవాణాను ఎక్సైజ్ పోలీసులు ఎక్కడికి అక్కడ అడ్డుకుంటున్న అక్రమార్కులు ఎక్సైజ్ పోలీసుల కంటపడకుండా వివిధ మార్గాల్లో రవాణా చేస్తూనే ఉన్నారు. తాజాగా ఎవరికి అనుమానం రాదని ఆలోచనతో సెప్టిక్ ట్యాంకర్ లో గంజాయి తరలిస్తుండగా పటాన్చెరులో డిటిఎఫ్ ఎక్సైజ్ పోలీసులు 1.02 కోట్ల విలువ చేసే 205 కిలోల గంజాయిని బుధవారం పట్టుకున్నారు. మహారాష్ట్ర సోలాపూర్ కు చెందిన దీపక్ నాగనాథ్ గోయి అనే వ్యక్తి సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ చెందిన భీమ్ సింగ్ మాధవ్ అనే వ్యక్తికి చెందిన సెప్టిక్ ట్యాంకర్ ను తీసుకువెళ్లి అందులో గంజాయిని తరలించడానికి ప్రణాళిక వేశారు. గంజాయిని రాష్ట్రంలోభద్రాచలం మీదుగా ఔటర్ రింగ్ రోడ్ నుండి పటాన్చెరు సమీపంలోని కొల్లూరు ప్రాంతంలో వెళ్తుండగా డిటిఎఫ్ సిఐ దుబ్బాక శంకర్ మరియు టీం సభ్యులు కలిసి పథకం ప్రకారం పట్టుకున్నారు. ట్యాంకర్‌లోని ఎండు గంజాయిని బయటకు తీసి తూకం వేయగా 205 కేజీలుగా ఉన్నట్లు దీని విలువ 1.02 కోట్లు ఉంటుందని పటాన్చెరు ఎక్సైజ్ సూపరిండెంట్ నవీన్ చంద్ర తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో ప్రణాళిక బద్ధంగా పనిచేసిన సిబ్బందిని ఆయన అభినందించారు.

# మహిళల ఎదుగుదలకు ఆర్థిక చేయూత

- నిర్మల్ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్




**నిర్మల్ బ్యూరో, మార్చ్ 5 (జనంసాక్షి) :** మహిళల ఎదుగుదలకు చేయూతను అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు. బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాల వేడుకలలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏఎన్ఎం, ఆశ, అంగన్వాడీలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ప్రారంభమై 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 22 నుంచి మార్చి 8 వరకు 45 రోజుల కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి పాఠశాలలలో విద్యార్థులకు మహిళ విద్య ఆవశ్యకత, మహిళా సాధికారిత, బాలికలు, మహిళల హక్కులు, చట్టాలు తదితర అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. విద్యార్థి దశ నుంచే బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలు, తదితర అంశాలపై అవగాహనను పెంపొందించామని తెలిపారు. ఆడపిల్లలు కుటుంబానికి భారం కాదని, నేటి ఆధునిక యుగంలో మహిళలు అన్ని రంగాలలో రాణించగలుగుతున్నారని తెలిపారు. 100, 1098,181, 1930 హెల్ప్ లైన్ నంబర్ల పై బాలికలు, మహిళలు పరిజ్ఞానం కలిగి ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. దేశాభివృద్ధిలో మహిళలంతా కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అనంతరం జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ, మహిళలకు సంబంధించిన హక్కులు, చట్టాలపై మరింత విస్తృత అవగాహన పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎసిడిపిఓ నాగమణి, డీఎంహెచ్ రాజేందర్, ఏఎన్ఎం ఆశాలు, మహిళ, శిశు సంక్షేమ శాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నీళ్లలా వ్యయం.. అయినా తీరని దాహం

**బోథ్, మార్చి 05(జనంసాక్షి) :** భానుడి భగభగలు మొదలయ్యాయి. జిల్లాలోని పలు మండలాల్లో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి..ఇప్పటికే పలు ప్రాంతాల్లో నీటి పథకాలు మూలకు చేరాయి.బోథ్ మండల వ్యాప్తంగా బోర్లు ఎండిపోయాయి..మార్చి నెల ఆరంభంలోనే ప్రమాద ఘంటికలు మోగుతుండటం కలవరానికి గురిచేస్తోంది..భారీ వర్షాలు లేకపోవడంతో చెరువులు,కుంటల్లోకి నీరు చేరలేదు మండల వ్యాప్తంగా భూగర్భజలాలు గణనీయంగా అడుగంతుతున్నాయి. గత ఏడాది జూలైలో 4.74 మీటర్ల లోతులో భూగర్భ నీటి మట్టం ఉండగా,ఈసారి 10.90 మీటర్ల లోతుకు చేరింది.





**తాగునీటికి తండ్లాట**

భానుడు పూర్తిస్థాయిలో ప్రతాపం చూపక ముందే గొంతేండుతుందని తాగేందుకు గుక్కెడు నీళ్లు లేక తీవ్ర అవస్థలు పడుతున్నామని మండలంలో పలు గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామాల్లో ఉన్న బోర్లు పాడవడంతో తాగడానికి తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అందరికీ ఉపయోగకరంగా ఉండే బోర్లు మోటార్లు పైపులైన్ మరమ్మతులకు గురి కావడంతో తాగునీటికి పొలాల బాట వెళ్లాల్సి వస్తుందని వాపోయారు.

**ముందుకు కదలని సాగు**

వర్షాకాలం సీజన్ అధును దాటడంతో పంటల సాగుకు సమయం మించుతుంది అని రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో అధిక శాతం మంది రైతులు వ్యవసాయం బోరుబావుల పైనే ఆధారపడి పంటలు సాగు చేస్తున్నారు. ఓవైపు తీవ్ర వర్షభావం, మరోవైపు భూగర్భ జలాలు అడుగంటడంతో వ్యవసాయ బోరుబావుల్లో నీటి మట్టం పడిపోతుంది. జిల్లా వ్యాప్తంగా చిరుజల్లులతో పాటు మోస్తారు వర్షాలే కురిసాయి గానీ భారీ వర్షాలు మాత్రం లేవు దీంతో రైతులకు దిక్కుతోచని పరిస్థితి నెలకొంది...

**మోటార్లను భాగు చేయిస్తాం**



ప్రతి గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు తాత్కాలికంగా చర్యలు చేపడతాం పడైన బోరు మోటర్లనను ఒకటి రెండురోజుల్లో బాగు చేయిస్తాం.అలాగే ముందస్తుగా బోరు మోటార్లను ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ కు ప్రతిపాదన పంపుతాం

**- రమేష్ ఎంపిడిఓ(బోథ్)**

**నీటి ఎద్దడి తీవ్రంగా ఉంది**

ప్రతి గ్రామాల్లో భూగర్భ జలాలు నేలమట్టం కావడంతో నీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. తాగునీటి కోసం పొలంబాట వెళ్లాల్సి వస్తుంది.. అధికారులు ముందస్తుగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం

**వెంకటరమణ గ్రామస్తుడు (కనుగుట్ట)**



# ఇసుక లారీల సీరియల్ దందా

**కాళేశ్వరం ,మార్చ్ 05,(జనం సాక్షి) :** ఇసుక అక్రమ రవాణా కు అడ్డుకట్ట వేసి ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్న నేపథ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఇసుక రీచ్ లకు లారీలు క్యూ కడుతున్నాయి. ఇదే అదునుగా భావించిన కొంతమంది స్థానికులు కొత్త దందాకు తెరలేపారు. ఇసుక బుకింగ్ చేసుకొని ఇసుక రీచ్ వద్దకు వచ్చిన లారీలు సీరియల్ రాక రెండు మూడు రోజుల పాటు డ్రైవర్లు వేచి చూడాల్సి వస్తుంది. ఇది అదనుగా భావించిన కొంతమంది స్థానికులు ఒక్కో లారీ కి వెయ్యి రూపాయలు వసూలు చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరికలతో మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు ఇసుక రీచ్ ల లోని స్టాక్ యాడ్, లోడింగ్ పాయింట్ వద్దనే విధులు నిర్వర్తిస్తుండడం తో అదనపు బకెట్ దందా తగ్గుముఖం పట్టింది. దీంతో కొంతమంది స్థానికులు లారీలకు సీరియల్ ఇప్పించి వసూలు చేసే కొత్త దందాకు తెర లేపారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు

- మార్చి 10 నుండి ప్రజావాణి
- దరఖాస్తులు స్వీకరించిన 15 రోజులలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 5 (జనంసాక్షి) :** జిల్లాలో ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల కలెక్టర్ కార్యాలయ భవన సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ. భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ లతో కలిసి ఎ.సి.పి.లు, తహశిల్దార్లు, సి.ఐ.లు, ఎస్.ఐ.లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసిన తరువాత మార్చి 10వ తేదీ నుండి ప్రారంభమయ్యే ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తుల పరిష్కారంపై రెవెన్యూ, పోలీసు శాఖల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవలని తెలిపారు. ఈ క్రమంలో మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి తహశిల్దార్, ఎస్.హెచ్.ఓ., మండల పంచాయతీ అధికారి, మున్సిపల్ పరిధిలో తహశిల్దార్, ఎస్.హెచ్.ఓ., మున్సిపల్ కమీషనర్ హాజరై అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి కనీసం 15 రోజులు, గరిష్టంగా 21 రోజులలోగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల పరిధిలో పరిష్కారమయ్యే భూ సమస్యలను రికార్డులను సరి చూడాలని, దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి పరిష్కరించాలని తెలిపారు. డివిజన్ స్థాయిలో రాజస్వ మండల అధికారి, ఎ.సి.పి.లు, జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్, డి.సి.పి.లు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి అప్పటికప్పుడు పరిష్కారమయ్యే వాటిని పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి దరఖాస్తుకు సంబంధించి ఆయా స్థాయిలలో రిజిస్టర్ ఖచ్చితంగా నిర్వహించాలని, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, తమ పరిధిలో లేని సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పైస్థాయికి సిఫారసు చేయాలని తెలిపారు. కోర్టులో పరిష్కారమయ్యే సమస్యలపై సంబంధిత అర్జీదారులకు అవగాహన కల్పించాలని, బెదిరింపులు, ఆందోళన చర్యలకు పాల్పడినట్లయితే సంబంధిత వ్యక్తులపై ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేయాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారం కొరకు అవసరమైన సమాచారాన్ని ఆయా స్థాయిల పరిధిలోని వివిధ శాఖల నుండి పొందవచ్చని తెలిపారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఆక్రమిత ప్రభుత్వ భూములను చేపట్టిన నిర్మాణాలను తొలగించి స్వాధీనపర్చుకోవాలని తెలిపారు. భూములకు సంబంధించి తప్పుడు / నకిలీ ధృవపత్రాలకు సంబంధించి జిల్లా స్థాయి అధికారులకు రిపోర్టు చేయాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, జైపూర్, బెల్లంపల్లి ఎ.సి.పి.లు ప్రకాష్, వెంకటేశ్వర్లు, రవికుమార్, మండలాల తహశిల్దార్లు, సి.ఐ.లు, ఎస్.ఐ.లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్ నిజాయితీ

**బెల్లంపల్లి, మార్చ్ 5 (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ కుశ్నపల్లి తిరుపతి నిజాయితీ చాటుకొని అందరికి ఆదర్శంగా నిలిచాడు. బుధవారం తిరుపతికి బెల్లంపల్లి సమీపంలోని సుబ్బారావు పల్లి స్టేజ్ వద్ద 25 వేల రూపాయల విలువ చేసే సెల్ ఫోన్ దొరికింది. సెల్ ఫోన్ దొరికిన వెంటనే తిరుపతి ఆటో యూనియన్ ప్రెసిడెంట్ కట్టా రామ్ కుమార్ కు అందజేశాడు. ఆ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తి వివరాలు ఆరా తీయగా బెల్లంపల్లి పట్టణానికి చెందిన నాగరాజుదిగా గుర్తించి ఆటో డ్రైవర్ తిరుపతి చేతుల మీదుగా నాగరాజుకు అందజేశారు. దొరికిన సెల్ ఫోన్ ను నిజాయితీగా తీసుకువచ్చి బాధితునికి అందజేసిన తిరుపతిని ఆటో యూనియన్ ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించారు. ఈసందర్భంగా ఆటో యూనియన్ ప్రెసిడెంట్ రామ్ కుమార్ మాట్లాడుతూ అందరు తిరుపతిని ఆదర్శంగా తీసుకొని నిజాయితీగా వ్యవహరించి అందరి మన్ననలు పొందాలని సూచించారు.

# సామాజిక వర్గ పరిధిలో కేసుల పరిష్కార ప్రయత్నం జరగాలి

- వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ




**వరంగల్ ఈస్ట్, మార్చి 05 (జనం సాక్షి) :** కుటుంబం మరియు సమాజంలోని వ్యక్తుల మధ్య వచ్చే వివిధ తగాదాలను పరిష్కరించే ప్రయత్నం సామాజిక వర్గ స్థాయిలోనే జరగాలని, అది కుటుంబానికి మరియు సమాజానికి మేలు చేస్తుందని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ అన్నారు. వివాదాలను పోలీస్ స్టేషన్ మరియు కోర్టుల దాకా తీసుకవెళ్లినట్లయితే వ్యక్తుల మధ్య సంబంధాలు దెబ్బతింటాయని, ఇది సమాజానికి హానికరం అని అన్నారు. ఈ విషయంలో సామాజిక వర్గాలకు సంబంధించిన పెద్దలు పోషించవలసిన పాత్రను గురించి చర్చించటానికి వచ్చే శనివారం రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ హనుమకొండకు హాజరవుతున్నారని తెలిపారు. శనివారం ఉదయం 9 గంటలకు హనుమకొండలోని కాళోజి కళాక్షేత్రంలో జరిగే ఈ కార్యక్రమానికి అన్ని సామాజిక వర్గాలకు సంబంధించిన కమ్యూనిటీ మీడియేటర్లు హాజరు కావాలని ఆమె కోరారు.కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయి కుమార్, వరంగల్, హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్ మరియు ఎం.రమేష్ బాబు, వివిధ సామాజిక వర్గాలకు చెందిన కమ్యూనిటీ మీడియేటర్లు పాల్గొన్నారు.

# నకిలీ పురుగు మందులు విక్రయిస్తున్న ముఠా అరెస్టు



**వరంగల్ బ్యూరో, మార్చి 05 (జనం సాక్షి) :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్నదాతలను మోసం చేస్తూ పెద్ద మొత్తంలో నకిలీ పురుగు మందులను విక్రయిస్తున్న ఐదుగురు సభ్యుల ముఠాను టాస్కోర్స్ మరియు మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేసారు. వీరి నుండి సుమారు సుమారు 34 లక్షల రూపాయల విలువగల వివిధ కంపెనీల పేర్ల కలిగి వున్న నకిలీ పురుగు మందులతో పాటు, రెండు కార్లు, ఐదు సెల్ఫోన్లు, నకిలీ పురుగు మందు లేబుల్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు అరెస్టు చేసిన వారి వివరాలు: 1. పిల్ల నాగవెంకట రంగారావు (41),కుషాయిగూడ, హైదారాబాద్, 2. ముద్దంగుల ఆదిత్య (32), లక్షీకాపూల్, హైదరాబాద్, 3. కాట్రగౌడ భాస్కర్ రెడ్డి (34), కురుగోడు, బళ్లారి జిల్లా, కర్ణాటక రాష్ట్రం. పిట్ల నవీన్ (30), హైదారాబాద్, దూదిమెట్ల శ్రీధర్ (30), ఇందిరమ్మ కాలనీ, మిర్యాలగూడ చెందినవారిగా పోలీసులు గుర్తించారు.ఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ వివరాలను వెల్లడిస్తూ రెండు రోజుల క్రితం టాస్క్ ఫోర్స్ మరియు మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా వరంగల్ గోపాలస్వామి గుడి ప్రాంతంలో వాహన తనీఖీలు నిర్వహిస్తుండగా పోలీసులు అనుమానస్పదంగా ఒక కారు తనీఖీ చేయగా అకారులో పురుగు మందల డబ్బాలను గుర్తించి పోలీసులు కారులో వున్న నిందితుల్లో ఒకడైనకాట్రగౌడ భాస్కర్ రెడ్డి అదుపులోకి తీసుకొని విచారించగా నిందితుడు నకిలీ పురుగు మందులను విక్రయిస్తున్నట్లుగా పోలీసుల ఎదుట అంగీకరించడంతో మట్టెవాడ పోలీసులు కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ నిమిత్తంగా నిన్నటి రోజున నిందితుడు కాట్రగౌడ భాస్కర్ రెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు టాస్కోర్స్ మరియు మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా హైదరాబాద్లోని చర్లపల్లి ప్రాంతంలోని నిందితుల గోడౌన్ దాడి చేసి మిగితా నలుగురు నిందితులతో పాటు బెయర్, టాటా, కోర్టెవాతో మరో నాలుగు కంపెనీల పేర్లతో నకిలీ పురుగు మందులు, గడ్డి మందులను స్వాధీనం చేసుకోని నిందితులను విచారించగా పురుగు మందులకు అవసరమైన ముడి సరుకులను కోనుగోలు చేసిన వాటి ద్వారా డిమాండ్ వున్న కంపెనీ పేర్లతో నకిలీ పురుగు ఇగడ్డి మందులను తయారీ చేసి రైతులను మోసం చేసున్నట్లుగా నిందితులను అంగీకరించడంతో పోలీసులు అరెస్టు చేసి నకిలీ పురుగు,గడ్డి మందులు, లెబుల్ను స్వాధీనం చేసుకున్నారు.ఈ నిందితులను పట్టుకొవడం ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, టాస్కోర్స్, వరంగల్ ఏసిపిలు మధుసూధన్, నందిరాంనాయక్, టాస్కోర్స్, మట్టెవాడ ఇన్స్పెక్టర్లు సార్ల రాజు, గోపి, ఎస్.ఐలు భానుప్రకాశ్, లచ్చయ్య, సాంబయ్య, ఏఏఓ సల్మాన్ పాషా, కానిస్టేబుళ్ళ సురేష్, సాంబరాజు, సురేందర్, రమేష్ లను ను పోలీస్ కమిషనర్ అభినందించారు.

# సమాజం ముందుకు పోవాలంటే సమానత్వం అవసరం

- సమానత్వంతోనే సమాజ పురోగతి
- మహిళా క్రీడలకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- మహిళా క్రీడలను ప్రారంభించిన ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్






**ములుగు ప్రతినిధి, మార్చి 05(జనంసాక్షి) :** ప్రస్తుత సమాజం ముందుకు పోవాలంటే సమానత అవసరమని, సమాజంలో మహిళలు పురుషులలో విభేదాలు ఉండడం సమాజానికి మంచి కాదని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. ఈ నెల ఎనిమిదిన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో వివిధ శాఖలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో నిర్వహిస్తున్న క్రీడలను బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా ఉద్యోగులకు 16 రకాల క్రీడలను నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, క్రీడలలో మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. రెండు రోజులపాటు జరిగే క్రీడలను సంబంధిత అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. క్రీడలు శారీరక ధృఢత్వాన్ని పెంచడమే కాకుండా మానసిక ధృఢత్వాన్ని ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని దీని ద్వారా వివిధ శాఖల మధ్య ఉద్యోగుల మధ్య మంచి సఖ్యత సమన్వయం ఏర్పడతాయని అన్నారు, అంతేకాకుండా ఈ క్రీడా స్ఫూర్తితో మహిళలందరూ వారి శాఖలలో, ఉద్యోగ, వృత్తులలో ఉత్తమ ప్రతిభను కనబరిచి ప్రజలకు పేదవారికి అందివ్వవలసినటువంటి సేవలను ఉత్తమ రీతిలో అందించాలని కోరుతూ ఈ మహిళా దినోత్సవాన్ని స్ఫూర్తిగా తీసుకొని మహిళలందరూ తమ తమ వ్యక్తిగత జీవితాలలో కూడా ఒక ఉన్నతమైనటువంటి లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించుట కొరకు ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె శిరీష, టిజిఓ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ కందుల జీవన్ కుమార్, ట్రెజరర్ ప్రకాష్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బి లక్ష్మణ నాయక్, జాయింట్ సెక్రెటరీ శైలజ, యశ్వంత్, రఫిక్, టీజీవో బాధ్యులు, మహిళా ఉద్యోగులు అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఖాకీ రూటే సఫ'రేటు'..?

- సెటిల్మెంట్లకు అడ్డగా మారిన ఠాణా..
- పిటిషన్ వస్తే గిరాకీ వచ్చినట్లే..
- అవినితి ఆరోపణలతో వీఆర్ కు అటాచ్ కు ఆ 'ఖాకి'..
- ఫిర్యాదులు రావడంతో చర్యలు తీసుకున్న జిల్లా ఎస్పీ..






**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఆ మండలంలో ఓ 'ఖాకి' రూటే సఫ'రేటు'గా మారింది.. ఆ ఠాణాకు పిటిషన్ వస్తే గిరాకీ వచ్చినట్లే.. నిత్యం ఆ స్టేషన్ లో సెటిల్మెంట్ల పర్వం సాగుతుంది.. పంచాయతీలకు, సెటిల్మెంట్లకు కేంద్రంగా ఆ పోలీస్ స్టేషన్ మారింది.. అయితే ఆ ఖాకి చేష్టలకు విసుగు చెందిన కొంతమంది బాధితులు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో, స్పందించిన ఎస్పీ విఆర్ కు అటాచ్ చేశారు.. విశ్వాసనీయ వర్గాలు ఇచ్చిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి..

జయశంకర్ భూపా లపల్లి జిల్లాలోని రేగొండ ఠాణా సెటిల్ మెంట్లకు అడ్డగా మారింది. స్థానిక ఎస్సై అవినీతి, అక్రమాలపై ఎస్పీకి ఫిర్యాదులు అందాయి. ముఖ్యంగా ల్యాండ్ సెటిల్ మెంట్లు, చిన్నపాటి ఘర్షణలు, రోడ్డు ప్రమాదాలతో పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కితే చాలు వేలల్లో, లక్షల్లో డిల్స్ సెట్ చేస్తారనే విమర్శలున్నాయి. ఇసుక, మట్టి ,బియ్యం మాఫియాల నుంచి నెలవారిగా మాముళ్లు కూడా స్థానిక స్టేషన్ కు ముడుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల కొత్తపల్లిగోరి మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన ఓ బాధితుని ల్యాండ్ విషయంలో జరిగిన ఘర్షణలో ఫిర్యాదు చేయగా, విచారణ చేపట్టకుండానే బాధితున్ని చితకబాధినట్లు తెలిసింది. దీంతో సదరు వ్యక్తి మానవ హక్కుల సంఘానికి, జిల్లా ఎస్పికి పిర్యాదు చేశాడు. ఓ క్రషర్ యజమాని నుంచి తనకు దగ్గరగా ఉండే ఓ కాంట్రాక్టర్కు లోడ్లకు లోడ్లు కంకర పోయించడంతోపాటు, యాష్ ప్లాంట్ నుండి ఇటుక సప్లయ్ చేయాలని తనదైన రేంజ్ లో బుకాయించడంతో సదరు వ్యాపారులు కూడా సాక్ష్యాలతో జిల్లా ఎస్పికి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎస్పీ విచారణ జరిపి ఎస్సై ని వీఆర్ కు అటాచ్ చేశారు. జాతీయ రహదారి వెంట ఉన్న ఠాణాకు ప్రజలకు న్యాయం చేసే ఎస్సై కావాలని మండల ప్రజలు కోరుతున్నారు. మంచి ఆదాయం ఉండటంతో ఎలాగైన తన పోస్టింగ్ లోకి మళ్లీ వచ్చేందుకు ఆ ఎస్సై విశ్వ ప్రయత్నం చేస్తున్నట్లుగా తెలుస్తోంది. తన వంత పాడిన కొంతమండి లీడర్లను పట్టుకుని ఏమ్మెల్యే వద్దకు వెళ్లగా చివాట్లు పెట్టినట్లు విశ్వాసనీయ వర్గాల సమాచారం.

# థాంక్యూ.. డియర్ సురేఖ

- మంత్రి కొండా సురేఖకు సోనియా గాంధీ లేఖ




**హైదరాబాద్ (జనంసాక్షి) :** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ లేఖ రాశారు. కాళేశ్వర, ముక్తీశ్వర స్వామి మహా కుంబాభిషేకం ఘనంగా నిర్వహించినందుకు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్ పర్సన్ సోనియా గాంధీ ఆమెను ప్రశంసించారు. 42 సంవత్సరాల తర్వాత ప్రత్యేక చొరవ తీసుకొని మహా కుంబాభిషేకం నిర్వహించడం హర్షణీయమని, త్రివేణి సంగమం జలాలకి ఎంతో ప్రత్యేకత ఉందని పేర్కొన్నారు. తనకు ప్రసాదాన్ని, త్రివేణి సంగమం పవిత్ర జలాలను



పంపించిందుకు కొండా సురేఖకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. దాంతోపాటు, కాళేశ్వర, ముక్తీశ్వర స్వామి స్థల విశిష్టతను, ప్రశస్థను తెలియ జేసినందుకు కొండా సురేఖను అభినందించారు.

# సీఎంను కలిసిన సీపీఐ బృందం



**హైదరాబాద్, మార్చి5 (జనంసాక్షి) :** సీఎం రేవంత్ రెడ్డిని ఆయన స్వగృహంలో సీపీఐ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానికంగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు గురించి కొద్దిసేపు చర్చించారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్థానిక పరిస్థితుల ప్రభావం ఉంటుంది తప్పితే ఆయా పార్టీలు అలాగే రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాల విధానాలు ప్రతిబింబించవని అన్నారు. అదే సందర్భంగా కాంగ్రెస్, సీపీఐల మధ్య 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జరిగిన ఒప్పందం ప్రకారంగా సీపీఐకి రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఇవ్వాల్సి ఉన్నప్పటికి ప్రస్తుతం ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధిష్ఠానంతో మాట్లాడి సానుకూలంగానే స్పందించారని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, పశ్య పద్మ, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటీ నరసింహ పాల్గొన్నారు.

## అగ్రకులాల నాయకులు
# తప్పులు చేస్తే చర్యలు తీసుకోరా?

- కాంగ్రెస్ పార్టీపై సీనియర్ నేత మధుయాష్కీ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, మార్చి5 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీలో రెడ్లు, అగ్రకులాల వాళ్లు ఎలాంటి క్రమశిక్షణ ఉల్లంఘన పనులు చేసినా చర్యలు తీసుకోరు అని మధుయాష్కీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు చిన్నారెడ్డే క్రమశిక్షణ తప్పాడని ఆయన పేర్కొన్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యే మేఘా రెడ్డిపై బహిరంగంగా ఆరోపణలు చేశాడు.. మరి క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడిపై క్రమశిక్షణ చర్యలు ఉండవా? అని ప్రశ్నించారు. కులగణన మీద బీసీ నాయకులతో రేవంత్ రెడ్డి మీటింగ్ పెడితే దానికి జానారెడ్డిని, కేశవరావును పిలిచారు కానీ బీసీ నాయకుడినైనా నన్ను పిలవలేదు అని కాంగ్రెస్ సీనియర్ నేత మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను ఇటీవలే సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకే పార్టీ నుంచి ఎమ్మెల్సీ మల్లన్నను సస్పెండ్ చేసినట్లు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. పలు సభల్లో రెడ్లను తీన్మార్ మల్లన్న బహిరంగంగా విమర్శించిన నేపథ్యంలోనే ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు రాజకీయ నిపుణులు పేర్కొన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకే సస్పెండ్ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణా కమిటీ సంఘం తెలిపింది.

# రెచ్చిపోతున్న సైబర్‌నేరగాళ్లు

- ఎమ్మెల్యే వేముల వీరేశంకు న్యూడ్ వీడియో కాల్
- డబ్బులు ఇవ్వాలని డిమాండ్.. పోలీసులకు ఫిర్యాదు



**హైదరాబాద్, మార్చి 5 (జనంసాక్షి) :** రాష్ట్రంలో సైబర్ నేరగాళ్లు మరోసారి రెచ్చిపోయారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే వేముల వీరేశంను టార్గెట్ చేసి న్యూడ్ కాల్స్‌తో బెదిరింపులకు దిగారు. న్యూడ్ వీడియో కాల్‌ను రికార్డు చేసి ఆయన మొబైల్‌కు పంపించడమే కాకుండా.. డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వివరాల ప్రకారం.. నకిరేకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు నిన్న రాత్రి సైబర్ నేరగాళ్లు వీడియో కాల్ చేశారు. ఆ కాల్ లిఫ్ట్ చేయగానే అవతలి అమ్మాయి నగ్నంగా కనిపించింది. మొబైల్ స్క్రీన్‌పై ఆ సీన్ చూడగానే వేముల వీరేశం ఫోన్ కట్ చేశాడు. కానీ అదంతా స్క్రీన్ రికార్డు చేసిన సైబర్ నేరగాళ్లు.. ఆ వీడియోను ఆయనకే పంపించారు. తమకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆ వీడియోను కుటుంబసభ్యులు, మిత్రులకు పంపించడమే కాకుండా సోషల్‌మీడియాలో అప్‌లోడ్ చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. కానీ ఆయన స్పందించకపోవడంతో ఆ వీడియోను కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలకు పంపించారు. ఆ వీడియో చూసిన వెంటనే సదరు నేతలు, కార్యకర్తలు వేముల వీరేశానికి ఫోన్ చేసి ఆరా తీశారు. దీంతో కంగుతిన్న ఎమ్మెల్యే.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని కోరారు. పోలీసుల సలహాలతో సైబర్ నేరగాళ్ల నంబర్‌ను బ్లాక్ చేయాలని ఎమ్మెల్యేకు సూచించారు.

# రంగనాయకసాగర్‌కు నీటి ఎత్తిపోతలు ప్రారంభం

- ఫలించిన హరీశ్‌రావు ప్రయత్నం



**సిద్దిపేట, మార్చి5 (జనంసాక్షి) :** సిద్దిపేట నియోజకవర్గ రైతుల పక్షాన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు చేసిన ప్రయత్నం ఫలించింది. మిడ్ మానేరు నుంచి అన్నపూర్ణ రిజర్వాయర్ మీదుగా రంగనాయకసాగర్ రిజర్వా యర్‌లోకి తక్షణమే నీటిని ఎత్తిపోయాలని హరీశ్ రావు ఇటీవల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ రాశారు. ఆ లేఖకు స్పందన లేకపోవడంతో ఫోన్ చేసి మాట్లాడారు. రైతుల కష్టాల గురించి క్షుణ్ణంగా చర్చించారు. వెంటనే నీరు ఎత్తిపోయకుంటే 50 వేల ఎకరాల్లో పంట ఎండిపోతుందని.. రైతులంతా తీవ్రస్థాయిలో నష్టపోతారని.. క్షేత్రస్థాయిలో ఉన్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. యాసంగి పంట చేతికొచ్చేదాకా సాగునీటిని అందుబాటులో ఉంచాలని.. గడిచిన నాలుగేళ్ల పాటు సాగునీరు అందించిన తీరును వివరించారు. కనీసం 1టీఎంసీ నీటిని ఎత్తిపోయాలని కోరారు. ఈ క్రమంలోనే ఈ రోజు ఉదయం అన్నపూర్ణ రిజర్వాయర్ నుంచి రంగనాయక సాగర్‌లోకి గోదావరి జలాలు ఎత్తిపోయడం ప్రారంభించారు. ఇదిలా ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని.. ఎందుకూ పనికిరాదని విమర్శలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వమే నేడు ఇదే కాళేశ్వరం ప్రాజెక్టులోని అంతర్భాగాలైన అన్నపూర్ణ, రంగనాయకసాగర్ రిజర్వాయర్ల ద్వారా గోదావరి జలాలను ఎత్తిపోస్తూ పంటలకు నీరందిస్తున్నారనే చర్చ జరుగుతున్నది.

## వివాహేతర సంబంధం పెట్టుకున్న
# భర్తను పట్టుకున్న భార్య

**హైదరాబాద్, మార్చి 5 (జనంసాక్షి) :** వేరే మహిళలో అక్రమ సంబంధం పెట్టుకున్న భర్తను భార్య రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న సంఘటన బుధవారం హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని లక్ష్మారెడ్డి పాలెంలో చోటు చేసుకుంది. భర్త గత కొద్ది నెలలుగా ఇంటికి రాకుండా ఉండటంతో భార్యకు అనుమానం వచ్చింది. దీంతో అతడిని నిలదీసింది. తీరా ఫోన్ లాక్కొని చూడగా అసలు విష యం బయటపడింది. ఫోన్‌లో ఛాటింగ్‌లు చూసి షాక్ అయిన భార్య శ్వేత తన కుటుంబ సభ్యులతో టీచర్ వాణి ఇంటికి వచ్చి భర్తను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. మహిళను బ ి య ం క ర ం గా చితకబాదింది. భయంతో భర్త ప్రశాంత్ గోడ దూకి పరారయ్యాడు. ఆ వీడియోలు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. తన తండ్రి మరణిస్తే వచ్చిన డబ్బులను వ్యాపారంలో పెడతా అని చెప్పి 30 లక్షల రూపాయలు, కారు, స్కూటీ, బంగారం తీసుకుని వెళ్లిన భర్త అక్రమ సంబంధం పెట్టుకున్న మహిళకి ఇచ్చాడని భార్య ఆరోపిస్తోంది. తనకి న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేసింది బాధితురాలు.

# తప్పలను ప్రశ్నించినందుకే సస్పెండ్ చేశారు

- బీసీల రాజ్యాధికారం కోసం పోరాటం
- రేవంత్ ఒత్తిడితోనే సస్పెండ్ చేశారు
- బెదిరింపులకు భయపడేది లేదు : తీన్మార్‌మల్లన్న



**హైదరాబాద్, మార్చి 5 (జనంసాక్షి) :** ప్రభుత్వం చేస్తున్న తప్పులను ప్రశ్నించినందుకే పార్టీ నుంచి నన్ను సస్పెండ్ చేశారని తీన్మార్ మల్లన్న తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... తనను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయించి రేవంత్ రెడ్డి చాలా పెద్ద పొరపాటు చేశారని అన్నారు. బీసీలకు రాజ్యాధికారం ఎందుకు రాదో.. చూస్తామన్నారు. "నన్ను సస్పెండ్ చేస్తే.. బీసీ ఉద్యమం ఆగిపోతుందన్న భ్రమలోంచి రేవంత్ బయటకు రావాలి. నాలాంటి వాళ్ళు పక్కన ఉండొద్దని సీఎం రేవంత్ రెడ్డి కోరుకుంటున్నారు. ఈడబ్ల్యూఎస్ కోటాకు ఇబ్బంది ఉండకూడదన్న ఉద్దేశంతోనే కుల గణనను తప్పుగా చూపారు. 90 ఏళ్ళ తర్వాత కుల గణన చేస్తే.. చపట్లు కొట్టేటోడు కూడా లేడు. కుల గణనపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చకు రెడీ. పీసీసీ అధ్యక్షుడిపై ఒత్తిడి చేసి రేవంత్ రెడ్డికి నన్ను సస్పెండ్ చేయించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తానన్న రాహుల్ గాంధీ హామీతోనే కాంగ్రెస్‌లో చేరాను. తన పక్కన వారు బానిస మాదిరి బతకాలని రేవంత్ కోరుకుంటారు. రేవంత్ చేసిన కులగణన చిత్తు కాగితంతో సమానం. సొంత మంత్రులకే ముఖ్యమంత్రి పేరు గుర్తుకు రావటం లేదు" ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. 2011లో రాహుల్ గాంధీ చేసిన పనినే తాను చేసినట్లు తెలిపారు. మన్మోహన్ తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను రాహుల్ గాంధీ చించలేదా?.. కోమటిరెడ్డి బ్రదర్స్‌కు ఒక న్యాయం.. మల్లన్నకు ఒక న్యాయమా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం అగ్రవర్ణాలకు మాత్రమే అని వెల్లడించారు. ముఖ్యమంత్రి, మంత్రులు.. కులగణనలో నిర్లక్ష్యంగా పాల్గొన్నారని తెలిపారు. అగ్రవర్ణాలను ఎక్కువ చూపి.. బీసీలను తొక్కి పెట్టారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి.. పదే పదే తప్పులు మాట్లాడుతూ దొరికిపోతున్నారని అన్నారు. ప్లాన్ ప్రకారం కాంగ్రెస్‌ను ఖతం చేసే పనిలో సీఎం రేవంత్ ఉన్నారంటూ సంచలన కామెంట్స్ చేశారు. సీఎం రేవంత్ .. ప్రధాని మోదీ ఒకరికి ఒకరు సహకరించుకుంటున్నారన్నారు. మల్కాజిగిరి, చేవెళ్ళ, మహబూబ్‌నగర్ ఎంపీలను బీజేపీ గెలవటానికి రేవంత్ సహకరించారని ఆరోపించారు. బలమైన కేసీఆర్‌తో తాను కొట్లాడినప్పుడు రేవంత్ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ ఎంపీగా వంశీచంద్ రెడ్డిని.. రేవంత్ రెడ్డే ఓడించారన్నారు. మహబూబ్‌నగర్, మల్కాజిగిరి ఎంపీలను గెలిపించుకోలేని రేవంత్ .. తనను గెలిపించారా అంటూ మండిపడ్డారు. రేవంత్ కూర్చున్న సీఎం కుర్చీకి పునాది పడటానికి తాను కారణమని స్పష్టం చేశారు. "నా రెక్కల కష్టంతోని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి రావటానికి నా పాత్ర కూడా ఉంది. కేసీఆర్ నియంత పాలనలో కాంగ్రెస్‌కు.. నా న్యూస్ ఆఫీస్ గాంధీ భవన్‌గా మారింది. నేను ప్రచారం చేసిన 45 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ 42 సీట్లు గెలిచింది. రేవంత్‌కు నచ్చకున్నా.. 2028లో బీసీ ముఖ్యమంత్రి ఖాయం. హనుమంతరావు, అంజన్ కుమార్ యాదవ్ లాంటి వాళ్ళకు కాంగ్రెస్‌లో స్వేచ్ఛ లేదు. అధికారంలోకి వచ్చి 15 నెలలు అయినా.. కాంగ్రెస్ కార్యకర్తలు సంతోషంగా లేరు. గౌడ్ కోటాలో జగ్గారెడ్డి సతీమణికి కార్పొరేషన్ పదవి వచ్చింది. రెడ్డిలు పప్పు, బెల్లం లెక్క కార్పొరేషన్ పదవులు పంచుకున్నారు" అంటూ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు చేశారు. అలాగే సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మల్లన్న ప్రెస్‌మీట్‌కు బీసీ జేఏసీ నేతలు మద్దతు తెలిపారు.

# పోలీసుల ఔదార్యం

- ఇంటర్ విద్యార్థిని సకాలంలో పరీక్షా సెంటర్ తీసుకెళ్లిన సీఐ,ఎస్ఐ




**జనగామ, మార్చి 5 (జనంసాక్షి) :** ఖాకీలంటే కాఠిన్యమే కాదు, కరుణను సైతం పంచుతారనే ఉదంతం జనగామలో చోటు చేసుకుంది. పోలీసులు సకాలంలో విద్యార్థినిని పరీక్ష కేంద్రానికి చేర్చి శభాష్ అనిపించుకున్నారు. ఇంటర్ ఫస్టియర్ పరీక్షకు హాజరు కావాల్సిన ఓ విద్యార్థిని జనగామ అర్బన్ పోలీసులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేర్చి తమ ఔన్నత్యాన్ని చాటుకున్నారు. సునీత అనే ఫస్టియర్ విద్యార్థిని పొరపాటున తను పరీక్ష రాయాల్సిన సెంటర్‌కు బదులు మరొక సెంటర్‌కు వెళ్లింది. ఈ క్రమంలో ప్రెస్టన్ కాలేజీ వద్ద విద్యార్థిని సునీత కంగారు పడుతున్న తీరును గమనించిన సీఐ దామోదర్ రెడ్డి, ఎస్ఐ చెన్నకేశవులు సదరు విద్యార్థినిని సకాలంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజీ సెంటర్‌కు పోలీసు వాహనంలో చేర్చారు. పోలీసులు స్పందించిన తీరుపై సర్వత్రా హర్షం వ్యక్తమైంది. కాగా, ఇంటర్ వార్షిక పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభంకానున్నాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొత్తం మూడు గంటలపాటు పరీక్షలు నిర్వహిస్తారు. విద్యార్థులను కాస్త ముందుగానే సెంటర్‌లోకి అనుమతిస్తారు. విద్యార్థులు ఉదయం 8:45 గంటలలోపు సెంటర్‌లో ప్రవేశించడం ఉత్తమమని అధికారులు సూచించారు. ఆలస్యంగా వచ్చే వారిని అంటే 9:05 గంటల తర్వాత వచ్చే వారిని అస్సలు అనుమతించరు. బుధవారం ఫస్టియర్ విద్యార్థులకు రెండోభాష పేపర్-1కు పరీక్ష నిర్వహిస్తారు. గురువారం సెకండియర్ విద్యార్థులకు పరీక్షలు ప్రారంభమవుతాయి. రాష్ట్రవ్యాప్తంగా 1,532 పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేశారు. ఫస్టియర్‌లో 4,88,448 విద్యార్థులు, సెకండియర్‌లో 5,08,523 విద్యార్థుల చొప్పున 9,96,971 విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారు. వీరిలో గతంలో ఫెయిలైన 67,735 మంది విద్యార్థులు కూడా పరీక్షలకు హాజరుకాబోతున్నారు. పరీక్షల కోసం 29,992 మంది ఇన్విజిలెటర్లు, 72 మంది ఫ్లయింగ్‌స్క్వాడ్, 124 సిట్టింగ్ స్క్వాడ్‌లకు విధులు కేటాయించారు. ఇంటర్‌బోర్డు అబ్జర్వర్లను (పరిశీలకులు) సైతం రంగంలోకి దించనున్నది.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370